ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-6-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 126 పేజీలు : 8+4 వెల : 6.50

బిఆర్ఎస్ ఎంపి ఫౌండేషన్‌కు భూ కేటాయింపు రద్దు 3లో
కోరమాండల్ డ్రైవర్ ఏమన్నాడంటే... 5లో

## గ్రూప్-1 వాయిదాకు హైకోర్టు తిరస్కృతి

### 11న ప్రిలిమ్స్ పరీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్5:** ఈనెల 11న గ్రూప్-1 ప్రిలిమ్స్ యథాతథంగా జరగనుంది. పరీక్ష వాయిదా వేసేందుకు నిరాకరించిన హైకోర్టు పిటీషన్లను కొట్టివేసింది. ప్రశ్నపత్రాల లీకేజీతో గత అక్టోబరులో నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దయింది. అయితే టిఎస్‌పిఎస్సీ పాలక మండలి, సిబ్బందిలో మార్పులు చేయకుండా... మళ్లీ వారితోనే పరీక్ష నిర్వహించడం సరికాదంటూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. దర్యాప్తు పూర్తయ్యే వరకు గ్రూప్-1 ప్రిలిమ్స్ వాయిదా వేయాలని, యుపిఎస్సీ వంటి సంస్థకు అప్పగించాలన్న పిటీషన్లపై జస్టిస్ ఎం.సుధీర్‌కుమార్ విచారణ చేపట్టారు. అన్ని జాగ్రత్తలతో పారదర్శకంగా గ్రూప్-1 ప్రిలిమ్స్‌కు ఏర్పాటు చేసినట్లు అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్ న్యాయస్థానానికి తెలిపారు. సుమారు 3లక్షల 80వేల మంది పరీక్ష రాయనున్నారని.. ఇప్పటికే లక్షన్నర మంది హాల్ టిక్కెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 995 పరీక్ష కేంద్రాలను సిద్ధంచేశారని పేర్కొ ≫2



పట్టుబడిన నిందితుడిని, పత్తి విత్తనాలను చూపిస్తున్న అధికారులు

## రూ. 40 లక్షల నకిలీ విత్తనాలు పట్టివేత

### షాద్‌నగర్‌లో సంచలనం

**షాద్‌నగర్, జూన్ 5, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంత కట్టుదిట్టం చేసిన నకిలీ విత్తనాలు విక్రయించే వ్యాపారులు తమ వ్యాపారాన్ని ఆపడం లేదు. ఆదివారం షాద్ నగర్ పరిధిలో జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద పోలీస్, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పక్క సమాచారంతో నకిలీ విత్తనాలు అమ్మే వ్యక్తిని పట్టుకున్నారు. కర్నూల్‌కు చెందిన అంతర్ రాష్ట్ర నేరస్తుడు తోటకూర రంగారావు అనే నిందితుడు వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయించేందుకు రావడంతో అతనిని టోల్ ప్లాజా సమీపంలో పోలీసులు, వ్యవసాయాధికారులు ఎంతో చాకచ ≫2

## సిసోడియాకు బెయిలు తిరస్కృతి

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన మద్యం కుంభకోణం కేసులో నిందితుడుగా వున్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడి యాకు బెయిల్ ఇచ్చేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. తన భార్య అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆరు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని సిసోడియా దాఖలు చేసుకున్న పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు సోమవారం విచారించింది. సిసోడియాపై సిబిఐతో పాటు ఈడీ కూడా తీవ్రమైన అభియోగాలు మోపడం, దీనిపై విచారణ కీలక దశలో వుండడంతో బెయిల్ ఇవ్వడం కుదరదని సిసోడియా పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చింది. అయితే అనారోగ్యంతో బాధపడుతున్న సిసోడియా సతీమణి సీమను కలుసుకునేందుకు ఆయనకు మరో అవకాశం కల్పిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఏదైనా ఒకరోజు సిసోడియాను భద్రత మధ్య ఆయన ఇంటికి లేదా ఆయన భార్య చికిత్స పొందుతున్న ఆసుపత్రికి ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటలలోపు తీసుకువెళ్లాలని ఢిల్లీ హైకోర్టు తీహార్ జైలు అధికారులను ఆదేశించింది. ఈ సందర్భంగా సిసోడియాకు భద్రత కల్పించాలని, సిసోడియా వెళుతున్న సమయంలో ఆయన తన సతీమణిని కలిసే సమయంలో కేవలం కుటుంబ సభ్యులను మాత్రమే కలిసేలా చూడాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది.



ఒడిశాలోని బాలేశ్వర్ నుంచి కదిలిన వందేభారత్ రైలు

# 51 గంటల్లోనే రైళ్ల ట్రయల్‌రన్

### ఒడిశాలో ట్రాక్‌కు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు

### మరో రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో ట్రాక్ పునరుద్ధరణ: రైల్వే మంత్రి అశ్విన్

### పట్టాలపైకి మళ్లీ తొలుత గూడ్స్ రైలు, తర్వాత వందేభారత్

### రైలు కదులుతుండగా రెండు చేతులు జోడించి ప్రార్థన చేసిన రైల్వే మంత్రి

**బాలేశ్వర్, జూన్5:** రైల్వేల చరిత్రలోనే మూడో అతిపెద్ద ప్రమాదంగా పేర్కొంటున్న మూడు రైళ్ల ఢీ సంఘటన తర్వాత ఆట్రాక్‌ను వడివడిగా పునరుద్ధరించారు. దెబ్బతిన్న బోగీలను పక్కకు నెట్టి ముందు ట్రాక్‌ను అప్, డౌన్, లూప్ లైన్లు మూడింటికీ యుద్ధప్రాతిపదికన మరమ్మతులు నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ వెయ్యి మందికిపైగా కార్మికులు ఈ ప్రమాద ప్రాంతంలో పనిచేస్తున్నారని, మరమ్మతులు శరవేగంగా పూర్తిచేసి మరో రెండురోజుల్లో పూర్తి స్థాయిలోట్రాక్‌ను పునరుద్ధరిస్తామని ప్రకటించారు.



మీడియాతో రైల్వే మంత్రి అశ్విన్

అందుకు అనుగుణంగా సోమవారం ట్రయల్ రన్‌గా పునరుద్ధరించిన ట్రాక్‌పై గూడ్స్‌రైలును పంపించారు. రైల్వేశాఖ యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టడంతో ప్రస్తుతం రైళ్ల రాకపోకలు సాగుతున్నాయి. నిన్న రాత్రి బాలేశ్వర్ వద్ద పునరుద్ధరించిన పట్టాలపై ఓ రైలు ప్రయాణించింది. బొగ్గును తీసుకెళుతోన్న ఈ గూడ్సు రైలు రూర్కెలా వైపు వెళ్లింది. ఆ సమయంలో అక్కడ రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్వయంగా ఆరైలును పంపించే ప్రక్రియను పర్యవేక్షించారు. అప్పటికే రైలుప్రమాదంతో చలించిపోయిన మంత్రి ≫2

# ఐటిలో తెలంగాణ టాప్

### దేశంలో లభించే ప్రతి రెండు ఉద్యోగాలలో ఒకటి రాష్ట్రం నుంచి..

### బెంగళూరుతో పోటీపడేలా హైదరాబాద్

### 31.44 శాతం వృద్ధితో రూ. 2,41,275 కోట్ల ఎగుమతులు

### 16.2% వృద్ధితో 9,05,715 ఐటి ఉద్యోగాలు

### ఐటి వార్షిక నివేదిక విడుదల చేసిన మంత్రి కెటిఆర్



సోమవారం టి-హబ్‌లో ఐటిశాఖ ప్రగతి నివేదికను విడుదల చేస్తున్న మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, జూన్ 5 ప్రభాతవార్త:** ఐటీ రంగంలో హైదరాబాద్ దూసుకుపోతోందని, బెంగుళూరుతో పోటీ పడేలా హైదరాబాద్‌ను నిలబెట్టామని పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు వివరించారు. భారతదేశంలో వస్తున్న ప్రతి రెండు ఉద్యోగాల్లో ఒక ఉద్యోగం తెలంగాణ నుంచి వస్తుందని అన్నారు. సోమవారం టీ-హబ్‌లో తెలంగాణ ఐటి శాఖ ప్రగతి నివేదికను మంత్రి కెటిఆర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి రంగంలో అగ్రస్థానంలో నిలబెడతామన్నప్పుడు అనేక మంది ఆశ్చర్యంగా చూసారన్నారు. అయినా ఈ రోజు దేశ ఐటి రంగంలో హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచేందుకు మా ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసిందన్నారు. 2013-14 హైదరాబాద్ ఐటీ ఉత్పత్తులు రూ.56,000 కోట్లని, ప్రస్తుతం రూ.1.8 లక్షల కోట్ల ఐటీ ఎగుమతులు సాధించామని తెలిపారు. కరోనా వచ్చాక ఐటీ రంగంపై అనేక అపోహలు వచ్చాయని పేర్కొన్నారు. ఐటీ రంగంలో కేంద్రం నుంచి సహకారమేమీ లేదని కెటిఆర్ విమర్శించారు. గత పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం సహాయ నిరాకరణ చేసినా, ఈ రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించామన్నారు. హైదరాబాద్ ఐటి రంగానికి ఎంతగానో ఊతం ఇస్తున్నందుకు ఐటిఐఆర్ ప్రాజెక్టును కేంద్రం రద్దు చేసినా, ఈ ప్రగతిని సాధ్యం అయ్యేలా చూడగలిగామన్నారు. దీంతో పాటు దాదాపు రెండు సంవత్సరాల పాటు కరోనా సంక్షోభం ఆ తరువాత మారిన పరిస్థితులను కూడా దాటుకుని ఈ అభివృద్ధి సాధ్యమైందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ ఐటి రంగ వృద్ధిలో అన్ని సూచీల్లో జాతీయ సగటును దాటుకుని వేగంగా ముందుకు పోతుందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఐటి, ఐటి అనుబంధ రంగాల్లో అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చగలిగామన్నారు.

**రాష్ట్ర ఐటి పరిశ్రమలో భారీగా వృద్ధి**

రాష్ట్ర ఐటి రంగంలో గణనీయమైన వృద్ధి సాధించిందని మంత్రి కెటిఆర్ అన్నారు. 31.44శాతం వార్షిక వృద్ధితో 2,41,275 కోట్ల ఐటి ఎగుమతులు పోలిస్తే 57,706కోట్ల పెరుగుదల సాధించిందన్నారు. 16.2శాతం వార్షిక వృద్ధితో 9,05,715 ఐటి ఉద్యోగాలు, గత సంవత్సరం వచ్చిన నూతన ఐటి ఉద్యోగాలు 1,26,894 భారతదేశంలో వస్తున్న ప్రతి రెండు ఉద్యోగాల్లో ఒక ఉద్యోగం తెలంగాణ నుంచి వస్తుందన్నారు. 2014వ సంవత్సరం తెలంగాణ ఐటి ఎగుమతులు 57,258కోట్ల మాత్రమే ఉంటే ఈ రోజు ఇవి దాదాపు 4 రెట్లుపైగా పెరిగి 2,41,275 కోట్లకు పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్ర 17,31 శాతం సిఎజిఆర్‌తో పెరిగిందన్నారు. తెలంగాణ ఏర్పాటు నాటికి 2014లో 3,23,396 ఉద్యోగాలు ఉంటే ≫2

## హైదరాబాద్‌లో వృద్ధురాలి హత్య

### రూ. 14 లక్షల బంగారు ఆభరణాలు చోరీ

7లో

# 'పేపర్ స్కాం'లో మహా కేటుగాడు!




### 80 మందికి ఎఇఇ, డిఎఒ ప్రశ్నపత్రాలు అమ్మేసిన విద్యుత్ విభాగం డిఇ రమేశ్

### కరీంనగర్‌లోని ఓ ఎంపిటిసి సహకారంతో ఒక్కొక్కరి నుంచి రూ. 30 లక్షలు వసూలు

### ప్రవీణ్, రాజశేఖర్, రేణుకను మించినపోయిన 'ఘనుడు'

### ఎంపిటిసి, బంధువుల ఇళ్లలో 'సిట్' ముమ్మర సోదాలు

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ ఘటనలో సంచలన విషయాలు వెలుగు చూడసాగాయి. ఇప్పటివరకు ఈ కేసులో అప్పటి టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగులు ప్రవీణ్, రాజశేఖర్‌లతో పాటు వీరితో సన్నిహితంగా వున్న సర్కారీ టీచర్ రేణుకా రాథోడ్, డిఆర్‌డిఎ ఉద్యోగిగా వున్న ఆమె భర్త డాక్యా నాయక్‌లే కీలక నిందితులుగా భావిస్తుండగా తాజాగా వెలుగులోకి వస్తున్న అంశాలను పరిశీలిస్తే పెద్దపల్లికి చెందిన విద్యుత్ విభాగం డిఇ రమేష్ వీరందరిని మించిపోయినట్లుగా తెలుస్తోంది. గుడిని మింగే వాడు ఒకడయితే గుడితో పాటు అందులోని లింగాన్ని, దానికింద వున్న మట్టిని కూడా మింగేసిన వాడు ఇంకొకడు అన్నట్లుగా డిఇ రమేష్ వ్యవహారం వున్నట్లు సిట్ విచారణలో తేలింది. ఎఇఇ, డిఎఒ పరీక్ష ప్రశ్నా పత్రాలను కరీంనగర్‌కు చెందిన ఓ ఎంపిటిసి సహాయంతో 80 మందికి డిఇ రమేష్ విక్రయించినట్లు తేలింది. ఇందుకుగానూ ఇతగాడు ఒక్కో అభ్యర్థి నుంచి అక్షరాల 30 లక్షల రూపాయలను వసూలు చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో డిఇ రమేష్‌తో పాటు అతని అనుచరులు ఐదుగురిని కస్టడీలోకి తీసుకుని విచారిస్తుండగా అనేక విషయాలు వెలుగుచూడసాగాయి. ఈ నేపథ్యంలో కరీంనగర్‌తో పాటు అదే జిల్లాలోని బొమ్మకల్‌లో గల ఎంపిటిసితో పాటు పలువురి ఇళ్లలో సిట్ అధికారులు సోమవారం సోదాలు నిర్వహించి కీలక పత్రాలు జప్తు చేశారు.

రాష్ట్రంలో నిరుద్యోగుల ఆశలను చిదిమేసిన టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో నిందితుల జాబితా పోలీసులు ఊహించినదానికంటే ఎక్కువగా వుండే అవకాశాలు కని పిస్తున్నాయి. ఈ స్కాంలో ఇప్పటి వరకు 55 మందిని అరెస్టు చేయగా మరికొందరు అనుమానితులను సిట్ అధికారులు విచారిస్తున్నారు. తాజాగా వెలుగులోకి వస్తున్న సమాచారం ప్రకారం ఈస్కాంలో పేపర్‌లీక్ వ్యవహారం బయటపడక ముందు ఆర్థిక శాఖలోని డివిజనల్ ≫2




సోమవారం కోకాపేటలో బిఆర్ఎస్ కార్యాలయ భవనానికి భూమిపూజ చేస్తున్న సిఎం కెసిఆర్

## దేశానికి సమర్థ నాయకత్వం

### దానిపైనే బిఆర్ఎస్ ప్రత్యేక శ్రద్ధ: సిఎం కెసిఆర్

**హైదరాబాద్ (నార్సింగి), జూన్ 5 ప్రభాతవార్త :** భావి భారతానికి సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించేందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక శ్రద్ధ పెడుతుందని ఆ పార్టీ అధ్యక్షులు, సిఎం కెఆర్ పేర్కొన్నారు. సోమవారం గండిపేట మండలం కోకాపేట్‌లో 11.ఎకరాల భూమిలో బీఆర్ఎస్ పార్టీ భవన నిర్మాణంకు సిఎం కెసిఆర్ భూమిపూజ నిర్వ ≫2



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న సాక్షిమాలిక్ తదితరులు

## రైల్వే విధుల్లోకి కొందరు రెజ్లర్లు

### ఆందోళన ఆగదన్న సాక్షి మాలిక్


**న్యూఢిల్లీ, జూన్ 5:** కొన్ని వారాలుగా ఢిల్లీ రెజ్లర్లు చేస్తున్న ఆందోళనలో కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయి. ఒలింపిక్ పతక విజేత సాక్షి మాలిక్, బజరంగ్ పునియా, వినేశ్ ఫొగాట్ రైల్వేలో తిరిగి విధుల్లో చేరారు. రెజ్లర్ల బృందం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో భేటీ అయిన రెండు రోజుల్లోనే ఈ విషయం బయటకు రావడం విశేషం. సాక్షి భర్త సత్యవర్త్ కడియన్ ఇటీవల మాట్లాడుతూ తమకు హోంశాఖమంత్రి నుంచి ఆశించిన ప్రతిస్పందన రాలేదని నిరాశ వ్యక్తంచేశారు. మరోవైపు ఈ టాప్ రెజ్లర్లు మే 31నే విధుల్లో చేరినట్లు రైల్వే శాఖ వర్గాలు పేర్కొన్నాయి. అయితే తమ ఆందోళనలను కొనసాగిస్తామని సాక్షి పేర్కొన్నట్లు తెలిసింది. ఏప్రిల్ 23వ తేదీ నుంచి దేశంలోని టాప్ రెజ్లర్లయిన బజరంగ్ పునియా, సాక్షిమాలిక్, వినేష్ ఫొగాట్ నేతృత్వంలో రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టిన ≫2

# ఐఐటి మద్రాస్ నం.1

### 10వ స్థానంలో హైదరాబాద్ వర్సిటీ

### ఉత్తమ విద్యాసంస్థలకు ర్యాంకులు ప్రకటించిన ఎన్ఐఆర్ఎఫ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్5:** కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)-2023 సోమవారంనాడు విడుదల చేసింది. ఎన్ఐఆర్ఎఫ్ దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని యూనివర్సిటీలను అధ్యయనం చేసి వాటి పనితీరు ఆధారంగా ర్యాంకింగ్స్ ఇస్తుంది. ఈక్రమంలో 2023 సంవత్సరానికి గాను వివిధ యూనివర్సిటీలకు ర్యాంకింగ్స్ ఇచ్చింది. అలాగే దేశంలో ఉత్తమ విద్యా సంస్థలను కూడా ప్రకటిచింది. కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి రాజ్‌కుమార్ రంజన్‌సింగ్ ఈ ర్యాంకింగ్స్‌ను విడుదల చేశారు. ప్రస్తుతం ఉన్న కాలేజీలు, యూనివర్సిటీలు, మొత్తం ర్యాంకింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, ఇంజనీరింగ్, మెడికల్, లా, ఆర్కిటెక్చర్, దంత వైద్య కళాశాలలు, కొత్త విభాగం వ్యవసాయం, అనుబంధ రంగాలను కలిపింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ కింద మొత్తం ర్యాంకింగ్స్‌లో ఐఐటి మద్రాస్ వరుసగా ఐదోసారి అగ్రస్థానంలో నిలిచింది.




2వ స్థానంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగుళూరు, 3వ స్థానంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీ, 4వ స్థానంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బొంబాయి, 5వ స్థానంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాన్‌పూర్, 6వ స్థానంలో ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఢిల్లీ, 7వ స్థానంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరగ్‌పూర్, 8వ స్థానంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రూర్‌కీ, 9వ స్థానంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ≫2



సోమవారం న్యూఢిల్లీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి హాజరైన కేంద్ర మంత్రులు భూపేంద్ర యాదవ్, అశ్విని కుమార్ చౌబే

# దేశానికి సమర్థ నాయకత్వం

>> హించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం కెసిఆర్ మాట్లాడుతూ దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా భావి భారత నాయకులను తీర్చిదిద్దేందుకు, రేపటి తరం నాయకులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు కావాల్సిన అన్ని రకాల శిక్షణా తరగతులు ఈ పార్టీ కార్యాయలంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. రాజకీయ, సామాజిక, ఆర్థి, సాంస్కృతిక, సైద్ధాంతిక రంగాల్లో బోధన, శిక్షణ యువతరానికి అవసరం ఉందన్నారు. సమాజాభివృద్ధికి దోహదం చేసే నాయకత్వంను తయారు చేసుకే బాధ్యత మనపై ఉందన్నారు. అనుభవజ్ఞులతో, ఆయా రంగాల్లో మేధావులతో యువ నాయత్వంకు దిశానిర్దేశం చేయిస్తామన్నారు. భారత ప్రజాస్వామిక సౌధాన్ని మరింత పటిష్టం చేసే దిశలోనే ఇక్కడ శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణా తరగతులకు అనుగుణంగా వసతి, బోధనాంశాలు, విశాలమైన సమావేశ మందిరాలు, ఆధునిక గ్రంథాలయం, ఈ లైబ్రరీ వంటివి అందుబాటులో ఉంచుతామన్నారు. ప్రపంచ రాజకీయ, సామాజిక, తాత్విక రంగాలకు చెందిన మేధావుల రచనలు, గ్రంథాలు, దేశ విదేశాలకు చెందిన ఛానళ్ల సమాచారం ఇక్కడ లభిస్తుందన్నారు. వార్తలు, కథనాలను ఎపనపటికప్పుడు అధ్యాయనం చేసి, విశ్లేషించి, క్రోడీకరించే వనయవస్థలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. సామాజిక మాధ్యమాల పట్ల అవగాహన కోసం ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు. అనంతరం 11.ఎకరాల్లో ఎక్కడ భవన నిర్మాణం జరుగుతుంది? ఎక్కడ పచ్చిక బయళ్లు ఉండబోతున్నాయి? అన్న అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మహ్మూద్ అలీ, సబితఆరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, బిఆర్ఎస్ సెక్రెటరీ జనరల్, రాజ్యసభ సభ్యులు కె.కేశవరావ్, నామ నాగేశ్వర్‌రావ్, సంతోష్, బిబి పాటిల్, రంజిత్‌రెడ్డి, దామోదర్‌రావ్, లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మధుసూధనాచారి, కవిత, సుభాష్‌రెడ్డి, శంభీపూర్ రాజు, వెంకట్ రామిరెడ్డి, మహేందర్‌రెడ్డి, గోరేటి వెంకన్న, ఎగ్గె మల్లేషం, ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, యాదయ్య, దానం నాగేందర్, మేయర్ విజయలక్ష్మి, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలాచారి, రంగారెడ్డి జిల్లా చైర్ పర్సన్ అనితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సురినామ్‌లోని పరమారిబో ఎయిర్‌పోర్టులో రాష్ట్రపతి ముర్ముకు ఘనంగా స్వాగతం పలికిన దృశ్యం

# రైళ్ల ట్రయల్‌రన్

>> గూడ్స్ రైలు ప్రయాణిస్తోన్న సమయంలో రెండుచేతులు జోడించి ప్రార్థనలు చేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. ప్రమాదం జరిగిన 51 గంటల్లోనే రైల్వేశాఖ పట్టాలను రాకపోకలకు సిద్ధం చేసింది. సోమవారం ఉదయం ఆ పట్టాలపై వందేభారత్ ఎక్స్‌ప్రెస్ కూడా ప్రయాణించింది.

అక్కడ రైళ్లు తమ వేగాన్ని నియంత్రించుకుని కొంతదూరం నెమ్మదిగా ప్రయాణిస్తున్నాయని అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉంటే దెబ్బ తిన్న ట్రాక్‌లనుపునరుద్ధరించడంతో పలు ప్యాసింజర్‌రైళ్లతోపాటు కొన్ని ఎక్స్‌ప్రెస్‌రైళ్లను కూడా పునరుద్ధరించారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌రైలు ఈ ప్రమాద ప్రాంతంలో వెళుతున్నసమయంలో వేగాన్ని అతితక్కువస్థాయికి పరిమితంచేసి నడిపింది. ఇతర రైళ్లను కూడా ట్రాక్ పూర్తిస్థాయిలో అమలుకు వచ్చేంతవరకూ ఇదే వేగంతో నడపాలని రైల్వే ఉన్నతాధికారులు ఆదేశాలు అమలు చేస్తున్నారు.

# పట్టివేత

>> క్యంగా పట్టుకున్నారు. నిందితుడి వద్ద సుమారు రూ. 9లక్షల విలువైన 31 బస్తాల నకిలీ పత్తివిత్తనాలు స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిందితుడు గతంలో సహితం అదిలాబాద్ పరిసర ప్రాంతాల్లో నకిలీ విత్తనాలు విక్రయించి జైలుకు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. దాడులు జరిపిన వారలో ఎస్సై విజయ్ కుమార్, వ్యవసాయాధికారి నిశాంత్‌కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి తేజ్‌కుమార్‌లు ఉన్నారు.

## అభిషేక్ బెనర్జీ భార్యను విమానాశ్రయంలో అడ్డగింత

**న్యూఢిల్లీ, జూన్ 5:** తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ భార్య రుజిరా నరులా బెనర్జీని విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకునానరు. ఆమె దేశం దాటేందుకు వారు నిరాకరించారు. పశ్చిమ బెంగాల్‌లోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. ఆ సమయంలో ఆమె దుబాయ్ విమానాన్ని ఎక్కేందుకు విమానాశ్రయానికి వెళ్లారు. బొగ్గు కుంభకోణానికి సంబంధించి ఈడీ, సిబిఐ రుజిరాను ఇప్పటికే పలుమార్లు విచారించాయి. తాజాగా ఈడీ ఆమెకు సమన్లు జారీచేసింది. జూన్ 8వ తేదీని విచారణకు హాజరుకావాలని వాటిలో పేర్కొంది. ఈస్టర్న్ కోల్డ్‌ఫీల్డ్ లిమిటెడ్‌కు చెందిన గనుల్లో భారీ అవినీతి జరిగిందన్న ఆరోపణలపై గతేడాది సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, కేంద్ర ఏజెన్సీలు దర్యాప్తు చేస్తున్నాయి. ఈ కుంభకోణంలో అభిషేక్ బెనర్జీ లబ్ధిపొందారని ఈడీ ఆరోపించింది. లబ్ధి పొందిన సొమ్మును విదేశీ బ్యాంకుల్లో డిపాజిట్ చేశారని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. అయితే ఈ అభియోగాలను అభిషేక్ ఖండించిన విషయం విదితమే.

# ఐటిలో తెలంగాణ టాప్

>> అవి ఈ రోజు మూడు రెట్లు పెరిగి 9,05,715కు పెరిగాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు ఐటి రంగంలో నేరుగా 5,82,319 ఉద్యోగాలు వచ్చాయన్నారు. వీటికి మూడు రెట్లు పరోక్ష ఉద్యోగాలు వచ్చాయి. గత సంవత్సరం దేశ సగటు ఐటి ఎగుమతులు 9.36 శాతం ఉంటే తెలంగాణ మాత్రం అత్యంత అద్భుతంగా 31.44 శాతంతో పెరిగాయన్నారు. 2014లో మొత్తం దేశ ఐటి ఉద్యోగాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వాటా 9.83 శాతంగా ఉంటే నేడు కొత్త ఉద్యోగాల కల్పనలో ఒక్క తెలంగాణ 27.6శాతంగా ఉందన్నారు. దేశంలో కొత్త ఐటి ఉద్యోగాల కల్పనంలో గత సంవత్సరం 33వాతం ఉద్యోగాలు తెలంగాణ నుంచి ఏర్పాటు అయితే ఈ సంవత్సరం 44శాతం పెరిగాయన్నారు.

**కొన్ని విశేషాలు :**

- ఫిస్‌కర్ ఇండియా హెడ్‌క్వార్టర్ హైదరాబాద్‌లో ఏర్పాటు
- కాల్‌వే గోల్ఫ్ కంపెనీ 20వేల చదరపు అడుగులతో 200పైగా ఉద్యోగాలు
- క్వాల్కమ్ రూ.3904 కోట్ల పెట్టుబడులు
- గుగుల్ తన కార్యాలయాన్ని 33లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం ఏర్పాటు
- ఎల్‌ఐటి మైండ్ ట్రీ హైదరాబాద్‌లో డిజిటల్ ఎక్సీపిరియన్స్ సెంటర్ ఏర్పాటు
- మైక్రోసాఫ్ట్ మూడుకొత్త డేటా సెంటర్ల ఏర్పాటు
- అమెజాన్ వెబ్ సర్వీసెస్ మూడు డేటా సెంటర్లను రూ.36,300కోట్లతో ఏర్పాటు
- విఎక్స్ఐ గ్లోబల్ సొల్యుషన్ కస్టమర్ సెంటర్ ఏర్పాటు 10వేల మంది ఉద్యోగాలు
- స్టేట్ స్ట్రీట్ అతి పెద్ద క్యాంపస్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది

**ద్వితీయ శ్రేణి పట్టణంలో ఐటి**

వరంగల్‌లో టెక్ మహేంద్ర, సైయంట్, జెన్‌ప్యాక్ కంపెనీలు, ఎల్‌టిఐ మైండ్ ట్రీ, జెంపాక్స్, హెచ్‌ఆర్‌హెచ్ సంస్థలు హనుమకొండలో, మహబూబ్‌నగర్‌లో ఐటి టవర్లు, తాజా అమెరికా పర్యటలో నిజామాబాద్, సిద్దిపేట, నల్గొడ, ఐటి ఉద్యోగాలు కల్పనకు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది.

ఎలక్ట్రానిక్ రంగంలో రూ.38వేల కోట్ల పెట్టుబడులను తెలంగాణ ఆకర్షించింది. 31వేల ప్రత్యక్ష ఉద్యోగాలు, రూ.9500కోట్లతో అమర్‌రాజా లిటియం అయాన్ కేంద్రం దివటిపల్లిలో, 500 మిలియన్ డాలర్లతో ఫాక్స్ కాన్ సంస్థ కొంగరకలాన్‌లో, ఈ ప్రిక్స్, ఈవి వీక్ నిర్వహణ చేయడం జరిగింది. టి హాబ్ 2 నుంచి ప్రారంభించడం జరిగింది. దేశంలో అతిపెద్ద ప్రోటోటైపింగ్ కేంద్రం టి వర్క్స్ ప్రారంభించడం జరిగిందని, 78 వేల చదరపు అడుగులలో ఈకేంద్రం ఏర్పాటు అయిందన్నారు.

# ఐఐటి మద్రాస్ నం.1

>>గౌహతీ, 10వ స్థానంలో జవహార్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ఉన్నాయి. టాప్ 10 విద్యాసంస్థల్లో హైదరాబాద్‌కు చోటు దక్కలేదు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ ప్రకారం బెంగుళూరులోని ఐఐఎస్‌సీ ఉత్తమ యూనివర్సిటీ నిలిచింది. జవహార్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ,జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాయాలు తర్వాత స్థానంలో ఉన్నాయి. జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం, బనారస్ విశ్వవిద్యాలయం 4,5 స్థానాల్లో ఉన్నాయి. బెస్ట్ యూనివర్సిటీల్లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పదో స్థానంతో సరిపెట్టుకుంది. ఇంజనీరింగ్ విభాగంలో మొదటి స్థానాన్ని ఐఐటి(మద్రాస్) కైవసం చేసుకుంది. ఐఐటీ ఢిల్లీ, ఐఐటీ బాంబే తర్వాత స్థానాల్లో నిలిచాయి. 8వ స్థానంలో ఐఐటీ(హైదరాబాద్), 21వ స్థానంలో ఎన్ఐటీ(వరంగల్) నిలిచాయి. కాగా,ర్యాంకింగ్ కోసం గతేడాది 7,254 దరఖాస్తులు రాగా, ఈ ఏడాది 8686 దరఖాస్తులు వచ్చాయి. మేనేజ్ మెంట్ విభాగంలో ఐఐఎం అహ్మదాబాద్ తొలి స్థానంలో నిలిచింది. ఐఐఎం బెంగుళూరు, ఐఐఎం కోజీకోడ్ రెండు,మూడు స్థానాల్లో ఉన్నాయి. ఫార్మసీ కాలేజీల్లో హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ మొదటి స్థానంలో నిలిచింది. జామియా హమ్‌దర్ద్, బిట్స్ పిలానీ రెండో,మూడో స్థానాలు సాధించాయి. న్యాయవిద్యలో బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ, ఢిల్లీలోని నేషనల్ లా యూనివర్సిటీ, హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి.

# హైకోర్టు తిరస్కృతి

>> న్నారు. సిట్ దర్యాప్తు కొనసాగుతోందని త్వరలోనే చార్జిషీట్ దాఖలు చేయనునట్లు ఏజీ వివరించారు. కొందరి అభ్యంతరాల కోసం లక్ష లాది విద్యార్థుల్లో గందరగోళం చేయవద్దని, ధర్మాసనాన్నికోరారు. ఇరువైపులా వాదనలువిన్న హైకోర్టు పరీక్ష వాయిదా వేసేందుకు నిరాకరించింది.

**గ్రూప్-1 ప్రిలిమనరీకి... 15 నిమిషాల ముందే గేట్ల మూసివేత**

రాష్ట్రంలో 503 గ్రూప్1 సర్వీసు ఉద్యోగాల భర్తీకి ఈనెల 11న నిర్వహించనున్న ప్రిలిమనరీ పరీక్ష ప్రారంభమయ్యే సమయానికి 15 నిమిషాల ముందే పరీక్ష కేంద్రం గేట్లు మూసివేస్తామని టిఎస్‌పిఎస్సీ స్పష్టం చేసింది. ఉదయం 10.15 గంటల తర్వాత అభ్యర్థులను ఎవరినీ అనుమతించబోమని తెలిపింది. ఈ మేరకు అభ్యర్థులకు టిఎస్‌పిఎస్సీ పలు సూచనలు చేసింది. 'ఓఎంఆర్ షీట్‌లో ఎవరైనా తప్పులు చేస్తే దానికి బదులుగా కొత్త ఇవ్వబోం. ఓఎంఆర్ పత్రంలో వ్యక్తిగత వివరాలు,సమాధానాలను బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌తో సక్రమంగా బబ్లింగ్ చేయాలి. సరైన వివరాలు బబ్లింగ్ చేయని, పెన్సిల్, ఇంక్ పెన్, జెల్‌పెన్ ఉపయోగించిన, డబుల్ బబ్లింగ్ చేసిన పత్రాలు చెల్లుబాటు కాదు. అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఆధార్,పాన్ కార్డులు, ప్రభుత్వ ఉద్యోగి అయితే ఆ గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లెసెన్స్ తదితర ఫోటోతోకూడిన ప్రభుత్వ గుర్తింపు కార్డులు తీసుకురావాలి. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కేసులునమోదు చేసి,కమిషన్ నిర్వహించే పరీక్షలు రాయకుండా డిబార్‌చేస్తాం' అని వివరించింది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:05/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 183594
2nd Prize Rs.7000/- 75030
3rd Prize Rs.3500/-
11453 12954 19947 26514 29973
31641 45806 47502 47831 49728
4th Prize Rs.200/-
0524 1711 3597 3618 3762 4621 7217
7671 7751 8459
5th Prize Rs.100/-
1387 1845 1868 4897 7561 8213 8233
8259 8900 8945
6th Prize Rs.50/-
0312 1570 3491 4547 6321 8051 9508
0457 2043 3516 4804 6350 8345 9727
0538 2295 3816 4823 6806 8415 9742
0672 2428 3855 4839 6847 8437 9748
0952 2440 3889 4905 7121 8671 9756
1011 2535 4069 4906 7165 8859 9776
1024 2536 4080 5196 7447 8874 9778
1144 2547 4097 5375 7517 8877 9897
1183 2624 4198 5664 7723 9001 9943
1247 2662 4211 5683 7754 9076 9958
1267 2699 4262 5849 7780 9140
1339 2718 4279 5917 7818 9144
1350 3075 4322 6008 7847 9228
1423 3149 4356 6245 7906 9291
1472 3205 4429 6246 7966 9403

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 349589
2nd Prize Rs.7000/- 55294
3rd Prize Rs.3500/-
02993 14587 18561 25913 30511
44535 48950 59841 69082 83683
4th Prize Rs.200/-
1279 1428 1552 2544 2787 3855 4278
7101 7635 7789
5th Prize Rs.100/-
0349 0456 1406 1916 2566 5467 5471
7707 7879 9055
6th Prize Rs.50/-
0035 1278 2746 4963 6042 7329 9200
0222 1373 2758 5005 6162 7563 9211
0318 1462 3069 5075 6216 7636 9234
0354 1978 3182 5347 6229 8155 9400
0517 2040 3208 5404 6277 8278 9455
0528 2073 3353 5571 6453 8284 9794
0564 2162 3363 5634 6488 8298 9819
0574 2173 3504 5660 6675 8532 9839
0779 2335 3574 5704 6804 8575 9866
0824 2346 3805 5741 6824 8758 9887
0916 2459 4042 5744 6907 8824
0944 2593 4153 5805 6931 8945
1137 2619 4199 5839 6969 8980
1157 2693 4697 5865 7128 8999
1272 2719 4912 5990 7277 9134

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:05/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 396936
2nd Prize Rs.7000/- 16170
3rd Prize Rs.3500/-
01967 02448 08515 08606 11406
50746 51045 55215 62782 96569
4th Prize Rs.200/-
0784 1603 3455 3806 5299 6063 6984
7808 8400 8814
5th Prize Rs.100/-
0061 3417 3916 5411 5822 6678 7096
7275 7749 8963
6th Prize Rs.50/-
0111 1463 2841 3988 6633 7791 8973
0112 1482 2886 4038 6652 7879 9145
0298 1614 2918 4105 6680 7952 9337
0342 1676 3043 4261 6741 8014 9388
0447 1845 3393 4342 7014 8188 9427
0727 1871 3473 4371 7018 8258 9542
0820 1952 3579 4735 7212 8288 9638
0834 2079 3669 5095 7233 8359 9827
0870 2330 3673 5348 7272 8362 9885
0924 2364 3739 5560 7308 8518 9904
1144 2400 3808 5628 7457 8542
1175 2402 3810 5912 7500 8553
1248 2415 3843 5942 7593 8665
1442 2551 3871 6556 7645 8860
1444 2719 3927 6565 7701 8861

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 725748
2nd Prize Rs.7000/- 06152
3rd Prize Rs.3500/-
21887 38540 42924 44978 46570
60092 65749 71539 84917 96081
4th Prize Rs.200/-
1263 2080 3811 4804 5137 5862 8010
8819 8977 9575
5th Prize Rs.100/-
1170 1444 1719 2729 3570 8360 8923
9000 9282 9460
6th Prize Rs.50/-
0024 1435 3700 4793 6659 7417 8791
0042 1690 3717 4817 6718 7558 8962
0077 2358 3843 4840 6761 7609 8985
0295 2391 3870 4855 6781 7828 9317
0438 2402 3881 5073 6827 7842 9450
0458 2605 3911 5141 7017 7866 9639
0648 2906 4037 5275 7021 7992 9764
0735 3123 4127 5307 7069 8032 9851
0740 3132 4209 6039 7204 8169 9859
0958 3259 4248 6137 7228 8423 9894
1008 3370 4249 6161 7229 8430
1063 3482 4478 6208 7277 8464
1144 3514 4552 6293 7310 8627
1193 3538 4596 6332 7365 8771
1211 3540 4765 6476 7409 8772

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:05/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 467823
2nd Prize Rs.7000/- 52183
3rd Prize Rs.3500/-
04600 18765 18994 36627 52386
60030 61230 76964 77315 98328
4th Prize Rs.200/-
1418 1731 1764 2243 2840 6019 6154
6457 7258 8138
5th Prize Rs.100/-
0026 0597 0652 2292 4524 6952 7014
7525 9043 9720
6th Prize Rs.50/-
0185 1604 3866 5220 6246 7386 8767
0253 1691 3974 5265 6250 7590 8778
0303 1957 4003 5361 6318 7682 8923
0394 2349 4029 5457 6339 7754 9080
0518 2355 4311 5472 6384 7774 9081
0558 2388 4421 5532 6495 7834 9204
0582 2458 4518 5616 6649 8066 9628
0711 2644 4659 5622 6828 8122 9692
1048 2761 4776 5653 6837 8226 9707
1054 3050 4994 5698 6861 8380 9848
1088 3170 5045 5724 6900 8484
1133 3298 5069 5921 6951 8489
1399 3793 5167 5929 7186 8502
1412 3805 5170 6175 7241 8687
1527 3830 5197 6244 7306 8733

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 531557
2nd Prize Rs.7000/- 45361
3rd Prize Rs.3500/-
36124 50713 57428 70855 71002
84448 86577 92000 92942 98389
4th Prize Rs.200/-
0346 0621 1048 2322 4572 4926 5394
8069 8442 9788
5th Prize Rs.100/-
3505 4105 4152 4553 5060 5735 6747
8517 9683 9994
6th Prize Rs.50/-
0082 1290 2783 4138 5774 7061 8903
0164 1564 2822 4506 5851 7062 9146
0383 1597 2824 4565 5896 7129 9231
0437 1728 2927 4634 6065 7256 9367
0542 1734 3016 4636 6212 7262 9408
0544 1761 3020 4661 6329 7407 9613
0556 1764 3032 4815 6398 7447 9728
0647 1961 3369 4894 6460 7459 9795
0709 2011 3480 4898 6554 7727 9856
0800 2073 3766 4949 6641 7795 9962
0813 2105 3837 5270 6667 7863
0843 2311 3853 5311 6718 8594
0854 2433 3921 5484 6840 8668
1150 2494 4029 5607 6923 8770
1264 2554 4058 5640 7007 8791

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:05/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 211514
2nd Prize Rs.7000/- 95345
3rd Prize Rs.3500/-
01054 08471 16901 18269 24093
29599 33828 36961 40501 66727
4th Prize Rs.200/-
0361 2274 4668 5044 5177 6169 7351
8597 8713 8928
5th Prize Rs.100/-
0933 1790 4380 5250 6494 7711 7799
8769 9405 9523
6th Prize Rs.50/-
0054 1721 3237 4779 6300 7485 9129
0073 1745 3238 4928 6549 7589 9152
0277 2162 3267 4941 6554 7664 9201
0438 2414 3316 5043 6742 7832 9205
0551 2712 3321 5261 6748 7901 9221
0638 2758 3550 5379 6780 7955 9591
0686 2764 3587 5622 6789 8140 9607
0763 2797 3703 5745 6937 8451 9901
1120 2812 3724 5768 6976 8631 9904
1126 2899 3770 5816 6977 8633 9915
1294 2974 4065 5820 7243 8701
1339 3097 4341 5936 7302 8755
1420 3107 4504 5948 7388 8876
1434 3111 4709 5976 7420 8913
1515 3191 4753 6251 7458 8966

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 439627
2nd Prize Rs.7000/- 46207
3rd Prize Rs.3500/-
01822 24772 36730 38695 50522
51365 51477 80871 91119 95359
4th Prize Rs.200/-
0811 3437 4148 4995 6808 6920 7949
8068 8605 8625
5th Prize Rs.100/-
5135 6969 7108 7549 7655 7746 7937
8198 8460 9008
6th Prize Rs.50/-
0072 1232 3008 4583 5448 6862 8621
0217 1264 3046 4639 5721 6925 8677
0272 1605 3426 4667 5782 6939 9014
0320 1652 3647 4675 5895 7242 9208
0414 1798 3683 4680 5963 7391 9485
0506 2125 3712 4836 6060 7448 9571
0585 2135 3832 4849 6234 7556 9606
0613 2419 4043 4882 6247 7706 9933
0654 2431 4092 5041 6300 7834 9957
0734 2516 4113 5043 6314 8216 9990
0763 2711 4341 5052 6427 8317
0868 2736 4407 5191 6466 8371
0919 2792 4438 5200 6519 8388
0975 2808 4484 5266 6549 8541
1165 2880 4499 5319 6621 8550

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:05/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 582733
2nd Prize Rs.7000/- 69240
3rd Prize Rs.3500/-
01723 15672 36826 43304 59163
79843 88854 90376 98626 98630
4th Prize Rs.200/-
0543 0949 3716 4170 4710 6514 6592
6697 7798 9151
5th Prize Rs.100/-
1005 2931 3677 4168 4265 4456 4937
7443 8947 9066
6th Prize Rs.50/-
0120 1906 4120 4790 6340 7954 9455
0190 2333 4193 4849 6481 8008 9472
0194 2669 4216 4859 6502 8083 9657
0492 2758 4222 4913 6691 8093 9672
0722 2774 4242 4977 6771 8586 9684
0891 2894 4340 5512 6898 8616 9699
0956 2903 4486 5587 6930 8637 9729
1000 2934 4511 5680 6972 8679 9763
1125 3334 4679 5801 7045 8720 9786
1172 3368 4680 5853 7102 8885 9994
1354 3634 4681 5880 7505 8938
1407 3719 4698 5947 7535 8968
1676 3854 4709 6036 7761 9027
1743 3916 4718 6087 7810 9244
1905 4094 4761 6191 7945 9442

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 552217
2nd Prize Rs.7000/- 42499
3rd Prize Rs.3500/-
04901 24257 34187 48937 66499
69048 77337 85424 91065 97021
4th Prize Rs.200/-
0159 0351 3052 4588 5491 6158 7153
7185 7810 8227
5th Prize Rs.100/-
1277 1671 2003 2604 2890 4889 5360
8627 9486 9918
6th Prize Rs.50/-
0064 1292 4007 4967 6527 7302 8241
0350 1379 4028 5191 6549 7377 8266
0399 1440 4077 5210 6656 7482 8517
0414 1728 4086 5388 6700 7541 8629
0416 1731 4229 5418 6735 7647 9082
0535 1735 4323 5440 6754 7698 9330
0594 1739 4429 5540 6757 7773 9399
0651 2054 4514 5579 6784 7785 9429
0722 2168 4567 5793 6866 7811 9501
0739 2365 4577 5804 6909 7917 9842
0749 2442 4780 5927 6983 7995
0915 3025 4863 6220 6994 8095
1228 3439 4883 6303 7043 8169
1231 3570 4927 6429 7085 8208
1244 3911 4928 6481 7284 8211

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:05/06/23

DAY - SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 546820
2nd Prize Rs.7000/- 92727
3rd Prize Rs.3500/-
13568 24306 24877 35414 46151
57535 68251 79321 79607 92317
4th Prize Rs.200/-
0111 0338 0700 4239 4463 5258 8454
9235 9417 9840
5th Prize Rs.100/-
1095 1508 2825 5013 5161 5257 6765
7794 8449 8569
6th Prize Rs.50/-
0090 0900 1941 3530 5375 7390 9029
0152 1030 1992 3588 5510 7490 9057
0153 1113 2034 3695 5615 7577 9301
0217 1192 2167 3791 5809 7609 9308
0238 1218 2285 3933 5833 7724 9369
0375 1320 2473 3986 6210 7838 9515
0401 1340 2521 4128 6252 7889 9738
0462 1398 2572 4386 6381 7958 9854
0565 1429 2617 4713 6463 7976 9921
0653 1557 2674 4763 6495 8190 9943
0703 1677 2728 5028 6667 8498
0748 1722 2733 5045 6954 8660
0774 1779 2940 5079 7086 8663
0788 1787 3313 5182 7141 8684
0895 1925 3363 5315 7216 9021

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 434207
2nd Prize Rs.7000/- 67109
3rd Prize Rs.3500/-
12257 12463 23487 34641 45867
56282 67756 78976 89531 91521
4th Prize Rs.200/-
0052 2310 2615 5511 6532 6989 7381
7989 8952 9497
5th Prize Rs.100/-
1737 2580 4129 4474 5144 5189 5489
5604 5936 7717
6th Prize Rs.50/-
0054 1462 2970 4824 6453 7713 8971
0129 1564 2989 4956 6533 7728 8988
0231 1595 3153 4985 6690 7743 9153
0445 1838 3271 5172 6782 7767 9211
0460 1875 3413 5209 6789 7781 9391
0583 2079 3500 5272 6815 7838 9486
0770 2254 3617 5295 6822 8002 9561
0822 2265 3725 5314 6880 8099 9609
0970 2308 3898 5359 7127 8194 9683
1078 2329 3986 5389 7291 8225 9724
1246 2373 4143 5520 7411 8365
1288 2383 4225 5655 7416 8515
1322 2391 4229 5793 7508 8648
1335 2930 4235 5943 7525 8871
1455 2931 4821 6367 7644 8886

# రైల్వే విధుల్లోకి కొందరు రెజ్లర్లు

>> విషయం విదితమే. తమతో ఆయన దారుణంగా ప్రవర్తించేవారని, శరీరాన్ని తాకడం, అనుమతి లేకుండా దుస్తుల్లో చేతులు పెట్టడం, కౌగిలించుకోవడం, తదితర అసభ్య కార్యకలాపాలకు పాల్పడేవారని మహిళా రెజ్లర్లు ఇప్పటికే ఆయనపై పోలీసులకు ఫిర్యాదులు చేశారు. ఆరుగురు మహిళా రెజ్లర్లతో మొదటి ఎఫ్ఐఆర్, మరో మైనర్ రెజ్లర్ తండ్రి ఫిర్యాదుతో రెండో ఎఫ్ఐఆర్ ఏప్రిల్ 28న దాఖలైంది. ఇందులో పోక్సో చట్టం సెక్షన్ కూడా ఉంది. ఈ కేసు నిరూపితమైతే బ్రిజ్ భూషణ్‌కు ఏడేళ్ల వరకు జైలు శిక్ష అవకాశం ఉంది.

మరోవైపు రెజ్లర్లు ఆందోళన విరమించారని జరుగుతున్న ప్రచారంపై రెజ్లర్ సాక్షిమాలిక్ ట్విట్టర్‌లో స్పందించారు. న్యాయం కోసం చేస్తున్న పోరాటంలో మేము వెనక్కి తగ్గలేదు. సత్యాగ్రహంతో పాటే రైల్వేలో నా బాధ్యతలను కూడా నిర్వర్తిస్తున్నాను. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది. దయచేసి ఎలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేయవద్దు అని కోరారు.

**చట్టం అందరికీ సమానమే: రెజ్లర్లతో భేటీలో అమిత్ షా**

లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి ఎంపి, భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌కు వ్యతిరేకంగా ఆందోళనకు దిగిన భారత అగ్రశ్రేణి రెజ్లర్లు కేంద్ర మంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యారు. బ్రిజ్ భూషణ్‌పై త్వరితగతిన చార్జ్‌షీట్ దాఖలయ్యేలా చూడాలని రెజ్లర్లు కేంద్ర మంత్రిని కోరారు. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అమిత్‌షాతో జరిగిన సమావేశంలో రెజ్లర్లు బజ్‌రంగ్ పునియా, సాక్షి మాలిక్, సంగీత ఫొగాట్, సత్యవర్త్ కడియన్‌లు పాల్గొన్నారు.

దాదాపు రెండుగంటల పాటు ఈ సమావేశం జరిగినట్లు తెలుస్తున్నది. బ్రిజ్‌భూషణ్ మీద వచ్చిన ఆరోపణలపై పారదర్శక దర్యాప్తు జరిపించాలని వేగంగా చర్యలు తీసుకోవాలని రెజ్లర్లు ఈ సందర్భంగా కేంద్రమంత్రిని కోరారు.

అయితే చట్టం అందరికీ సమానమే. చట్టాన్ని తన పని తాను చేయనివ్వండి అని అమిత్ షా రెజ్లర్లకు చెప్పినట్లు సమాచారం.

తాము కేంద్ర మంత్రితో భేటీ అయినట్లు బజ్‌రంగ్ పునియా మీడియా వద్ద ధృవీకరించారు. అయితే ప్రస్తుతానికి అంతకంటే తానేమీ చెప్పలేనని పేర్కొన్నారు.

# మహా కేటుగాడు!

>> అకౌంట్స్ ఆఫీసర్ (డిఎఒ)తో పాటు పలు విభాగాల్లోని ఏఇఇ, డ్రగ్ కంట్రోల్ బోర్డులోని డ్రగ్ ఇన్‌స్పెక్టర్, వ్యవసాయ శాఖలోని వ్యవసాయ అధికారుల (ఎఒ) పోస్టుల కోసం గత జనవరిలో పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల్లో పలువురు అభ్యర్థులు 90 శాతం అంతకు పైగా మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ఒకవేళ ఈ స్కాం వెలుగుచూడకుండా వుంటే వీరందరు సర్కారు కొలువులు కచ్చితంగా పొందేవారు. అయితే ఈ స్కాంలో సూత్రధారులైన టిఎస్‌పిఎస్‌సి ఉద్యోగులు ప్రవీణ్, రాజశేఖర్‌లతో పాటు వారికి పరిచయస్తులైన రేణుకా రాథోడ్, ఆమె భర్త డాక్యా నాయక్‌లకు ఎఇఇ, డిఎఒ, ఎఒ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పరీక్ష ప్రశ్నా పత్రాలు అమ్మినట్లు తేలింది. మొదట ఎఇఇ ఆ తరువాత డిఎఒ ఆ తరువాత మిగతా పరీక్ష లకు సంబంధించిన ప్రశ్నా పత్రాలు లీక్ అయినట్లు తేలడం సంచలనం రేపింది. అయితే ఇప్పటి వరకు ఎఈ, డిఎఒ ప్రశ్నా పత్రాలే లీక్ అయినట్లు అధికారికంగా ప్రక టించినా మిగతా రెండు పరీక్షల ప్రశ్నా పత్రాలు కూడా లీక్ అయినట్లుగా సిట్ విచారణలో తేలిందని సమాచారం.

ఈ క్రమంలోనే డిఎఒ, ఏఇఇ పరీక్షల్లో టాపర్లుగా వున్న కొందరిని అనుమానంతో విచారించగా వారు నిందితులుగా తేలడం, దీని వెనుక ఇడి రమేష్ పాత్ర వెలుగు చూడడం సంచలనం రేపింది. ఈ క్రమంలోనే రమేష్‌ను అరెస్టు చేసిన సిట్ అధికారులు ఇదే సమయంలో అతని వద్ద నుంచి ఏఈఈ, డిఎఒ ప్రశ్నా పత్రాలు కొని ఈ పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించి టాప ర్లుగా నిలిచిన శ్రీను నాయక్, మహేష్, ప్రశాంత్, నరేష్‌లను కూడా కటకటాల్లో నెట్టారు. వీరిని ఆరు రోజుల కస్టడీ నిమిత్తం ఆదివారం నాడు సిట్ అధికారులు తమ అదుపులోకి తీసుకున్నారు. వీరిని సోమవారం నాడు విచారణ చేయగా సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఇందులో రమేష్, ఎఇఇ, డిఎఒ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను 80 మందికి విక్రయించినట్లు తేలింది. ఇందుకుగానూ ఒక్కో అభ్యర్థి నుంచి 30 లక్షల రూపాయల వరకు రమేష్ వసూలు చేసినట్లు తేలింది.

ఈ గోల్‌మాల్‌లో కరీంనగర్‌లోని బొమ్మకల్‌కు చెందిన ఓ ఎంపిటిసి కీలకంగా వ్యవహరించాడని తేలింది. దీంతో సదరు ఎంపిటిసి ఇంటితో పాటు అతని బంధు వుల ఇళ్లలోనూ సిట్ అధికారులు సోమవారం సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కీలక పత్రాలతో పాటు ఏఈఈ, డిఎఒ ప్రశ్నా పత్రాలు కూడా లభించాయని తెలిసింది. డిఇ రమేష్‌తో గోల్‌మాల్‌లో పాలు పంచుకున్న ఎంపిటిసిని సిట్ అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. ఈ స్కాంలో డీఈ రమేష్ ఇప్పటికే పలువురు అభ్యర్థుల చేత ఏఈఈతో పాటు ఎఒ, డిఎఒ పరీక్షలను బ్లూ ట్రూత్ సహాయంతో అభ్యర్థుల చెవిలో ఎవరికి అనుమానం రాకుండా సాంకేతిక పరి కరం అమర్చి వారిచేత పరీక్షలు రాయించడం తెలిసిందే.

తాజాగా వెలుగు చూస్తున్న అంశాల నేపథ్యంలో టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో మరో 70 మంది వరకు నిందితులు అరెస్టయ్యే వీలుంది.

## వారం - వర్జ్యం

**6-6-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తె రోహిణి
తదియ తె.03-29; పూర్వాషాఢ రా.02-02
వర్జ్యం మ.12-26 ల 01-56
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు విజయం లభిస్తుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. వ్యాపారులకు యథాతథం.

**మిథునం:** అకారణంగా ఆందోళన చెందుతారు. బంధు, మిత్రులతో మనస్పర్థలు.

**కర్కాటకం:** మనోవేదన చెందుతారు. వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి ప్రతికూలతలు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** గృహ సౌఖ్యం. మానసిక వత్తిడికి లోనవుతారు. ఉద్యోగులకు బాగుంటుంది.

**వృశ్చికం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**ధనుస్సు:** ఆకస్మిక ధన లాభం. వ్యాపారులకు పోటీ అధికంగా ఉంటుంది.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారులు సానుకూలంగా విడిపోతారు. రుణాలు చేస్తారు.

**కుంభం:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి ప్రతికూలతలుంటాయి.

**మీనం:** కుటుంబ సమస్యలు అసహనం కలిగిస్తాయి. చర్చలు వాయిదా వేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## మాజీమంత్రి వివేకా హత్య కేసు..

# భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న వైఎస్ భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై సిబిఐ కోర్టులో సోమవారం జరిగిన విచారణ మంగళవారానికి వాయిదా పడింది. ఇదే సమయంలో భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై అభ్యంతరాలు తెలుపుతూ సిబిఐ కౌంటర్ దాఖలు చేసింది. దీంతో ఈ కేసులో మంగళవారం అటు భాస్కర్‌రెడ్డి, ఇటు సిబిఐ తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపించనున్నారు. మరోవైపు ఈ కేసులో కీలకంగా ఉన్న వివేకా లేఖపై నిన్‌హైడ్రిన్ (లేఖలో వున్న చేతిరాత వివేకాదా? కాదా? అనేది నిర్ధారించడం) పరీక్ష జరపాలన్న సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు సోమవారం పూర్తయ్యాయి. దీనిపై విచారణ బుధవారానికి వాయిదా పడింది. ఇంకోవైపు తన తండ్రి హత్య కేసు విచారణలో సిబిఐ పిపికి సహకరించేందుకు అనుమతివ్వాలని డాక్టర్ సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పైనా విచారణ జరిగింది. దీనిపై తదుపరి విచారణను సిబిఐ కోర్టు ఈ నెల ఎనిమిదో తేదీకి వాయిదా వేసింది.

# ఐఎఎస్, ఐపిఎస్‌ల వివాదంపై వాదనలు

## జూలై 3కు వాయిదా వేసిన హైకోర్టు

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఐఏఎస్, ఐపీఎస్‌ల కేటాయింపు వివాదంపై హైకోర్టులో విచారణ జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం ఐఏఎస్, ఐపీఎస్‌లను ఇరు రాష్ట్రాలకు కేంద్ర వ్యక్తిగత, శిక్షణ శాఖ (డీవోపీటీ) కేటాయింపులు జరిపింది. అయితే ఈ డీవోపీటీ కేటాయింపులను వ్యతిరేకించిన 14 మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. దీనిపై గతంలోనే విచారణ జరిపిన ట్రిబ్యునల్ అధికారులకు అనుకూలంగా 2016 సంవత్సరంలో తీర్పు వెల్లడించింది. ఐఏఎస్, ఐపీఎస్‌ల విషయంలో ట్రిబ్యునల్ ఆదేశాలను సవాల్ చేస్తూ డీవోపీటీ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. ఐపీఎస్ అధికారులు ఏవీ రంగనాథ్, సంతోష్ నెహ్రూ మధ్యలోనే పిటీషన్లను వెనక్కి తీసుకోగా, తెలంగాణ మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్‌కుమార్ కేటాయింపు వివాదంపై హైకోర్టు ధర్మాసనం ఇటీవల తీర్పు వెల్లడించింది. ట్రిబ్యునల్ ఆదేశాలను కొట్టివేస్తూ ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించి నందున అక్కడికి వెళ్లాల్సిందేనని తీర్పునిచ్చింది. ఇక మిగిలిన వారిలో తెలంగాణ ప్రస్తుత డీజీపీ అంజనీకుమార్ తో పాటు, తెలుగు రాష్ట్రాలకు చెందిన సి హరికిరణ్, జి అనంతరాము, మల్లెల ప్రశాంతి, వాకాటి కరుణ, ఎ వాణి ప్రసాద్, గుమ్మల్ల శ్రీజన, ఎస్ఎస్ రావత్, కె అమ్రపాలి, ఎల్ శివశంకర్, అభిలాష బిస్తి, అభిషేక్ మహంతి, రోనాల్డ్ రోస్ పిటీషన్లపై సోమవారం విచారణ జరిగింది. తమ వాదనలు వినిపించేందుకు కేంద్ర వ్యక్తిగత, శిక్షణ శాఖ తరపు న్యాయవాది సమయం కోరడంతో విచారణను జూలై 3వ తేదీకి వాయిదా వేసింది.

# విచారణకు హాజరుకండి

## షర్మిలకు నాంపల్లి కోర్టు సమన్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 5:** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై బంజారాహిల్స్ పోలీసులు నాంపల్లి కోర్టులో చార్జ్‌సీట్ దాఖలు చేశారు. పోలీసులపై దాడి చేసి విధులను అడ్డుకున్నారనే ఆరోపణలపై కొద్దిరోజుల క్రితం ఆమెపై కేసు నమోదైంది. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు.. సోమవారంనాడు చార్జ్‌షీట్ దాఖలు చేశారు. దీంతో విచారణకు హాజరుకావాలంటూ షర్మిలకు న్యాయస్థానం సమన్లు జారీ చేసింది.

# బిఆర్ఎస్ ఎంపి ఫౌండేషన్‌కు భూకేటాయింపు రద్దు చేసిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 5:** బిఆర్ఎస్ ఎంపీ, హెటిరో చైర్మన్ పార్థసారథి రెడ్డికి చెందిన సాయిసింధు ఫౌండేషన్‌కు భూ కేటాయింపును తెలంగాణ హైకోర్టు రద్దు చేసింది. ఈ ఫౌండేషన్‌కు మేనేజింగ్ ట్రస్టీగా పార్థసారథిరెడ్డి ఉన్నారు. 2018లో హైదరాబాద్‌లోని ఖానామెట్ వద్ద క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం కోసం 15 ఎకరాల భూమిని ఆ ఫౌండేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. దీనికి సంబంధించిన జీవోను సవాల్ చేస్తూ 2019లో హైకోర్టులో ప్రజా ప్రయోజన పిటీషన్ దాఖలు చేశారు.

రైట్ సొసైటీతో పాలు ఊర్మిళ, సురేశ్‌కుమార్ పిల్ వేశారు. దీనిపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం... భూ కేటాయింపును రద్దు చేస్తూ తీర్పు వెలువరించారు. భూ కేటాయింపుపై ప్రభుత్వం జారీ చేసిన జీవోను ధర్మాసనం కొట్టివేసింది. భూ కేటాయింపుల విధానానికి అనుగుణంగా దీనిపై పునఃపరిశీలన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.



# హైదరాబాద్‌లో ఎస్‌బిఐ స్టార్టప్ బ్రాంచ్ ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 4, ప్రభాతవార్త:** దేశంలోనే ప్రధమ స్థానంలో ఉన్న 39వ అతి పెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ మాదాపూర్‌లో 5వ ప్రత్యేక స్టార్టప్ బ్రాంచ్‌ను ప్రారంభించింది. ప్రత్యేకమైన అవసరాలు, బ్యాంకింగ్ సేవలను తీర్చడానికి అనుగుణంగా ఈ స్టార్టప్ బ్రాంచ్‌ను ఏర్పాటు చేశారు. అన్ని స్టార్టప్‌లు ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి ఖాతాదారులకు సౌకర్యవంతంగా ఉండేలా దీని ఏర్పాటు జరిగిందని దీన్ని సోమవారం ప్రారంభించిన సందర్భంగా ఎస్‌బిఐ చైర్మన్ దినేశ్ ఖారా అన్నారు. దేశ లక్ష్యాన్ని సాధించడంలో మద్దతు ఇచ్చేందుకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. తమ సంస్థ ఉద్యోగ సృష్టికర్తగా ఎదిగిందని తెలిపారు. ఇటువంటి ప్రత్యేక మైన శాఖలు మొత్తం బ్యాంకింగ్, నాన్ బ్యాంకింగ్ అవసరాలను తీర్చుతాయని వివరించారు. ఆర్థిక పర్యావరణ వ్యవస్థ మరింతగా అంతకంతకూ పెరగడానికి తమ సంస్థ ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. స్టార్టప్‌ల క్రియాశీల ఆర్థిక అవసరాలను సమగ్రంగా తీర్చడం ఈ బ్రాంచ్ ఉద్దేశ్యమని వెల్లడించారు. తదుపరి బిజినెస్ మీట్ జరిగింది. సిఎస్ఆర్ కార్యాచరణలో భాగంగా దినేష్ ఖారా కంటి ఇన్‌స్టిట్యూట్‌కు చెక్‌ను అందచేశారు.



సోమవారం మల్కాజ్‌గిరి పార్లమెంటరీ ప్రయాస్ యోజన మేధావుల సదస్సులో మాట్లాడుతున్న కేంద్ర బొగ్గు గనుల శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి

# ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా భారత్

## మోడీ హయాంలో టెక్నాలజీపరంగా మరింత అభివృద్ధి

### కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

**హైదరాబాద్ (బేగంపేట) జూన్ 5, ప్రభాతవార్త :** ప్రపంచ దేశాలలో భారత్ అగ్రగామిగా వెలుగొందుతుందని, ఆర్థికంగా, బద్రతా పరంగా భారత్ ఎంతో అభివృద్ధి చెందిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. సోమవారం మల్కాజ్ గిరి పార్లమెంటరీ ప్రయాస్ యోజన మేధావుల సదస్సు బాలంరాయి క్లాసిక్ గార్డెన్‌లో జరిగింది. ఈ సదస్సు కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె. రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. సికిందరాబాద్ మహంకాళీ జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో మరో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డితో పాటు వివిధ జిల్లాల అధ్యక్షులు ప్రముఖులు పాల్గొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ విజయ రామారావు, పన్నాల హరీష్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షురాలు భానుక నర్మద, మాజీ బోర్డు సభ్యుడు భానుక మల్లిఖార్జున్, బి. ఎన్. శ్రీనివాస్, వంశీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ కేంద్రం లోని ప్రధాని నరేంద్రమోదీ దేశాభివృద్ధికి చేస్తున్న కృషిని సుదీర్ఘంగా వివరించారు. కరోనా వైరస్ కష్ట కాలంలో విపత్తులను ప్రధాని నరేంద్రమోదీ ధీటుగా ఎదుర్కొని మన దేశంలోనే వ్యాక్సిన్ తయారు చేయించి లక్షలాది మంది ప్రాణాలను కాపాడారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసారు. తెలంగాణాలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి వ్యక్తి తలపైన ఒకలక్షా ఇరవై ఐదు వేల రూపాయల అప్పును పెట్టారని, దేశానికి ఉన్న అప్పులను మోడీ తీరుస్తుంటే తెలంగాణాలో కేసీఆర్ అప్పులు చేస్తున్నారని అన్నారు. కేసీఆర్‌కు గద్దెదిగే రోజులు దగ్గరపడ్డాయని అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ కుటుంబం కొడుకు, కూతురు, అల్లుడు బాగుపడి కోట్లు సంపాదించారని, తెలంగాణా ప్రజలకు మాత్రం ఎలాంటి మేలు జరగలేదని ఆయన ఆరోపించారు. అంతకు ముందు కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని కంటోన్మెంట్ వర్క్‌షాపు వద్ద నిర్మిస్తున్న వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ భవన నిర్మాణ పనులను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి పరిశీలించారు. ఈ సందర్భంగా పలు కాలనీల అసోసియేషన్లు, స్పోర్ట్స్ అసోసియేషన్‌లతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి వారు అందించిన వినతి పత్రాలను స్వీకరిస్తూ వారితో మాట్లాడారు. ఇందులో భాగంగా ఖేలో ఇండియా నిధుల నుండి కంటోన్మెంట్ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయిలో సింథటిక్ స్టేడియం ను నిర్మించి అందుబాటులోకి తీసుకు రావాలని, కంటోన్మెంట్ ప్రాంత స్పోర్ట్స్ అసోసియేషన్లు, వివిధ క్రీడలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు మాజీ అంతర్జాతీయ ఫుట్ భాల్ క్రీడాకారులు. తెలంగాణా రాష్ట్ర ఫుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు పాల్గొని అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారుడు విన్సన్ పాల్, ఫిజికల్ డైరక్టర్ సిఎం ఆర్ స్పోర్ట్స్ అకాడమీ స్పోర్ట్స్ డైరక్టర్ జాతీయ క్రీడాకారుడు సుధీర్ ల ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి వినతి పత్రాన్ని అందించారు.

సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఈ విషయాన్ని ఖేలో ఇండియా ప్రతినిధుల దృష్టికి తీసికెళ్లి స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని అన్నారు. ఆర్‌పీ, బీఎల్‌ఓల పరిస్థితి దారుణంగా ఉందని, అందుకే వారికి ఒకటే చెప్పా. కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించండి. మోదీ ప్రభుత్వంలో మీ జీవితాలు బాగుపడతాయని వారికి పిలుపునిచ్చారు. కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె. రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రం నుంచి రావలసిన నిధులు మంజూరు చేయించాలని, రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ పై సవతి ప్రేమను చూపెడుతుందని విమర్శించారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ అధికారి బీజేపీ నాయకులు ఆరెపల్లి పరుశురామ్, సుస్మిత, మోండా కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ అద్దంలో చూస్తూ కారు నడుపుతున్నారు!

## న్యూయార్క్‌లో ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ



**న్యూయార్క్, జూన్ 5:** తమ దేశంలోని భారతీయ జనతాపార్టీ, ఆర్ఎస్ఎస్‌లు ప్రధాని మోడీ భవిష్యత్తును పట్టించుకోలేకపోతున్నాయని, ప్రధానిమోడీ అద్దంలోచూసి కారును నడుపుతున్నారని, దీనివల్ల ఒకదానివెంట ఒక ప్రమాదంజరిగే ప్రమాదం ఉందని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. జావిట్స్ కేంద్రంలో ప్రవాసభారతీయ కాంగ్రెస్ నిర్వహించిన సమావేశంలో రాహుల్ మాట్లా డారు. శాన్‌ఫ్రాన్సిస్కో, వాషింగ్టన్ డిసిలతోపాటు న్యూయార్క్‌లో కూడా తన పర్యటనను రాహుల్ ముగించుకున్నారు. మాదేశంలో ఒక సమస్య ఉంది. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు మోడీ భవిష్యత్తుపై నిస్సత్తువతో ఉన్నాయి. వారిని ఏం అడిగినా వెనక్కి చూసుకుంటారు. అంటే గతంలోకి వెళతారే కానీ భవిష్యత్తుపై మాట్లాడరని రాహుల్ అన్నారు. బిజెపిని రైలు ప్రమాదం ఎందుకు జరిగిందని ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ నిర్వాకం వల్లే జరిగిందని చెపుతుందని, ఇలాంటివి 50 ఏళ్లనాడే జరిగాయని చెపుతుందని ఎద్దేవాచేసారు.

బిజెపిని పాఠ్యపుస్తకాలనుంచి పీరియాడిక్ టేబుల్‌ను ఎందుకు తొలగించారని ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లక్రితమే చేసిందని చెపుతారని ఏ ప్రశ్నవేసినా వారు వెంటనే గతంలోకి వెళ్లిపోతారని అన్నారు. ఏ ఒక్కరూ కూడా కారును అద్దంలోచూసి నడపలేరని అలాచేస్తే ఒకదానివెంట ఒకటి ప్రమాదాలు ఎదురవుతాయని, ప్రస్తుతం మోడీ అదే విధానంలో ఉన్నారని విమర్శిం చారు. బిజెపి నేతలు, మంత్రులు, చివరకు ప్రధాని మాటాలు చూసినా వారు ఎప్పుడూ భవిష్యత్తు గురించి మాట్లాడరని, ఎప్పుడూ గతంగురించే తవ్వుతుంటారని, గత చరిత్రకు కొందరిదే బాధ్యత అంటూ కాంగ్రెస్‌పై నిందలు వేయడం వారికి అలవాటని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ హయాంలో రైలు ప్రమాదం జరిగితే అది బ్రిటిష్ తప్పిదంవల్లనే జరిగిందని ఎప్పుడూ తమ పార్టీ విమర్శించ లేదని, ఏ కాంగ్రెస్ మంత్రి కూడా రాజీనామాకు వెనుకంజ వేయలేదని, అది నా నైతిక బాధ్యత అంటూ రాజీనామా చేసారని రాహుల్ గుర్తుచేసారు. భారత్‌లోజరుగుతున్న రాజకీయ పోరాటం రెండు సిద్ధాంతాల మధ్య జరుగుతోందని, ఒకవైపు మహాత్మాగాంధీ ఉంటే మరోవైపు నాథూరామ్ గాడ్సే ఉన్నారని పేర్కొన్నారు. ఇపడు భారత్‌లో ఒకవైపు మేముంటే మరోవైపు బిజెపి ఆర్ఎస్ఎస్‌లున్నాయని స్పష్టంగా చెప్పాలంటే ఒకవైపు గాంధీ, మరోవైపు గాడ్సేలున్నారరని కాంగ్రెస్ అధ్యక్షుడు పేర్కొన్నారు.

# పర్యావరణ రక్షణపైనే భారత్ ఫోకస్

## ప్రధాని నరేంద్రమోడీ



**న్యూఢిల్లీ, జూన్ 5:** పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ మార్పులకు అనుగుణంగా భారత్ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నదని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మోడీ మాట్లాడుతూ భవిష్యత్ దృష్టితో ముందస్తుప్రణాళికలను సమన్వయం చేసుకుంటూ వెళుతున్నట్లు చెప్పారు. భారత్ ఇప్పటికే తన 4జి, 5జి టెలికామ్ నెట్‌వర్క్‌లను విస్తరించామని, అదే క్రమంలో వాతావరణ సమతుల్యతను పరిరక్షించేందుకు అటవీ విస్తీర్ణాన్ని కూడా పెంచామని మోడీ అన్నారు. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేధం అంశంతోనే ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ ఉందన్నారు. గడచిన నాలుగైదు సంవత్సరాలనుంచి భారత్ పర్యావరణ పరిరక్షణకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తోందని చెప్పినమోడీ 2018లో కూడా తాము సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిలిపివేతకు రెండుస్థాయిల్లో కృషిచేసామని అన్నారు. ఒకవైపు ఈ ప్లాస్టిక్ వినియోగం నిషేధం విధించామని, మరోవైపు ప్లాస్టిక్ వ్యర్థాలను క్రమం తప్పకుండా శుద్ధిచేయాలని నిర్బంధ ఆదేశాలు అమలుచేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో మరే ఇతర దేశంలోను లేనివిధంగా భారత్ పర్యావరణ పరిరక్షణకు భారీ ఎత్తున కార్యాచరణ అమలుచేస్తోందని అన్నారు. అదేక్రమంలో నిరుపేదలకు సాయం అందిస్తున్నామని, మరోవైపు భవిష్యత్తు ఇంధన అవసరాలను కూడా భర్తీచేసుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. గడచిన తొమ్మిదేళ్లలో భారత్ స్వచ్ఛ హరిత ఇంధనంపైనే దృష్టిసారించిందని చెప్పారు.

# సోలార్ ప్యానళ్లపై 20 శాతం దిగుమతి సుంకం తగ్గింపు!

**జిఎస్టీ 12 శాతం నుండి 5 శాతానికి తగ్గే అవకాశం**

**త్వరలో సోలార్ పవర్ కంపెనీలకు ప్రోత్సాహం**

**విద్యుత్ డిమాండ్ అధిగమించే దిశగా కేంద్రం కీలక నిర్ణయాలు**

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** సోలార్ ప్యానెళ్లపై దిగుమతి సుంకాన్ని 20 శాతానికి తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. దేశంలో పునరుత్పాదక ఇంధనానికి డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో దేశీయ ఉత్పత్తిలో లోటును భర్తీ చేసేందుకు వివిధ చర్యలు చేపట్టింది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సోలార్ ప్యానళ్ల తయారీ సామర్థ్యం సంవత్సరానికి 32 గిగావాట్లుగా ఉంది. అయితే కార్పొరేట్ కార్యాలయాలు, పారిశ్రామిక యూనిట్లు, పెద్ద పెద్ద కర్మాగారాలు సోలార్ విద్యుత్‌పై దృష్టి పెట్టడంతో వాటికి అవసరమైన ప్యానళ్లకు డిమాండ్ పెరిగింది. దీంతో 2031-32 ఆర్థిక సంవత్సరం నాటికి 365 గిగావాట్ల స్థాపిత సౌర సామర్థ్యం లక్ష్యాలను సాధించేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా సోలర్ పరికరాలకు సంబంధించి దిగుమతి సుంకంలో తగ్గింపు చేపట్టినట్లయితే సంబంధిత కంపెనీలకు ప్రోత్సాహకరంగా ఉంటుందని భావిస్తోంది. ముఖ్యంగా సౌర ఫలకాలపై దిగుమతి సుంకాన్ని ప్రస్తుతం ఉన్న 40 శాతంలో సగానికి 20 శాతం మేర తగ్గించాలని కేంద్రం నిర్ణయించినట్లు సమాచారం. పునరుత్పాదక ఇంధనం కోసం పెరుగుతున్న డిమాండ్ మేరకు దేశీయ ఉత్పత్తిలో లోటును భర్తీ చేయడానికి పరికరాలపై వస్తు మరియు సేవల పన్నులను వెనక్కి తీసుకునే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు కేంద్ర పునరుత్పాదక, ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ విషయమై ఇప్పటికే ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులతో ఇంధన మంత్రిత్వ శాఖ అధికారులు చర్చలు కూడా జరిపారు. అదేవిధంగా సోలార్ ప్యానెళ్లపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ని 2021లో విధించిన 12 శాతాన్ని 5 శాతానికి తగ్గించాలని ఈ రెండు మంత్రిత్వ శాఖలు భారత గుడ్ అండ్ సర్వీసెస్ టాక్స్ కౌన్సిల్‌కు సిఫారసు చేయాలని నిర్ణయించింది. ఈ విధంగా దిగుమతి సుంకంలో మార్పు తీసుకురావాలని దాదాపు ఒక అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది. కాగా చైనా దిగుమతులను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం 2022 ఏప్రిల్ నెలలో 40 శాతం మేర సోలార్ ప్యానెల్ దిగుమతి సుంకంతో పాటు, సోలార్ సెల్‌లపై 25 శాతం పన్నును విధించింది. అయితే ఇప్పటికే వివిధ సోలార్ పవర్ కంపెనీలు సౌర విద్యుత్ సరఫరా కంట్రాక్టులను దక్కించుకున్నాయి. వీటికి సంబంధించిన ఒప్పందాలను పూర్తి చేయడానికి ప్రస్తుతం పరికరాల కొరతను ఎదుర్కొంటున్నాయి. వీటిని అధిక మించేందుకు సోలార్ ప్యానళ్ల దిగుమతులపై సుంకాన్ని తగ్గించినట్లయితే మరింత వెసులు బాటు ఉంటుందని కేంద్ర ఇంధన, పునరుత్పత్తి మంత్రిత్వ శాఖ భావిస్తోంది.



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా డిజిపి కార్యాలయంలో మొక్కలు నాటిన డిజిపి అంజనీకుమార్. చిత్రంలో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, ఎండి రాజీవ్‌రతన్ తదితరులు

# డిజిపి కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని డిజిపి కార్యాలయంలో సోమవారం నాడు మొక్కలు నాటే కార్యక్రమం జరిగి ంది, డిజిపి అంజనీ కుమార్, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, ఆ విభాగం ఎండి రాజీవ్ రతన్, శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ జైన్, ఐజి లు కమలాసన్ రెడ్డి, రమేష్, శివకుమార్ తదితరులు మొక్కలు నాటారు. పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా జన్మదినం కూడా ఇదే రోజు కావడంతో అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా సాగిన పోలీసుల ఫుట్ మార్చ్

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచిన సందర్భంగా జరుగుతున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీసు శాఖ చేబట్టిన సురక్ష ది నోత్సవం సోమవారం రాత్రి జరిగిన ఫుట్ మార్చ్‌తో ముగిసింది. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు సిటీ పోలీసు విభాగం సహా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల లో పోలీసులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం తెలిసిందే. ముగింపు ఉత్సవాల్లో భాగంగా సిటీ పోలీసులు నగరంలోని బంజారా హిల్స్‌లో గల కమాండ్ కంట్రోల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు మీదుగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి నుంచి రోడ్ నంబర్ 2 దాటి తిరిగి కమాండ్ కంట్రోల్ వరకు ఫుట్ మార్చ్ నిర్వహించారు. మొ త్తం పది కిలోమీటర్ల దూరం వరకు సాగిన ఈ ఫుట్ మార్చ్‌ను హోం మంత్రి మహమూద్ అలీ ప్రారంభించారు. ఆయనతో పాటు మత్స్య, పశుసంవర్ధక శాఖల మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి, డిజిపి అంజనీ కుమార్, సిటీ కొత్వాల్ ఆనంద్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్, సినీ నటుడు అడవి శేష్, గా యకుడు రాహుల్ సిప్లిగంజ్ తదితరులు ఇందులో పాల్గొన్నారు. ఈ ఫుట్ మార్చ్‌లో వందల సంఖ్యలో పోలీసులు పాల్గొనడం విశేషం. రాత్రి పది గంటలకు మొదలైన ఫుట్ మార్చ్ అర్ధరాత్రి ఒంటి గంటకు ముగిసింది. ఫుట్ మార్చ్‌కు ఆయా ప్రాంతాల ప్రజలు పోలీసులను నీరాజనం సమర్పించి జేజేలు పలికారు.



సిటీ పోలీసుల ఫుట్ మార్చ్‌లో పాల్గొన్న మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాసయాదవ్, డిజిపి అంజనీకుమార్, కొత్వాల్ ఆనంద్ తదితరులు



విద్యుత్ ఉత్సవాలను ప్రారంభిస్తున్న జగదీశ్‌రెడ్డి, ప్రభాకర్‌రావు, రఘుమారెడ్డి, గోపాలరావు తదితరులు

# అంగరంగ వైభవంగా విద్యుత్ ఉత్సవాలు

## ప్రారంభించిన మంత్రి జగదీశ్‌రెడ్డి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జూన్ 5, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మూడు వారాల దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో విద్యుత్ ప్రగతి పేరున విద్యుత్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, విశిష్ట అతిథులుగా టిఎస్ ట్రాన్స్‌కో సీఎండి ప్రభాకర్‌రావు, టిఎస్ ఎస్‌పిడిఎల్ సిఎండి రఘుమారెడ్డి, టిఎస్ ఎస్‌పిడిసిఎల్ సిఎండి డి. గోపాలరావు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, జెన్‌కో చీఫ్ ఇంజనీర్ సురేష్, ఇతర సిఎండిలు, డైరెక్టర్లు, ఇంజనీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించి, జ్యోతిప్రకాసనంచేసి విద్యుత్ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగిస్తూ గత తొమ్మిదేళ్లల్లో రాష్ట్ర విద్యుత్ రంగ అభివృద్ధిని సవవిరంగా విశదీకరించారు. సభకుముందు జరిగిన జరిగిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఉర్రూతలూగించి మంత్రముగ్ధులను చేశాయి.

తెలంగాణ ప్రభుత్వం
పోలీస్ శాఖ
అడిషనల్ డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయం TSSP బెటాలియన్స్, శౌర్యభవన్ రోడ్ నం.10-సి జూబ్లీహిల్స్, హైదరాబాద్
RC.నం. B2/927/2022-23 టెండరు ప్రకటన తేది: .06.2023
ఒక సంవత్సర కాలానికి పేరెన్నికగన్న ఉత్పత్తిదారులు/టోకు వ్యాపారులు/రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ ఆధీకృత డీలర్లు, అధికారయుత డీలర్ల నుండి రేట్ కాంట్రాక్ట్ కొరకు దుస్తులు మరియు యూనిఫాం వస్తువులు సరఫరా నిమిత్తం టెండర్లు 27.06.2023న మ.3.00గం. నుండి ముందుగా టెండర్లు కోరబడుతున్నవి. తదుపరి సవివర ప్రకటనలు మరియు పైన పేర్కొన్న టెండర్ ఐటమ్‌లు/నిర్దిష్టతలు https;//tender.telangana.gov.in పై అందుబాటులో ఉన్నాయి. తదుపరి ఏ సమాచారానికైనా దయచేసి 8712657231/8712657232 మొబైల్ నం.లను సంప్రదించండి.
సం/-. అడిషనల్ డైరక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ TSSP బెటాలియన్స్, హైదరాబాద్.
DIPR.No.2748-PP/CL/Advt/1/2023-24 తేది: 05.06.2023

# కృష్ణానదిలో ఈతకు వెళ్లి నలుగురు చిన్నారులు మృత్యువాత

**మృతులంతా అన్నదమ్ములకు చెందిన పిల్లలే**

**ఇటిక్యాల, జూన్ 5 ప్రభాతవార్త :** మండల పరిధిలో గల కొదండపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని మానవపాడు మండలం పల్లెపాడు మంగేపేట శివారులో కృష్ణానదిలో ఈతకు వెళ్లిన నలుగురు చిన్నారులు ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలు మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. మృతులలో ఇస్మాయిల్‌కు చెందిన ఇద్దరు మగపిల్లలు, ఇబ్రహీంకు చెందిన ఇద్దరు ఆడప్లిలలు ఉన్నారు. మృతులలో ఆఫ్రిన్ (17), రిహాన్ (15), సమీర్ (8), నౌహిన్ (7) నలుగురు చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళితే ఇటిక్యాల మండలం వల్లూరు గ్రామానికి చెందిన మైనార్టీ కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ముల కుటుంబాల పిల్లలు శుభకార్యం నిమిత్తం రెండు రోజుల క్రితం మానవపాడు మండలం బోరవెల్లి గ్రామానికి బంధువుల ఇంటికి వెళ్లారు. సోమవారం ఆటోలో సమీపంలో ఉన్న పల్లెపాడు శివారులో ఉన్న కృష్ణానది చూసేందుకు వెళ్లారు. సరదాకోసం నదిలో ఈతకు వెళ్లిన చిన్నారులు బురదలో ఇరుక్కొని మృత్యువాత పడ్డారు. మృతి చెందిన విషయం కుటుంబ సభ్యులకు, బంధువులకు, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న గ్రామ సమీపంలోని గ్రామస్తులు కోదండపురం పోలీసులు నదిలో ఇరుక్కున్న చిన్నారుల మృతదేహాలను బయటకు తీసేందుకు ఎంతో శ్రమించారు. చనిపోయిన చిన్నారుల మృతదేహాలను ఒడ్డుకు చేర్చడంతో ఆ మృతదేహాలను చూసి తల్లిదండ్రులు, బంధువులు అక్కడికి సహాయం చేసేందుకు వచ్చిన వారు సైతం కన్నీరు మున్నీరయ్యారు. ఇద్దరు అన్నదమ్ములకు చెందిన ఇద్దరు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు ఒకే మైనార్టీ కుటుంబానికి చెందిన వారు చిన్నారులు మృతి చెందడంతో సొంతూరు వల్లూరు గ్రామం, బోరవెల్లి గ్రామాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. మృతి చెందిన చిన్నారుల తల్లిదండ్రులు ఉపాధి నిమిత్తం కర్నూలులో ఉంటూ చుట్టుపక్కల ప్రాంతంలో చిరు వ్యాపారం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. కృష్ణానదిని చూసేందుకు పదిమందికి పైగా ఆటోలో వెళ్లినట్లు తెలుస్తోంది. ఈతకు వెళ్లిన నలుగురు చిన్నారులు ఒకే కుటుంబానికి చెందినవారు చనిపోవడంతో సమాచారం తెలుసుకున్న అలంపూర్ బీఎస్పీ పార్టీ నాయకులు సంఘటన స్థలం. ఆసుపత్రికి వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించారు. మైనార్టీ కుటుంబానికి చెందినవారు నిరుపేద కుటుంబాలు కావడంతో వల్లూరు గ్రామానికి చెందిన అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం ఎన్నిక కావడంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

వార్త

అవినీతి అనేది ఊబి వంటిది
అంటుకుంటే వదలదు.

- ఛార్లెస్ కాలెబ్ కాల్టన్

# ఈ పాపం ఎవరిది?

దేశ రైల్వేల చరిత్రలో మూడో అతిపెద్ద ప్రమాదం జరిగింది. వందలాది మంది క్షతగాత్రులయ్యారు. 280 మంది వరకూ చనిపోయిన ఈ సంఘటనకు ప్రధాన బాధ్యులు ఎవరన్నది ఇప్పటికీ నిర్ధారించలేకపోతున్నారు. సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక లోపాలని కొందరు, ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలో వచ్చిన మార్పులని మరికొందరు, లూప్‌లైన్ లోకి ప్రవేశించడంవల్లనే ఈ ఘోర ప్రమాదం జరిగిందని ఇంకొందరు ఇలా రకరకాలుగా చెపుతూ పోతున్న ఈ ప్రమాదంలో ఇప్పటికీ క్షతగాత్రులు ఆసుపత్రుల్లో కదల్లేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. వారి కుటుంబీకుల కోసం ఆర్తిగా ఎదురుచూస్తున్నారు. నైతిక బాధ్యత ఎవరు వహించినా హరించిన ప్రాణాలు తిరిగి తీసుకు రాలేరు. అసలు లూప్‌లైన్‌లోకి శరవేగంతో వెళుతున్న కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఎలా వెళ్లింది? ఈ ఎక్స్‌ప్రెస్ రైలుకోసం మార్గం సుగమమంచేసి ఉంచిన ట్రాక్‌పైకి రాకుండా నేరుగా లూప్‌లైన్‌లోకి వెళ్లి ఢీకొనడం వల్లనే ఈ ఘోరప్రమాదం జరిగింది. ప్రమాద వేగానికి ఎగిరి పడిన బోగీలు మరో ట్రాక్‌పైకి పడటంతో అటువైపుగా వస్తున్న యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌సైతం ఈ బోగీలను ఢీకొనడంతో మరికొన్ని బోగీలు దెబ్బతిన్నాయి. మొత్తంగా 21 బోగీలు ఈప్రమాదంలో తీవ్ర నష్టానికి గురయ్యాయి. కవచ్ వ్యవస్థ ఉన్నా ఈ ప్రమాదం నిలిపే స్థాయి ఉండేది కాదని నిపుణులుసైతం చెపుతున్నారు. ఈ ప్రమాదానికి మూల కారణంగా చెపుతున్న ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలో మార్పులుచేయడం వల్లనే ఈ దుర్ఘటన సంభవించిందని సాక్షాత్తూ కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు. వాస్తవానికి మూడునెలల క్రితమే ఈ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ వైఫల్యాలను సంబంధిత అధికారులు గుర్తించారు. గతంలో కూడా సంపర్క్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్‌కు ఈ వ్యవస్థకారణంగానే తృటిలో ప్రమాదం తప్పింది. అప్ మెయిన్‌లైన్‌లో వెళ్లేందుకు రైలుకు అనుమతి లభించింది. కొద్దిదూరం వెళ్లాక డౌన్‌మెయిన్‌లైన్‌లో వెళ్లేలా ఇంటర్‌లాకింగ్ ఉన్నట్లు గుర్తించారు. గుర్తించిన లోకోపైలట్ అప్రమత్తం అయ్యారు. రైలును వెంటనే నిలిపివేసారు. ఈ వ్యవస్థ చూపించిన సంకేతాల ఆధారంగా వెళితే ఘోరప్రమాదం జరిగేదే. సిగ్నలింగ్ వ్యవస్థలో లోపాలున్నాయని ఈ వ్యవస్థ స్పష్టంగా తెలియజేస్తోంది. తక్షణం దిద్దుబాటు చర్యలు చేపట్టాలని నైరుతి రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్ ఉన్నతాధికారులకు సవివరమైన లేఖరాసినా వాటిని సవరించే చర్యలు ఇప్పటికీ చేపట్టలేదు. అందువల్లనే ఈ వ్యవస్థ సాంకేతిక లోపాలతో మూడురైళ్లు ఢీకొని అపార ప్రాణనష్టం జరిగింది. పైగా ఈ ప్రమాదంలో ఎక్కువమంది విగతజీవులుగా మారింది వలసజీవులే. కోల్‌కత్తానుంచి బెంగళూరు,మద్రాసులకు దినసరికూలీలు, ఇతరత్రా తమకు అనువైన రంగాల్లో పనిచేసేందుకు ఎక్కువ జనరల్‌బోగీల్లోనే ప్రయాణిస్తారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎక్కువమంది వీరే గాయపడ్డారు. అత్యధిక సంఖ్యలో మృతులు కూడా ఉన్నారు. వీరిలో ఎక్కువమంది బీహార్, పశ్చిమబెంగాల్, ఒడిశాలనుంచి చెన్నైకి వెళ్లేవారు కొందరైతే ఈప్రాంతాల నుంచి స్వస్థలం బెంగాల్‌కు వచ్చేవారు మరికొందరున్నారు. వీరి కుటుంబాల్లో ఇపుడు ఉపాధి కరువయింది. కుటుంబ పెద్దకు వైకల్యం వచ్చిపడటంతో ఆ కుటుంబాలకు ఇపుడు దిక్కుతోచడంలేదు. ఇక మానవ తప్పిదమా? సాంకేతిక లోపమా? కుట్రకోణం దాగి ఉందా? ఉద్దేశ్యపూర్వకంగా ఎందుకు చేయాల్సి వచ్చింది. అపార ప్రాణనష్టం జరగాలని ముందే కుట్రకు పథకం వేసారా? అన్న అంశాలపై ఇపుడు దర్యాప్తు చేయాల్సి ఉంది. ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలో మార్పులు అప్పటికప్పుడు ఎందుకు చేయాల్సి వచ్చిందన్నదే ఇపుడు అందరిలోను వస్తున్న అనుమానాలు? ఈప్రశ్నలన్నింటికీ రైల్వే బోర్డు లేదా రైల్వే మంత్రి వద్ద స్పష్టమైన సమాధానాలు లేవు. దర్యాప్తుసంస్థ ఇచ్చే నివేదికతోనే ఈప్రమాదంపై ఒక స్పష్టతకు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా ప్రమాదం జరిగిన మార్గంలో యాంటి కొలిజన్ వ్యవస్థ కవచ్‌ను అందుబాటులోకి తీసుకురాలేదు. అటు సిబిఐ దర్యాప్తుతోపాటు ఒడిశా పోలీసులుసైతం ఈ బహనాగస్టేషన్ ప్రమాదంపై కేసులునమోదుచేసారు. నిర్లక్ష్యంతోప్రాణాలకు హాని కలిగించారని, అనేకమంది మరణాలు, వందలాది మంది తీవ్రగాయాల పాలయ్యేందుకు కారకులయ్యారని కేసులు నమోదుచేసారు. అయితే ఈకేసులు ఎవరిపై నమోదయినట్లు? కోరమాండల్ రైలును నడిపిన లోకోపైలట్ ఆసుపత్రిలోనే చనిపోయాడు. అసిస్టెంట్ పైలట్ ఐసియులో ఇప్పటికీ ఆందోళనకర పరిస్థితులో కొన సాగుతున్నాడు. ఇక సిగ్నల్ వ్యవస్థల ఇన్‌ఛార్జిపైనా, లేక ఆ స్టేషన్ మేనేజర్‌పైనా ఎవరిపై ఈ కేసులు నమోదు చేసారన్నది స్పష్టత లేదు. కొత్త టెక్నాలజీపై పూర్తి అవగాహనకు రాలేకపోవడం, ట్రాక్స్ నిర్వహణ, అపరిమిత వేగంతో వచ్చే రైళ్లకు అనుగుణంగా ట్రాక్‌ల ఆధునీకరణ వంటివి లేకపోవడం కూడా ఈ ప్రమాదాలకు కారణాలవుతున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా 275 మంది విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. వందలాది మంది ఇప్పటికీ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో క్షతగాత్రులుగా పడి ఉన్నారు. ఆసుపత్రుల్లో గుట్టలు గుట్టలుగా మృతదేహాలు గుర్తుపట్టేందుకు వీలులేని స్థితిలో పడి ఉన్నాయి. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రైల్వే అధికారులు తీసుకునే జాగ్రత్తలే ఇపుడు భవిష్యత్తు భద్రతకు దిక్సూచిగా నిలుస్తాయి. నిష్పాక్షిక దర్యాప్తుతో మూలకారణాలను వెలికితీసి వాటిని నివారించే దిశగా రైల్వేలు దృష్టిసారించకపోతే భవిష్యత్తులో మరిన్ని విపరీతాలు సంభవించే ప్రమాదం లేకపోలేదు. రాజకీయాలను పక్కనపెట్టి ముందున్న తక్షణ కర్తవ్యాన్ని ఏకైక లక్ష్యంగా పాలకులు చేపట్టకపోతే రైల్వేల్లో ప్రయాణం అంటేనే భయపడిపోయే రోజులు మనం చూడాల్సి వస్తుందని భావించవచ్చు.

# చదువుల్లో నాణ్యత ప్రభుత్వాల బాధ్యత!

**ఏ విషయాన్ని అవగాహన చేసుకో వాలన్నా భాషపై పట్టురావాలి. భాషాపరమైన వెనుకబాటు ఉంటే ఇతర సబ్జెక్టుల్లో రాణించలేరు. ఈ సమస్య పరిష్కరించబడాలన్నా పాఠశాల విద్య బాగుపడాలన్నా క్షేత్రస్థాయిలో ఇన్నాళ్ల నిర్లక్ష్యం వీడి ప్రభుత్వాలు టైం బాండ్ ప్రోగ్రాంతో బడులను సకల సౌకర్యాలతో ఎలాంటి ఖాళీలు, సమస్యలు లేనివిధంగా సర్వహంగులతో తయారు చేయాల్సి ఉంది. ప్రభుత్వబడంటే? సమాజ ఆస్తి. అది విలువలు, సమానత్వం, నైతికత పరిపూర్ణమైన వ్యక్తిత్వంగల పౌరులను తయారు చేసే కేంద్ర బిందువు. జీవితాన్ని నిలబెట్టే నాణ్యమైన విద్య పొందడం బాలబాలికల ప్రాథమిక హక్కు. విద్యావ్యాపారాన్ని ఆపి కామన్ స్కూల్ విధానంలో అందరికీ ఉచిత నాణ్యమైన విద్యను అందించాలి.**




మెకిరి దామోదర్

ఏ దేశాన్నైనా నాశనం చేయాలంటే ఆయుధాలు, బయో వెపన్ల ప్రయోగించనవసరం లేదు. ప్రజలకు నాణ్యమైన విద్యనుదూరం చేసి, వారిచ్చే అసమర్థ నాయకులను అధికార పీఠంపై కూర్చోబెట్టాలా చేస్తే చాలు దానికదే సర్వనాశనమైపోతుంది అంటున్నారు నిపుణులు. దీన్ని బట్టి విద్యావ్యవస్థ ప్రాధాన్యత ఎంతో ఉందని తెలుస్తోంది. జ్ఞానానికి జన్మనిస్తుంది. జాతిభవితను నిర్మిస్తుంది. సరైన నిర్ణయాలకు, సామాజిక విలువలకు ప్రాణం పోస్తుంది. అజ్ఞానాన్ని నిర్మూలించే అత్యంత ప్రాముఖ్యత గల బడులు అనతికాలంలోనే పునఃప్రారంభం కాబోతున్నవేళ బడుల సర్వహంగులతో సిద్ధంగా ఉన్నాయా? సకల సమస్యలతో కూనరిల్లుతున్నాయా, ఉచిత, నాణ్యమైన చదువులు అందుకోబోతున్న తరుణంలో ప్రభుత్వ విధానాలు, బాధ్యతలను పరిశీలిద్దాం. ఉపాధ్యాయులు చదువులు చెప్పగలరు కానీ పాలకుల స్వభావాన్ని, విధానాలను మార్చలేరు. ప్రపంచంలోనే అతిపెద్ద పాఠశాల విద్యావ్యవస్థ మన దేశంలోనే ఉంది. దేశవ్యాప్తంగా సుమారు 15 లక్షల పాఠశాలలున్నాయి. వీటిలో 25 కోట్ల మందికి పైగా విద్యార్థులకు 85 లక్షల మంది ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. మైనం ముద్ద లాంటి చిన్నారులను భావిభారత నిర్మాతలుగా మలచడంలో సర్వహంగులున్న పాఠశాలలు, గురువుల పాత్ర కీలకం. ఆహ్లాదకరమైన తరగతి గదిలో వృత్తి నిబద్ధత గల ఉపాధ్యాయుల బోధనలను అందిపుచ్చుకున్న జ్ఞానమే విద్యార్థుల భవిష్యత్తుకు చుక్కానిగా నిలుస్తుంది. వీరి ప్రతిభాపాటవాలే రేపటి దేశ అభివృద్ధికి దోహద పడుతుంది. కానీ పాలకులకు విద్యావ్యవస్థ మీద ఉన్న ఉదాసీన విధానాలకు తోడుగా, కొవిడ్ మహమ్మారి మరణ విజృంభణతో పాఠశాలలు దీర్ఘకాలం మూతబడినాయి. ఆ తర్వాత ఆన్‌లైన్ చదువుల పుణ్యాన చదువుల్లో అభ్యసన సామర్థ్యాలు, విద్యాప్రమాణాలు పాతాళానికి దిగజారిపోతున్నాయి. బడిగడప తొక్కకుండానే నేరుగా ఆ కాలంలోని విద్యార్థులు వయసు ఆధారం చేసుకొని మూడోతరగతిలోకి చేర్చుకోవలసి వచ్చింది. అలా ప్రాథమిక,ఉన్నత పాఠశాలలో భాష, గణిత తదితర విషయాల్లో విద్యార్థుల్లో కనీస అభ్యాసన స్థాయిలైన పఠనం,లేఖనం, నైపుణ్యాలు ఘోరంగా తగ్గిపోయిన చేదు వాస్తవాలను అనేక నివేదికలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ సంక్షోభం ప్రైవేట్, ప్రభుత్వం అనే తేడా లేకుండా అందరిని కుదిపేసి దెబ్బతీసినది. ఆ తర్వాత ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల కోసం వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ట్యూషన్లు పెట్టించడం వల్ల అభ్యసన మెరుగైనట్లు తెలుస్తుంది. కానీ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల్లో అత్యధికులు రెక్కాడితే కానీ డొక్కాడని పేద, బడుగు, మధ్యతరగతికి చెందిన పిల్లలు చదువుతున్నారు. వారి తల్లిదండ్రులు వారి బతుకు తెరువు, జీవనోపాధిపై పెట్టినంత శ్రద్ధ వారి పిల్లల చదువులపై పెట్టలేదు. ట్యూషన్లు లాంటివి సమకూర్చలేకపోయారు. వారి ఆర్థికపరిస్థితులు వారికి సహకరించవు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రాథమిక విద్యలో నాణ్యతలేమి వీరికి శాపంగా మారింది. వీరు విజ్ఞాన పోటీ ప్రపంచంలో తట్టుకోలేకపోతున్నారు. దీనిమూలంగా వీరి తల్లిదండ్రులతోపాటు ఈతరం పిల్లలను కూడా విజ్ఞాన,ఆర్థిక, సామాజిక అసమానతలు వెంటాడబోతున్నాయి. ఇది ముమ్మాటికి దేశాభివృద్ధికి రేపటి తరానికి గొడ్డలిపెట్టుగా మారనుంది. ఈ ఉపద్రవాన్ని గుర్తించిన పాలకులు పలు నివేదికల, సూచనల మేరకు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి మూలమైన ప్రాథమిక తరగతుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం గత విద్యాసంవత్సరం నుండి ఫౌండేషన్ లిటరసీన్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) పేరిట అన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక కార్యక్రమాన్నిఅమలు చేస్తుంది. తెలంగాణలో తొలిమెట్టు పేరుతో 2022 ఆగస్టు 15న




దీనికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించే ముందే అభ్యసన సామర్థ్యాలు ఎలా ఉన్నాయో? దేశవ్యాప్తంగా మౌఖిక, రాతపూర్వకంగా మొత్తం 20 మాతృభాషలు, గణితంలో మూడో తరగతి విద్యార్థుల ప్రగతిని జాతీయవిద్యాపరిశోధన శిక్షణమండలి (ఎన్సీఈఆర్టీ) పరిశీలించారు.దేశంలోని 10వేల ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో 3వ తరగతి చదువుతున్న 86వేల విద్యార్థుల అధ్యయన పరిశీలన నివేదిక ఇది.ప్రపంచ స్థాయి ప్రమాణాల ప్రకారం నిమిషంలో 8 పదాలలోపు మాత్రమే చదవగలిగిన వారిలో కనీస ప్రాథమిక పరిజ్ఞానం లేదని అర్థం.9-26 మధ్యపదాలను తప్పుల్లేకుండా చదివితే, ప్రపంచకనీస ప్రమాణాలను పాక్షికంగా అందుకున్నట్లు. 27-50 పదాలు చదవగలిగితే ప్రపంచ కనీస సామర్థ్యాలు కలిగి ఉన్నారని లెక్క.రెండు తెలుగు రాష్ట్రాల్లో పాఠశాల విద్యార్థులపై ఎన్సీఈఆర్టీ పరిశీలనా నివేదికల మేరకు సగటున 52 శాతం మంది విద్యార్థులలో కనీస అభ్యసన సామర్థ్యాలు లేవని స్పష్టమైనది. అబ్బాయిల కంటే అమ్మాయిలు చాలా వరకు మెరుగ్గా ఉన్నారు. మూడో తరగతిలో మాతృభాషను చదవలేకపోతున్నారు. 19శాతం మంది ఒక్క తెలుగు పదం కూడా చదవలేకపోవడం ఆందోళన కలిగిస్తుంది. మన రాష్ట్రప్రభుత్వం పాఠశాల విద్యలో ఒక్కొక్క విద్యార్థిపై చేసే సగటు ఖర్చు అరవై వేలు దాటుతుంది అని చెప్తుంది.విద్యాప్రమాణాలు మాత్రం వెనుకబాటులో నాసిరకంగా ఉంటుందనే ప్రభుత్వాల వాదనలు ఇలా ఉంటే? వాస్తవ పరిస్థితులను పరిశీలిద్దాం. పాఠశాల విద్యాబడ్జెట్ పెరుగుతున్నా అందులో సుమారు 90 శాతం నిధులు జీతభత్యాలకు పోను, మిగిలిన 10 శాతం ఇతర సదుపాయాలకు వెచ్చిస్తున్నట్లు తెలుస్తుంది.పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం ఉద్దేశించిన 'మన ఊరు, మనబడి' ' మనబస్తీ, మనబడి' పనుల్లో కూడా వేగం పుంజుకోవడం లేదు.ఇప్పటికీ 85శాతం బడుల్లోకంప్యూటర్లు లేవు.ఉపాధ్యాయుల కొరత ఉన్నా నియామకాలు చేపట్టడం లేదు. 6వేలకుపైగా బడుల్లో ఒక్క ఉపాధ్యాయుడే ఐదు తరగతులు బోధించాల్సి వస్తుంది.బడి పారిశుధ్యం నిర్వహణ కోసం స్కావెంజర్లు లేరు. వాచ్మన్లు లేరు. పాఠ్యపుస్తకాలు, దుస్తులు సకాలంలో అందడం లేదు. గత అనుభవాలు, వివిధ రకాల ఖాళీలతో పాఠశాలల పర్యవేక్షణ పడకేసింది. 602 మండలాల్లో కేవలం 17 చోట్ల మాత్రమే రెగ్యులర్ ఎంఈఓలు ఉన్నారు. పిజిహెచ్‌ఎమ్‌లకు ఒక్కొక్కరికి నాలుగు, ఐదు మండలాలచొప్పున అదనపు బాధ్యతలు ఇవ్వడంతో అటు ఉన్నతపాఠశాల, ఇటు ప్రాథమిక పాఠశాలలో పర్యవేక్షణ కుంటుపడుతుంది. ప్రాంతీయ విద్యాధికారులు, జిల్లా విద్యాధికారులు, జిల్లా ఉప విద్యాధికారుల పోస్టులు ఇలా విద్యావ్యవస్థ మొత్తం ఖాళీలతో కూనరిల్లుతూ, పర్యవేక్షణలోపాలతో ప్రమాణాలు పడిపోతున్నట్లు అసర్ సర్వే 2022 చెప్తుంది. అంతేకాదు గతంకంటే గణనీయంగా పడిపోయినట్లు తెలిపింది. ఇలా ప్రభుత్వం లోపాలను కప్పిపుచ్చుకుంటూ సమస్యల పరిష్కారం చేయకుండా ఉపాధ్యాయులను సమాజంలో తక్కువ చేయడం భావ్యమా!ప్రభుత్వ బడిని ప్రయోగశాలగా మార్చినారు.ఇవిప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు పిల్లలు వెళ్లడానికి తోడ్పాటు కావా! అది మీకు తెలియదా! కరోనా మహమ్మారి మరణ మృదంగం వెరిసి విద్యార్థుల్లో మాతృభాష, గణితం మిగతా విషయాలలో కనీస సామర్థ్యాల వెనుకబాటుతనంతో విద్యార్థులు కాలం వెల్లదీస్తున్నారు. మరోవైపు భాషా పరిజ్ఞానంలో బలమైన పునాదుల కోసం ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక గ్రంథాలయాల ఏర్పాటు కోసం అమెరికాకు చెందిన జాన్‌ఉడ్ సంస్థ మనదేశంలో 17రాష్ట్రాల్లో పనిచేస్తుండగా వాటిలో తెలంగాణ ఒకటి.ఇక్కడ ఎనిమిది వందల పాఠశాలలో ఈ తరహా గ్రంథాలయాలు ఇప్పటికే ఉండగా, ప్రభుత్వంతో కలిసి మరో 2,400 పాఠశాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయబోతుంది. వీటి ద్వారా సుమారు 1.8 లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి ఐదవ తరగతి విద్యార్థులకు మాతృభాష లేదా ప్రాంతీయ భాషల్లో చదవడం, రాయడం భాషా ప్రయోజనాలు చేకూర్చడం, జ్ఞాపకశక్తిని పెంచడం వంటి అంశాలపై రీడ్ టు రూమ్ దృష్టి పెడుతుంది. ఆకర్షణీయ పుస్తకాలు ఆకట్టుకునే కథలు ఉండేలా చూస్తున్నారు. ప్రాథమిక స్థాయిలో ఈ ప్రత్యేక గ్రంథాలయాల ద్వారా 2025 నాటికి 5వ తరగతిలోపు విద్యార్థులందరిలో భాషా నైపుణ్యాలను నేర్పడం లక్ష్యంగా రీడ్ టురూమ్ గ్రంథాలయాలు పనిచేయబోతున్నాయని తెలియచేస్తున్నారు. ఏ విషయాన్ని అవగాహన చేసుకోవాలన్నా భాషపై పట్టురావాలి. భాషాపరమైన వెనుకబాటు ఉంటే ఇతర సబ్జెక్టుల్లో రాణించలేరు. ఈ సమస్య పరిష్కరించబడాలన్నా పాఠశాల విద్య బాగుపడాలన్నా క్షేత్రస్థాయిలో ఇన్నాళ్ల నిర్లక్ష్యం వీడి ప్రభుత్వాలు టైం బాండ్ ప్రోగ్రాంతో బడులను సకల సౌకర్యాలతో ఎలాంటి ఖాళీలు, సమస్యలు లేనివిధంగా సర్వహంగులతో తయారు చేయాల్సి ఉంది. ప్రభుత్వబడంటే? సమాజ ఆస్తి. అది విలువలు, సమానత్వం, నైతికత పరిపూర్ణమైన వ్యక్తిత్వం గల పౌరులను తయారు చేసే కేంద్ర బిందువు. జీవితాన్ని నిలబెట్టే నాణ్యమైన విద్య పొందడం బాలబాలికల ప్రాథమిక హక్కు. విద్యావ్యాపారాన్ని ఆపి కామన్ స్కూల్ విధానంలో అందరికీ ఉచిత నాణ్యమైన విద్యను అందించాలి. ●

గొప్పగొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.



సిసిరో

వేడిగా ఉన్నప్పుడే ఇనుమును వంచాలి. విశ్రాంతిగా దానికి మెరుగులు దిద్దుకోవచ్చు.




జాన్ డ్రైడెన్

# రష్యాతో శాంతి సమావేశం జరిగేనా?

కనుమ ఎల్లారెడ్డి

యుద్ధంతో అలసిపోయి రెండు దేశాలు ఇప్పుడు శాంతి సమావేశం కోసం ఎదురుచూస్తున్నాయి. ఈ విషయంలో రష్యా కంటె ఉక్రెయిన్ ముందు వరుసలో ఉంది. మొన్నటికీ మొన్న రష్యా భీకర దాడులతో దద్దరిల్లిన ఉక్రయిన్ చిగురుటాకులా వణికిపోయింది. ఉక్రెయిన్ మునుపెన్నడూ లేని భారీ నష్టాన్ని మూటగట్టుకుంది. ఉక్రెయిన్ ఓ మరుభూమిని తలపిస్తోంది. పాపం జెలెన్‌స్కీకి ఏమి తోచడం లేదు. అమెరికా అందించిన సహాయంతో రష్యాపై దాడిచేసినా భారీ నష్టం ఉక్రెయిన్‌కే సంభవించింది. ఇప్పుడు ఎటూ తేల్చుకోలేని స్థితిలో జెలెన్‌స్కీ ఉన్నాడు. యుద్ధంలో రష్యా కంటే ఉక్రెయిన్ ఎక్కువగా నష్టపోయింది. యుద్ధం జులై నెల నాటికి ముగిసిపోవాలని జెలెన్‌స్కీ భావిస్తున్నాడు. 'నాటో'లో సభ్యత్వంపై, యూరోపియన్ యూనియన్‌లో ఉక్రెయిన్ చేరికపై ఓ స్పష్టమైన ప్రకటన వస్తుందని జెలెన్‌స్కీ భావిస్తున్నాడు. అయితే ఇది అంత సులభమైనది కాదని విశ్లేషకుల అభిప్రాయం. దీన్నిబట్టి చూస్తే జెలెన్‌స్కీ వెనక్కి తగ్గినట్లుగా తెలుస్తోంది. జులై మాసంలో మల్దవాలో జరిగే నాటో సమావేశంలో మాకు ఓ ఉపయుక్తమైన నిర్ణయం వస్తుందని వెల్లడించాడు. ఎటుతిరిగి రష్యాతో యుద్ధం ముగించడానికే మొగ్గు చూపుతున్నాడు. ఈ దిశలో రష్యాతో శాంతిసమావేశం కోసం తాను సిద్ధమని ప్రకటించాడు. ఉక్రెయిన్ నాటోలో చేరకుండా ఎప్పటిలా రష్యాతోనే ఉండాలి. లేదా స్వతంత్రంగా ఉంటూ రష్యాకు అనుకూలంగా ఉండాలి. అప్పుడే శాంతి సమావేశం అని రష్యా భావిస్తుంది. కానీ ఈ శాంతి సమావేశంలో ఇరునేతలు తమతమ వైఖరి ప్రకటిస్తారా అనేది ప్రశ్న. మేము



ముందు నుంచి చెప్పేది ఉక్రెయిన్ నాటోలో సభ్యత్వం ఉండకూడదనే విషయాన్ని రష్యా గట్టిగా ప్రస్తావించవచ్చు. మరి ఏమి ఆశించి జెలెన్‌స్కీ శాంతి సమావేశం అంటున్నాడు అర్థం కాని విషయం. ఒకవేళ రష్యా శాంతి సమావేశం ప్రతిపాదన తీసుకువస్తే ఉక్రెయిన్ నాటోలో చేరడానికి ఏమాత్రం ఇష్టపడదు. శాంతికోసం పలు దేశాలు ప్రయత్నం చేశాయి. వచ్చిన ప్రతి అవకాశాన్ని జెలెన్‌స్కీ జారవిడుచుకున్నాడు. ఇప్పుడు రష్యాతో శాంతి సమావేశం అని ఎలా అనగలుగుతున్నాడు. పైగా నాటో సమావేశంలో నలభై దేశాల యూరోపియన్ ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ సమావేశంలోనే యుద్ధం ముగింపుపై మంచి నిర్ణయం వెలువడుతుందని ఉక్రెయిన్ ఆశాభావం. శాంతి సమావేశంపై ఉక్రెయిన్ గంపెడంత ఆశపెట్టుకుంది. అయితే ఇది ఉక్రెయిన్ అనుకున్నట్లుగా ఉండదు. ఉక్రెయిన్ నాటోలో చేరడం రష్యాకు సుతరాము ఇష్టం లేదు.అది ఉక్రెయిన్ ముందుగా గ్రహించి రష్యాతో సానుకూల దృక్పథంతో వ్యవహరించి ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదు. ఇప్పుడు జెలెన్‌స్కీ యుద్ధ నష్టాన్ని, భయానక వాతావరణాన్ని చవిచూశాడు. ముఖ్యంగా పౌరులు వ్యతిరేక భావంతో ఉన్నారు. అక్కడి ప్రజల ఉద్దేశం జెలెన్‌స్కీ పశ్చిమ దేశాల ఉచ్చులో పడి ఉక్రెయిన్‌ను ఇంతవరకు తీసుకువచ్చాడని అభిప్రాయపడుతున్నారు. ఉక్రెయిన్ ప్రజలు కూడా యుద్ధానికి అలవాటు పడి బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. రష్యా శాంతి సమావేశంలో నాటో ప్రతినిధులు పాల్గొంటారు. కనుక రష్యా చెప్పే అంశాన్ని ఉక్రెయిన్ గ్రహించాలి. అంగీకరించాలి. అప్పుడే శాంతి సమావేశం సఫలం కాగలదు. లేదంటే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగకుండా కొనసాగుతూనే ఉంటుంది. ●

# ప్రజావాక్కు



## పరిస్థితి తారుమారైతే?

గోదావరి డెల్టాకు ఆర్భాటంగా ముందస్తుగా నీటిని విడుదల చేశారు. రైతులపరిస్థితి చూస్తేపూర్తిగాఅప్పుల్లో కూరుకుపోయి, కుటుంబాలు గడవక ఇబ్బంది పడుతున్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు,రుణసౌకర్యం, భూసార పరీక్షలు గాలికి వదిలేశారు. గత సంవత్సరం ఏరువాక ప్రారంభమైన రోజు నుంచి సీజన్ ముగిసే వరకు అధిక వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.పంటల బీమా ప్రచారానికి తప్పితే రైతు లకు రూపాయి వచ్చింది లేదు. సాగునీటి సరఫరా వ్యవస్థ అధ్వాన్నస్థితిలో ఉంది. మరమ్మత్తులకు నోచుకోక నీటి వృథా అరికట్టే పరిస్థితి లేదు. ఎగువన జల విద్యుత్ ఉత్పత్తికి ఉన్న నీటిని వినియోగించేస్తున్నారు. గోదావరిలో నీటి నిల్వలు అడుగంటితే రైతులకు సాగునీరు అందే అవకాశం లేదు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరుజిల్లా

## ఉద్దానం కిడ్నీ సమస్య

గత పాతికేళ్లుగా శ్రీకాకుళంజిల్లా ఉద్దానం కిడ్నీ వ్యాధులతో మరణాలతో సతమతమవుతోంది. ఈ ప్రాంతవాసులు నిత్యం పేదరికంతో పొట్టకూటికోసం దేశవిదేశాలకు వలసపోతున్నారు. కిడ్నీ వ్యాధుల బారినపడి వేలసంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.అక్కడ ఏగ్రామాన్ని పలకరించినా ఏడు సంవత్సరాల వయసు నుండి 60 సంవత్సరాల పైబడిన వారి వరకు స్త్రీ, పురుష భేదంలేకుండా నిత్యం కిడ్నీ వ్యాధిగ్రస్తులతో అట్టుడుకిపోతోంది.అటు ఇచ్చాపురం నుండి ఇటు టెక్కలి మండలం వరకు ఉద్దానం గ్రామాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. గత 25 సంవత్సరాలలో దాదాపుగా 35వేల మరణాలు సంభవించాయని సర్వేలు చెబుతున్నాయి.ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యాధిగ్రస్తులను గుర్తించి పరీక్షలు చేయించి ముందుగానే ఈ వ్యాధిబారిన పడకుండా చర్యలు చేపట్టాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఘోరమైన ప్రమాదం

ఒరిస్సా రాష్ట్రంలో జరిగిన రైల్వే ఘటన ఘోరమైనది. ముందెన్నడూ జరగని రీతిలో మూడు రైళ్లు ఒకే ప్రదేశంలో ప్రమాదానికి గురై వందకుపైగా మరణాలు సంభవించడం విచారకరం. ఈ దారుణానికి కారణాలని స్వతంత్ర అధికారులతో విచారణ చేపట్టాలి.ఉద్యోగులబాధ్యతరాహిత్యం అనితేలితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధ్యత పూర్తిగా రైల్వేశాఖదే. మరణించిన వ్యక్తుల కుటుంబానికి రైల్వేశాఖ తూతూ మంత్రంగా ఎక్స్‌గ్రేషియా ప్రకటించకుండా ఎక్కువ మొత్తంలో ప్రకటించాలి. వారి కుటుంబంలో ఒకరికి వారి శాఖలో ఉపాధి కలిగించాలి.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

## విద్యుత్ ఛార్జీలు పెంచవద్దు

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఐదు సంవత్సరాలలో 24/7సరఫరాతోపాటు ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఈ నాలుగేళ్లలో ఎనిమిదిసార్లు కరెంట్ ఛార్జీలు పెంచి కార్మికులు, సామాన్య ప్రజలనడ్డి విరగ్గొడుతున్నారు.చిన్నపరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు కరెంటు సరఫరా లేని మూలంగా పనులు లేక రోడ్డున పడుతున్నారు. బోర్లుపనిచేయక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయి కర్షకులపరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఛార్జీలు పెంచబోమని, ఇరవైనాలుగు గంటలు నాణ్యమైనవిద్యుత్ సరఫరా చేస్తామని, అల్పాదాయ వర్గాలకు రెండువందల యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఏరుదాటక బోడి మల్లయ్యగా మారడంతోపాటు వేల కోట్ల భారం ప్రజలపై వేయడం దారుణం. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

## ఉద్యమ ఆకాంక్ష నెరవేరలేదు

నీళ్లు, నిధులు, నియామకాలు ఈ నినాదాలే ప్రత్యేక తెలంగాణ ఉద్యమట్యాగ్‌లైన్. ఇవే ఉద్యమానికి ప్రాణం పోశాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి ఎందరో విద్యార్థులు ఆత్మబలిదానాలు చేసుకుని,ఎందరో విద్యార్థులు,యువత వీరోచితమైన పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణలో ఉద్యమ ఆకాంక్షమాత్రం నెరవేరలేదు.ఉద్యమకారుల పట్లముఖ్యమంత్రికి కనికరం లేకుండాపోయింది.ఇప్పటికైనా ఆకాంక్షలను గుణంగా పాలన చేస్తూ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

-ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

## సినిమా హీరోల ప్రజాసేవ

ఒకప్పటి రోజుల్లో జనాలు సినిమా హీరోల పట్ల వీరాభిమానం చూపేవారు.వాళ్లని దేవుళ్లలా భావించేవారు. ముఖ్యంగా మాస్ హీరోల పట్ల పౌరాణిక పాత్రలు చేసేవారి పట్ల మరీ ఎక్కువగా అభిమానం చూపుతుంటే వారు రాజకీయాల్లోకి వచ్చిన హీరోకి అడుగడుగునా నీరాజనాలు అర్పిస్తూ బ్రహ్మరథం పట్టేవారు. దానికి తగ్గట్టుగానే ఎన్నికల సమయంలో తమ సినిమాలను విడుదల చేయిస్తూ ప్రజల అభిమానాన్ని క్యాష్ చేసుకునేవారు. అయితే అభిమానుల ఆలోచనాసరళిలో ఇప్పుడు చాలా మార్పు వచ్చింది.వారు రాజకీయాలను సినిమాలను వేర్వేరుగా చూస్తున్నారు.అందువల్లనే నేటితరం హీరోలు రాజకీయాల్లో రాణించలేకపోతున్నారు. తమకున్న గోల్‌ని సాధించలేకపోతున్నారు.

-రాశి, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాజ్యాధికారంలో బిసిల వాటా ఎంత?

పోలం సైదులు

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76సంవత్సరాలు అయినప్పటికీ అటు దేశంలో, ఇటురాష్ట్రంలో సగానికిపైగా బిసిల జనాభా ఉన్నప్పటికి రాజ్యాధికారంలో వారికి రావాల్సిన వాటా దక్కకపోవడం దురదృష్టకరం. 1956 నవంబర్ 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించాక మొట్టమొదటగా ప్రజానేత, దళితుడు నీలంసంజీవయ్య ఉమ్మడి రాష్ట్రానికి రెండు సంవత్సరాలుపాటు ముఖ్యమంత్రి పీఠం అధిరోహిస్తే, 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించేంతవరకు 16 మంది ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహిస్తే అందులో 15 మంది 10 శాతంలోపు జనాభా కలిగిన అగ్రవర్ణాల సామాజికవర్గం అయితే ఒక్కే ఒక్కరు నీలం సంజీవయ్య కావడం గమనార్హం. 1958 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిసి జాబితాలో 93 కులాలు ఉంటే 2014లో తెలంగాణ ఏర్పడే నాటికి వాటిసంఖ్య 138కి చేరింది.కానీ ప్రత్యేకతెలంగాణ రాష్ట్రంఏర్పడ్డాక ప్రభుత్వం ఆగస్టు 16, 2014న బిసి జాబితాలోని 26కులాలు కేవలం ఆంధ్రప్రదేశ్‌కు చెందినవని వాటిని తొలగించి 112 కులాలున్నట్లు ప్రకటించింది. 2021లో పార్లమెంటులో 127వ రాజ్యాంగ సవరణ చేస్తూ మరికొన్ని కులాలను బిసిల జాబితాలో కల్పగా ఆ తర్వాత మరో 17 బిసి ఉపకులాలను ఈ జాబితాలో కలుపుతూ మొత్తం 129 బిసి కులాలున్నట్లు నిర్ధారించింది. ఆ తర్వాత మరికొన్ని బిసి ఉపకులాలు మమ్మల్ని బిసిజాబితాలో చేర్చాలని దేశంలోని అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉన్నది.కావున ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను ఆశ్రయించాలని కోరగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి మరో 26 బిసి ఉపకులాలు తమను బిసి జాబితాలో చేర్చాలని విన్నవించుకోవడం జరిగింది. ఒకవేళ ప్రభుత్వం సానుకూలంగా స్వీకరిస్తే బిసి ఉమ్మడి జాబితాలో మొత్తం 155 కులాలకు చేరుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలోనే బిసి జాబితాలోని గ్రూపులను పరిశీలిస్తే 57 కులాలు 9 శాతం జనాభాతో బిసి-ఎలో కొనసాగుతూ ఏడుశాతం రిజర్వేషన్ పొందుతుండగా, 28 కులాలు, 15 శాతం జనాభాతో బిసి-బిలో ఉంటూ 10శాతంరిజర్వేషన కలిగి ఉంటే,40 కులాలు 28 శాతం జనాభాతో బిసి-డీలో కొనసాగుతూ కేవలం 7 శాతం రిజర్వేషన్స్‌కు నోచుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత బిసి జాబితాలో మొత్తం 125కులాలు 52 శాతం జనాభాతో 24 శాతం రిజర్వేషన్ పొందుతూ రోజురోజుకు అత్యంత వెనుకబాటుతనానికి గురవుతూ వస్తున్నదని అవగతమవుతుంది. రిజర్వేషన్లకు, రాజ్యాధికారానికి మధ్య అవినాభావ సంబంధం ఉంటుంది. నేడు బిసికులాలు రాజ్యాధికారంలో తమకు రావాల్సినవాటా పొందలేకపోవడానికి కారణం విద్య, ఉద్యోగ, ఆర్థిక సామాజిక రంగాలలో వెనుకబాటుతనానికి గురికావడం. అందుకే భారత రాజ్యాంగంలోనే ఆర్టికల్ 15(4), 16(4)లలో వెనుకబడిన కులాలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించి సామాజిక న్యాయం చేయాలని, అలాగే 243డి-(6) 243టి-(6) ప్రకారం స్థానికసంస్థలలో వారికి రిజర్వేషన్లు కల్పించాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది. కానీ పాలకపక్షాలు వెనుకబడిన తరగతులపై చూపిన కపటప్రేమ ప్రతి ఒక్కరికి అర్థంకాకమానదు. నిజంగానే పాలకపక్షాలకు బిసిలపట్ల ప్రేమ ఉంటే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రతి పదిసంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలను చూపే పాలకపక్షాలకు కులాలవారీగా విడుదల చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి? ప్రతిపక్షాలు మేము అధికారంలోకి వస్తే కులజన గణన చేపడతామని చెప్పడం, అధికారంలోకి వచ్చాక పట్టించుకోకపోవడం మరల ప్రతిపక్షంలోఉన్నవారు అదేమాట చెప్పడం వెన కాలగల మతలబుఏమిటి? అంతెందుకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం 'సమగ్ర కుటుంబసర్వే' పేరిట ఒక్కరోజులోనే ప్రజల నుండి అన్నిరకాల వివరాలను సేకరించి నమోదుపరిచి దేశంలోనే రికార్డు సాధించిన ప్రభుత్వం కులాలవారిగా వాటి వివరాలను ప్రజలకు అందుబాటులోకి తేకపోవడానికి గలకారణంఏమై ఉంటుందో అందరికీ అర్థమవుతూనే ఉన్నది. 10శాతం జనాభా లోపు ఉన్న అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ పేరుతో ఎవ్వరు అడగక మునుపే రాత్రికిరాత్రి పార్లమెంటులో చట్టం చేసి పదిశాతం రిజర్వేషన్ కల్పించడం మన రాష్ట్రంతోపాటు పలురాష్ట్రాలలో అమలు పరచడం జరిగిపోయింది.ఈ మధ్యన రాష్ట్రంలో భర్తీచేసిన నియామకాల రోస్టర్ విధానం పరిశీలిస్తే వెనుకబడిన తరగతుల కంటే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కారణంగా అగ్రవర్ణాలకే అత్యధికపోస్టులు ఉండడం, 52శాతం జనాభా కలిగిన బిసిలకు 24 శాతం రిజర్వేషన్స్ఉండడం, బిసిలలో సైతం కొన్నికులాలకు రిజర్వేషన్ ఫలాలు అందక సాగిస్తున్న పోరాట ఉద్యమాలు ప్రభుత్వాలకు ఎందుకు కనిపించడంలేదో అర్థంకాని పరిస్థితి. ప్రజాస్వామిక దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతిపౌరుడికి ఓటుహక్కు పొందడం స్థానిక సంస్థలలో 21 సంవత్సరాలకు చట్టసభలలో 25సంవత్సరాలకు పోటీ చేయడానికి ప్రతిఒక్కరికి రాజ్యాంగపరంగా అర్హత ఉన్నప్పటికీ రాజకీయరంగంలో బిసిలు వెనుకబడటానికి అనేక కారణాలు లేకపోలేవు. రాష్ట్రంలో 52 శాతం, బిసిలు ఏకమైతే రాజ్యాధికారం ఎటుపోదు.కానీ బిసిలు కేవలం ఓటుబ్యాంకుగా మారడానికి ప్రత్యేక కారణం ముమ్మాటికి అగ్రవర్ణాలు ప్రధానకారణమైన బిసి కులాల మధ్య చిచ్చుపెట్టడం, ఐక్యతగా ఏర్పడకుండా విభజించు పాలించు అనే ధోరణి అవలంబించడం, అగ్రవర్ణాలకు చెందినవారే రాజకీయ పార్టీలను స్థాపించి అధ్యక్షులుగా కొనసాగుతూ వారి సామాజిక వర్గానికి అత్యధిక ప్రాధాన్యతగా సీట్లు కేటాయించడం, విద్యా, ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించకుండా ఆర్థిక వెనుకబాటు తనానికి గురిచేయడం,రాజకీయాలంటే కేవలం డబ్బున్న వాళ్లకే సాధ్య మనేలా వాతావరణాన్ని సృష్టించడం, సమాజంలో జరుగుతున్న అసమానతను, సామాజిక రుగ్మతలకు గల కారణాలను వివరిస్తూ ప్రజలను చైతన్యపరిచే బిసినాయకులను ఇబ్బంది పెట్టడం, బెదిరించడం, అప్పటికీ వీలుకాకపోతే లేనిపోని ఆశలను ఎరగావేసి తమవైపు తిప్పుకోవడం, అధికారయంత్రాంగాన్ని ఉపయోగించు కుంటూ రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ, రాజ్యాధికారాన్ని బిసిలకు అందనిద్రాక్షగా మిగిల్చారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. ●

# కోరమాండల్ డ్రైవర్ ఏమన్నాడంటే!

## దర్యాప్తునకు ఇప్పుడు అదే పెద్ద 'క్లూ'

**బాలాసోర్, జూన్5:** ఒడిశాలోని బాలాసోర్‌లో మూడు రైళ్ల ఢీకొన్న ప్రమాదంతో తీవ్ర విషాదం సంభవించింది. దాదాపు 300 మంది మృతికి కారణమైన ఈ ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై ఇప్పటికే సందిగ్ధత నెలకొంది. ఈ ఘటనపై సిబిఐ దర్యాప్తుకు ఆదేశించారు. ఇదిలా ఉండగా ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ లోకోపైలట్ గుణనిధి మొహంతి చెప్పిన మాటలు కీలకంగా మారాయి. సిగ్నల్ గ్రీన్‌గా ఉంది. 'మొహంతి అన్నమాట అది.' దీని ఆధారంగా విచారణాధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రతిపక్షాలు, వివిధ వర్గాల నుంచి తీవ్రమైన విమర్శలు వస్తున్న వేళ ఈ ప్రమాదంపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ విచారణకు సిఫారసు చేసినట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. లోకోపైలట్ మొహంతి మాటలను దర్యాప్తులో పెద్ద క్లూగా భావించవచ్చని రైల్వే అధికారులు తెలిపారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలుకు బైక్లెయర్ వేసేందుకు గూడ్స్ రైలును లూప్‌లైన్‌లో నిలిపి ఉంచారు. ఆ తర్వాత లూప్‌లైన్‌లోకి ప్రవేశించడానికి కోరమాండ్ ఎక్స్‌ప్రెస్ గ్రీన్ సిగ్నల్ పొందిందని ప్రాథమిక పరిశోధనలు వెల్లడించాయి. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్‌కు అప్ మెయిన్ లైన్‌లోకి ప్రవేశించడానికి తొలుత గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కానీ కాసేపటికే ఆ సిగ్నల్ తీసేశారు. ఆ తర్వాత రైలు లూప్‌లైన్‌లోకి ప్రవేశించింది. అక్కడ ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొట్టింది.



దీంతో ఘోరప్రమాదం చోటు చేసుకుంది అని ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. గ్రీన్‌సిగ్నల్ అంటే లోకోపైలట్‌కు తన ముందున్న మార్గం అన్ని విధాలుగా క్లియర్‌గా ఉందని సంకేతం ఇవ్వడం. ఆ మార్గంలో అనుమతించిన గరిష్ట వేగంతో అతడు ముందుకు వెళ్లగలడు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురైన మార్గంలో అనుమతించిన గరిష్ట వేగం 130 కెఎంపిహెచ్. ప్రమాద సమయంలో ఆ రైలు 128 కెఎంపిహెచ్ వేగంతో ఉన్నట్లు తేలింది అని రైల్వే బోర్డులోని ముఖ్య అధికారులు ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆఫ్ సిగ్నలింగ్ సందీప్ మాథుర్, ఆపరేషన్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్ సభ్యురు జయవర్మ సిన్హా తెలిపారు. పాయింట్ మిషన్, ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌లో వైఫల్యాలే ప్రమాదానికి మూల కారణమని గుర్తించినట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇండియన్ రైల్వేలో వినియోగిస్తున్న ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌ను సురక్షితమైన విధానంగా భావిస్తున్నారు. పాయింట్ ట్రాక్షనియూనిట్, ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌ను సిగ్నల్‌తో కనెక్ట్ చేయడం ద్వారా రైలు కదలిక స్పష్టంగా ఉండేలా రైలును స్టేషన్ నుంచి బయటకు నడిపించడానికి ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ ఇంటర్‌లాకింగ్ విధానాన్ని రెండు రకాలుగా వినియోగిస్తున్నారు. 1.ఎలక్ట్రానిక్ విధానంలో కంప్యూటర్ ఆధారంగా ఇంటర్‌లాకింగ్. 2.నాన్ ఎలక్ట్రానిక్ విధానంలో మాన్యువల్‌గా నిర్వహిస్తున్నారు. ముందున్న ట్రాక్ ఖాళీగా ఉందా? లేదా మరేదైనా రైలు ఉందా అనేది తొలుత నిర్ధారించాలి. అటుగా వచ్చే రైలును నేరుగా అదే లైన్‌లో అనుమతించాలా? లూప్‌లైన్‌లోకి మళ్లించాలా? అనేది నిర్ధారించి తదనుగుణంగా ఇంటర్‌లాకింగ్ చేస్తారు. పాయింట్ నేరుగా చూపిస్తున్నప్పుడు ముందున్న ట్రాక్‌కు సిగ్నల్ ఆకుపచ్చగా ఉంటుంది. వచ్చే రైలును లూప్‌లైన్‌లోకి చూపిస్తూ ఆ మార్గం క్లియర్‌గా ఉంటే సిగ్నల్ పసుపురంగులో ఉంటుంది అని రైల్వే అధికారులు వివరించారు. బాలాసోర్ రైలు ప్రమాదంపై ఒడిశా పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్లక్ష్యంతో ప్రాణాలకు హాని కలిగించడం, మరణాలకు కారణమవడం అభియోగాలను ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసును సిబిఐ దర్యాప్తు చేపట్టనుంది. ప్రస్తుతానికి నిర్లక్ష్యానికి పాల్పడిన రైల్వే ఉద్యోగులు ఎవరనేది తేలాల్సి ఉంది. దర్యాప్తులో ఆ విషయం బయటపడుతుందని అధికారులు తెలిపారు. ప్రమాదం వెనుక కుట్ర ఏమైనా ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్న వేళ అన్ని కోణాల్లో కేసు విచారించనున్నారు.

# విమానాన్ని వెంబడించిన ఫైటర్‌జెట్

**వాషింగ్టన్, జూన్5:** అమెరికా రాజధాని వాషింగ్టన్ గగనతలంలో ఓ చిన్న విమానం తీవ్ర కలకలం సృష్టించింది. అనుమానాస్పదంగా కనిపించిన ఆ విమానాన్ని ఎఫ్ 16 యుద్ధ విమానం వెంబడించింది. అయితే ఈ ఫైటర్ జెట్ అత్యంత వేగంగా జనావాసాలపై నుంచి ప్రయాణించడంతో భారీ స్థాయిలో శబ్దాలు



వినిపించాయి. దీంతో వాషింగ్టన్ ప్రజలు హడలిపోయారు. అసలేం జరిగిందంటే అమెరికా కాలమాన ప్రకారం టెన్నిసీ నగరంలోని ఎలిజబెత్‌టౌన్ నుంచి ఓ బిజినెస్ జెట్ టేకాఫ్ అయింది. లాంగ్ ఐలాండ్‌లోని మెక్‌ఆర్థర్ ఎయిర్‌పోర్టుకు వెళుతున్న ఆ బిజినెస్ జెట్ అనూహ్యంగా తన దిశను మార్చుకుంది. లాంగ్ ఐలాండ్ గగనతలంలో కొంతసేపు చక్కర్లు కొట్టి ఆ విమానం ఆ తర్వాత ఉన్నట్లుండి వాషింగ్టన్ గగనతలంలోకి ప్రవేశించింది. భద్రతాపరంగా అత్యంత సున్నితమైన యూఎస్ క్యాపిటల్, వైట్‌హౌస్ మీదుగా తిరగడంతో వెంటనే మిలిటరీ అప్రమత్తమై ఆ బిజినెస్ జెట్ పైలట్‌ను సంప్రదించేందుకు ప్రయత్నించింది. అయితే అటువైపు నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆ విమానాన్ని ఎఫ్16 యుద్ధ విమానం వెంబడించింది. సాధారణంగా జనసముదాయాల్లో యుద్ధ విమానాలు నిర్ణీత వేగంతో మాత్రమే ప్రయాణిస్తాయి. అయితే అత్యవసర పరిస్థితుల్లో ఫైటర్‌జెట్‌లు సూపర్‌సానిక్ వేగంతో ప్రయాణించేందుకు కూడా అనుమతి ఉంటుంది. బిజినెస్ జెట్ అనుమానాస్పదంగా కనిపించడంతో ఎఫ్16 అత్యంత వేగంతో గాల్లోకి ఎగరాల్సి వచ్చింది. దీంతో భారీ స్థాయిలో శబ్దాలు వినిపించాయి. వాషింగ్టన్‌తో పాటు, వర్జీనియా, మేరీలాండ్ వరకు ఈ శబ్దాలు రావడంతో ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. అంతేగాక బిజినెస్ జెట్ పైలట్ దృష్టికి తీసుకెళ్లేందుకు యుద్ధ విమానం నుంచి మంటలను కూడా విడుదల చేశారు. ఇవి చూసిన ప్రజలు అప్రమత్తమై ఇళ్లలోకి వెళ్లిపోయారు. అయితే కొంతసేపు వాషింగ్టన్‌లో ప్రయాణించిన ఆ బిజినెస్ విమానం వర్జీనియాలోని ఓ అటవీప్రాంతంలో కుప్పకూలినట్లు అధికారులు తెలిపారు. అత్యంత ఎత్తులో ప్రయాణిస్తున్న ఆ విమానం అమాంతం కూలినట్లు తెలుస్తోంది. నిమిషానికి 30 వేల అడుగుల కిందకు వచ్చి విమానం కూలిందని ఫైట్ ట్రాకింగ్ సైట్లు వెల్లడించాయి. ఈ విమానం ఫ్లోరిడాలోని ఎన్‌కోర్ మోటార్స్ అనే కంపెనీ పేరిట రిజిస్టర్ అయింది. ఈ కంపెనీ యజమాని జార్ రాంపెల్ స్పందిస్తూ ఆ విమానంలో తన కుమార్తె, రెండేళ్ల మనవరాలు, ఆయా, పైలట్ ఉన్నట్లు తెలిపారు. తనను చూడటానికి వచ్చి ఆ తర్వాత వారంతా ఆ విమానంలో ఇంటికి తిరుగుప్రయాణమైనట్లు చెప్పారు. అయితే ఘటనాస్థలంలో ఏ ఒక్కరూ ప్రాణాలతో కనిపించలేదని వర్జీనియా పోలీసులు వెల్లడించారు. యుద్ధ విమానం బిజినెస్ జెట్‌ను వెంబడించిన సమయంలో అధ్యక్షుడు బైడెన్ జాయింట్ బేస్ ఆండ్రూస్ వద్ద గోల్ఫ్ ఆడుతున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఘటన కారణంగా ఆయన షెడ్యూల్ ఏ మాత్రం ప్రభావితం కాలేదని పేర్కొన్నారు. ఘటన గురించి బైడెన్‌కు వివరించినట్లు వెల్లడించారు.

# 69 కోట్లకు చేరుకున్న వైరస్ కేసులు

## 68.87 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, జూన్ 5:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. రకరకాల వేరియంట్లతో ప్రమాదకారిగా మారుతున్న ఈవైరస్ మరిన్ని దేశాలకు విస్తరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా సోమవారం నాటికి 68.99 కోట్లమందికి కరోనా సోకి వారిలో 68.87 లక్షలమంది చని పోయారు. మరో 37,753 మందిపరిస్థితి ఆం దోళనగా ఉంది. రికవరీలు 66.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.7 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.94 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5719 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.34 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా కేసులు నమోదుకాగా వారిలో 16.34 లక్షలమంది చనిపోయారు. మరో 6031 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకు పైగా నమోదుకాగా మరో 24.32 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకు పైగా బాధితులుంటే వారిలో 15.46లక్షలమంది చనిపోయారు. మరో 15,248 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 20.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,108 మందిపరిస్థితి సీరియస్‌కాగా రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదు కాగా 9,05,881 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,778 మంది చనిపోయారు.

రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,79,494 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది.

# గ్యాంగ్‌స్టర్ ముఖ్తారీ అన్సారీకి యావజ్జీవ కారాగార శిక్ష

**న్యూఢిల్లీ, జూన్ 5:** ఉత్తరప్రదేశ్‌లో 32 యేళ్ల క్రితం జరిగిన ఓ హత్య కేసులో గ్యాంగ్‌స్టర్ ముఖ్తార్ అన్సారీని వారణాసి కోర్టు దోషిగా తేల్చింది. అతడికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. అంతేకాకుండా రూ.1 లక్ష జరిమానా విధించింది. ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన అన్సారీ 1991లో ఓ కాంగ్రెస్ లీడర్‌ని హత్య చేసిన కేసులో ప్రధాన నిందితుడు. అప్పుడప్పుడే రాజకీయాల్లోకి అడుగుపెడుతున్న అన్సారీ, 1991, ఆగస్టు 3న మాజీ ఎమ్మెల్యే అజయ్ రాయ్ సోదరుడు అవదేశ్ రాయ్‌ను అతడి ఇంటి ముందే కాల్చి చంపాడు. ఈ కేసులో అన్సారీతో పాటు భీమ్ ససింగ్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ కలీమ్, మరో ఇద్దర్ని నిందితులుగా చేర్చారు. దీనిపై మే 19న తుది విచారణ చేపట్టిన వారణాసి ఎంపీ ఎమ్మెల్యే కోర్టు తాజాగా తీర్పును వెలువరించింది. తీర్పు నేపథ్యంలో కోర్టు పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మరో హత్య కేసులో



అన్సారీ ప్రస్తుతం 10 యేళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్నాడు. కాంగ్రెస్ నేత హత్య తర్వాత కేసు దర్యాప్తును అక్కడి ప్రభుత్వం సిబిసిఐడికి అప్పగించింది. కేసు విచారణ దశలో ఉండగా, జూన్ 2022లో కేసుకు సంబంధించిన డైరీ మాయమవ్వడం అప్పట్లో చర్చనీయాంశమైంది. దీంతో డైరీ జిరాక్స్‌ల సాయంతో విచారణ కొనసాగించారు. జిరాక్స్ పేపర్ల ఆధారంగా ఓ కేసులో తీర్పు చెప్పడం ఇదే తొలిసారి. ముఖ్తార్ అన్సారీ 1996, 2002, 2007, 2012, 2017 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. చివరి మూడు విజయాలు అతడు జైల్లో ఉండగా సాధించినవు. 61 క్రిమినల్ కేసుల్లో అన్సారీ నిందితుడు. తాజా శిక్ష అతడికి ఐదోది. మరో 20 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. బిజెపి ఎమ్మెల్యే కృష్ణేందురాయ్ హత్య కేసులో కూడా అన్సారీ నిందితుడు కావడం విశేషం. అన్సారీ తాత డా.ముఖ్తార్ అహ్మద్ అన్సారీ స్వాతంత్ర్యోద్యమ కాలంలో కాంగ్రెస్‌కు జాతీయ అధ్యక్షుడిగా విధులు నిర్వహించారు.

# నవాబ్‌షఫత్ ఆలీఖాన్‌కు జీవనసాఫల్య పురస్కారం



బీహార్ అటవీశాఖ అధీకృత షూటర్ నవాబ్‌షఫత్ ఆలీఖాన్‌కు జీవన సాఫల్యపురస్కారం అందచేస్తున్న వైశాలి కలెక్టర్ జిల్లామేజిస్ట్రేట్ యశ్‌పాల్‌మీనా. చిత్రంలో ముఃయాసంఘ్ ఛైర్మన్ మంజేలాల్‌రాయ్ కూడా ఉన్నారు.

**పాట్నా, జూన్ 5:** రాష్ట్రంలోని వైశాలి ప్రాంతంలో రైతుల పంటపొలాలనుధ్వంసంచేస్తున్న పదివేల నీల్‌గాయ్ గ(బ్లూబుల్)లను మట్టుబెట్టినందుకుగాను అటవీశాఖ అధీకృత షూటర్ నవాబ్ షఫత్ ఆలీఖాన్‌కు జీవన సాఫల్య పురస్కారం లభించింది. వైశాలిజిల్లా ముఃయా సంఘ్ ఈ పురస్కారాన్ని ప్రధానంచేసింది. ఈ చర్యవల్ల రాష్ట్రంలో వేలాదిమంది వ్యవసాయ రైతులకు ఎంతోమేలు జరిగిందని ముఃయాసంఘ్ అధ్యక్షుడు మంజేలాల్‌రాయ్ పేర్కొన్నారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో అటవీ జంతువుల కారణంగా పంటనష్టాలు జరుగుతున్నాయి. ప్రత్యేకించి అడవి దున్నలు, కోతులు, కొండముచ్చులు, పందులు, ఏనుగులు వంటి వాటివల్ల లక్షలాది ఎకరాల్లో పంట నష్టంజరుగుతోంది. వీటిపై నిత్యం రైతులు తమ గోడును వెళ్లబోసుకుంటున్నా జంతునిషేధ చట్టం వల్ల వీటిని కట్టడిచేయలేకపోతున్నారు. బీహార్‌లో అయితే నీల్‌గాయ్‌లు(బ్లూబుల్) పదేపదే మొక్కజొన్న పంటలకు అపారనష్టం కలుగచేస్తున్నాయి. రాష్ట్రంలోని వైశాలి జిల్లాలోను, మాధేపుర ప్రాంతాల్లో రైతులు సాగుచేస్తున్న పంటపొలాల్లోకి చొచ్చుకువచ్చి పంటనష్టం కలిగిస్తుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీనిపై జిల్లా అధికారులకు పదేపదే ఫిర్యాదులుచేయడంతో అటవీశాఖ ఆధ్వర్యంలో నిష్ణాతులైన షూటర్లు వచ్చి వాటిని కట్టడిచేస్తున్నారు. బీహార్ ప్రభుత్వ అధీకృత షూటర్‌గా పేరుపొందిన నవాబ్ షఫత్ ఆలీఖాన్ ఇప్పటివరకూ వైశాలి జిల్లాలో పదివేలకుపైగా ఈ నీల్‌గాయ్‌లను షూట్‌చేసి రైతులకు ఎంతో మేలుచేసారు. బీహార్‌లోని వైశాలి జిల్లాలో ఎక్కువగా ఈ నీల్‌గాయ్‌లు పంటనష్టం కలిగిస్తుండటంతో రైతులు ఫిర్యాదుమేరకే షఫత్ ఆలీఖాన్ ఈ నీల్‌గాయ్‌లను హతమార్చారు. దీనివల్ల రాష్ట్రంలో లక్షలాది మంది రైతులు తమకు ఎంతో మేలు చేసినట్లయిందని షఫత్ ఆలీఖాన్‌ను ప్రశంసించారు. వైశాలి జిల్లా ముఃయా సంఘ్ ఈ సందర్భంగా నవాబ్ షఫత్ ఆలీఖాన్‌కు జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది.

దశాబ్దాలుగా రైతులు ఎదుర్కొంటున్న ఈ పంటనష్టానికి ప్రభుత్వం ఒక పరిష్కారం చూపించాలని కూడా రైతులు ఈసందర్భంగా విజ్ఞప్తిచేస్తున్నారు. సంఘ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా మేజిస్ట్రేట్ యశ్‌పాల్‌మీనా చేతులమీదుగా షఫత్ ఆలీఖాన్‌కు ఈ పురస్కారం ఈ కార్యక్రమంలో ముఃయాసంఘ్ ఛైర్మన్ మంజేలాల్‌రాయ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



# రూ.1700 కోట్ల వంతెన కూల్చివేత - గార్డు గల్లంతు

**పాట్నా, జూన్ 5:** బీహార్ నిర్మాణంలో ఉన్న ఓ వంతెనను, డిజైన్ లోపాలతో కూల్చివేసినట్లు అధికారులు వెల్లడించారు. దీని తర్వాత సమీపంలో విధులు నిర్వర్తిస్తోన్న ఓ గార్డు ఆచూకీ గల్లంతైనట్లు తెలిపారు. భాగల్‌పూర్, ఖగడియా జిల్లాలను కలుపుతూ నిర్మిస్తున్న అగువానీ-సుల్తాన్‌గంజ్ వంతెన పిల్లర్లు గత ఏప్రిల్ నెలలో తుపాను కారణంగా కొంతభాగం దెబ్బతిన్నాయి. బీహార్ ప్రభుత్వం వంతెన నిర్మాణానికి రూ.1,717 కోట్లు కేటాయించింది. 2015లో నితీష్ కుమార్ శంకుస్థాపన చేసిన ఈ నిర్మాణం 2020 నాటికి పూర్తికావాల్సి ఉండగా, ఇప్పటికీ అసంపూర్తిగానే ఉంది. ఈ క్రమంలో డిజైన్ లోపాలతో దానిని కూల్చివేసినట్లు అధికారులు వెల్లడించారు. దాంతో అది ఒక్కసారిగా నదిలోకి కుప్పకూలిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. అయితే ఆ వంతెనకు సమీపంలో పనిచేస్తున్న గార్డు ఒకరు గల్లంతయ్యారు.' వంతెన కూలిన తర్వాత నుంచి ఎస్‌పి సింగ్లా సంస్థ తరపున గార్డ్‌గా విధులు నిర్వర్తిస్తోన్న ఓ వ్యక్తి కనిపించకుండా పోయారు. ఇప్పటి వరకు అతడి ఆచూకీ లభించలేదు. ప్రస్తుతం అతడి కోసం గాలింపు జరుగుతోంది' అని అధికారులు తెలిపారు. ఇక ఈ వంతెన కూల్చివేతపై బిజెపి తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ ఘటనపై జవాబుదారీ అవసరం, ఈ ప్రభుత్వంలో కమీషన్లు తీసుకునే సంప్రదాయం ఉంది. బీహార్ సిఎం నితీశ్ కుమార్‌కు రాజకీయ స్థిరత్వం లేకపోవడం వల్లే ఈ ఘటన జరిగింది. ఆయన వల్ల రాష్ట్రంలో అరాచక పాలన, అవినీతి నెలకొన్నాయి. ఒకవైపు వ్యవస్థలు కుప్పకూలిపోతుంటే, వారు ప్రతిపక్షాల ఐక్యత గురించి మాట్లాడుతున్నారు అని బిజెపి మండిపడింది. ఈ వంతెన నిర్మాణం చేపట్టిన సంస్థదే బాధ్యత అంతా. దీనిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం అని ఇదివరకు సిఎం నితీశ్ కుమార్ వెల్లడించారు.

# మ్యాజిక్ షోలు చేసైనా డబ్బు సంపాదిస్తా

## రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్

**జోధ్‌పుర్, జూన్ 5:** రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జోధ్‌పుర్ ప్రజలకు తాను ప్రథమ సేవకుడినని అభివర్ణించుకున్న ఆయన, ఈ ప్రాంత అభివృద్ధి కోసం



అవసరమైతే మ్యాజిక్ చేసైనా సరే డబ్బులు సంపాదిస్తానని తెలిపారు. జోధ్‌పుర్‌లో కొత్తగా నిర్మించిన 'రావు జోధా మార్గ్' ప్రారంభోత్సవంలో పాల్గొన్న సిఎం, ఈ విధంగా వ్యాఖ్యానించారు. 42 యేళ్ల క్రితం ఈ ప్రాంతం నుంచి నేను తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యాను. అప్పుడు జోధ్‌పుర్ ఎలా ఉండేది? నీళ్లు లేవు, రైళ్లు లేవు, కానీ ఈ రోజు పరిస్థితులు మారిపోయాయి. నీటి సరఫరా, విద్యుత్, రైళ్లు, రోడ్లు, విద్య, ఆరోగ్య మౌలిక సదుపాయలు అన్నీ సమకూర్చగలిగాను. జోధ్ పుర్‌పై ఎవరైనా అధ్యయనం చేస్తే, అభివృద్ధి ఆరోగ్య మౌలిక సదుపాయాలు అన్నీ సమకూర్చగలిగాను. జోధ్‌పుర్‌పై ఎవరైనా అధ్యయనంచేస్తే, అభివృద్ధి అంటే ఏంటో వారు కచ్చితంగా తెలుసుకుంటారు. ఇలాంటి గొప్ప పట్టణానికి యునెస్కో వారసత్వ హోదా ఇవ్వాలి అని గహ్లోత్ తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాను మరింత కృషి చేస్తానని అన్నారు. అవసరమైతే మ్యాజిక్ ప్రదర్శనలు ఇచ్చి అయినా సరే డబ్బులు సంపాదిస్తా, అంతేగానీ జోధ్‌పుర్ ప్రజలను నిరాశపర్చను అని గహ్లోత్ వ్యాఖ్యలుచేశారు. జోధ్‌పుర్‌కు చెందిన ప్రొఫెషనల్ మ్యాజీషియన్ల కుటుంబంలో అశోక్ గహ్లోత్ జన్మించారు. అయితే సిఎం గహ్లోత్ మ్యాజిక్ వ్యాఖ్యలపై బిజెపి వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది. సిఎం తన పదవీకాలంలో కేవలం మ్యాజిక్ ట్రిక్స్ మాత్రమే ప్రదర్శిస్తున్నారు. కేంద్రం ప్రారంభించిన ప్రాజెక్టుల పేర్లు మార్చి తమవిగా చెబుతున్నారు. ప్రభుత్వ ఆఫీసుల్లో బంగారం, నగదు దొరికాయి. అది మ్యాజిక్ కాక పోతే మరేంటీ? అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సిపి జోషి అన్నారు.

# మహారాష్ట్రలో పడిపోయిన ఉల్లి ధర!

## తల్లడిల్లుతున్న రైతులు

**ముంబయి, జూన్5:** మహారాష్ట్రలో ఉల్లిధరలు భారీగా పడిపోవడంతో రైతులు తల్లడిల్లు తున్నారు. ఉల్లి ధర రెండు నుండి నాలుగు రూపాయలు మాత్రమే ఉండటంతో కనీసం ఉత్పత్తి వ్యయం కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం నాణ్యమైన ఉల్లి కిలో ధర రూ.30 వరకు ఉండగా, మహారాష్ట్రలో మాత్రం కిలో ఉల్లి రెండు రూపాయలే పలుకుతోంది. దీంతో అక్కడి ఉల్లి రైతులు తల్లడిల్లుతున్నారు. చలీస్‌గావ్ మార్కెట్‌లో కేజీ ఉల్లి ధర రెండు నుండి నాలుగు రూపాయలు మాత్రమే పలుకుతోంది. మార్కెట్‌కు 2,500 నుంచి 3,000 క్వింటాళ్ల ఉల్లి రాగా వ్యాపారులు 200 నుండి 850 రూపాయలు వరకు చెల్లిస్తున్నారు. మార్కెట్‌లో ఉల్లికి మంచి ధర వస్తుందన్న ఆశతో రైతులు పెద్ద ఎత్తున పంట వేశారు. అయితే ఉల్లి ధరలు పడిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో రేటు తక్కువగా ఉండడంతో ఉత్పత్తి ధర రావడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఉల్లి ధర పెరిగే వరకు గోదాములలో నిలువు చేసుకునేందుకు రైతులు మొగ్గు చూపిస్తున్నారు. ఎకరానికి 13 నుంచి 15 వేల రూపాయల వరకు ఉల్లి కోతలకు ఖర్చు చేశామని రైతులు చెబుతున్నారు. గతంలో రూ.250 నుంచి రూ.300 వరకు ఉన్న కూలి ఇప్పుడు రూ.500 వరకు పెరగడంతో ఉత్పత్తి వ్యయం భారీగా పెరిగిందని రైతులు అంటున్నారు. కూలీ లకు ప్రయాణ ఖర్చులు కూడా చెల్లించాల్సి రావడం తో ఖర్చులు మరింత పెరిగాయి. ఉల్లి కోతకు పెద్ద మొత్తంలో కూలీలు అవసరం కావడంతో కూలీల కొరతతో ఉల్లి రైతులు అవస్థలు పడుతున్నారు.



భారీగా పెరిగిన ఉష్ణోగ్రతలు ఉల్లిపంట దిగుబడిపై ప్రభావం చూపించాయి. ఇక ప్రస్తుతం పంట నిలువ చేయాలనుకున్నా వాతావరణ మార్పుల వల్ల ఉల్లి ఎక్కువ కాలం నిలువ ఉంటుందా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే స్పందించిన తమను ఆదుకోవాలని ఉల్లిరైతులు కోరుకుంటున్నారు. పరిస్థితి చూస్తుంటే త్వరలో తెలుగు రాష్ట్రాల్లో కూడా ఉల్లి ధరలు తగ్గే అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే మహారాష్ట్ర నుంచి ఎపి, తెలంగాణకు భారీగా ఉల్లి దిగుమతి అవుతుంది. అందువల్ల అక్కడి పడిపోతున్న ధరల ప్రభావం తెలుగు రాష్ట్రాల్లో కూడా కనిపించే అవకాశాలు ఉన్నాయి అంటున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 173, మృతులు ఒక్కరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,91,756

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 173 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,91,756కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,56,681మంది కోలుకోగా 3193 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,882చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,365కి చేరగా,80,20,637మంది వరకు కోలుకున్నారు. 1,48,552మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69, 06, 449కి చేరింది. అందులో 68,33, 015మంది కోలుకున్నారు. 71,933 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40, 88, 434కి చేరింది. అందులో 40,47, 977మంది కోలుకున్నారు. 40, 356మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,521కి చేరింది.

అందులో 35,72,406మంది కోలు కున్నారు. 38, 080మంది మరణించారు.

# వెనిజులా అధ్యక్షుడికి సౌదీ రెడ్‌కార్పెట్



**దుబాయి, జూన్ 5:** సౌదీ అరేబియాలో అధికార పర్యటనకు వెనిజులా అధ్యక్షుడు నికోలాస్ మాద్యురోను సౌదీ ప్రభుత్వం సాదర స్వాగతం పలికింది. దౌత్యసంబంధాలను మెరుగుపరుచుకునేందుకు వీలుగా అమెరికాతో ఉన్న సంబంధాలనుసైతంపక్కనపెడుతూ సౌదీ వెనిజులా అధ్యక్షుడికి స్వాగతం పలికింది. సౌదీ అధికారులు ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించడంపై సౌదీ అరేబియా అంతర్జాతీయ సదస్సును నిర్వహిస్తోంది. రియాద్‌లో జరిగే ఈ సదస్సుకు అమెరికా మంత్రి అంటోని బ్లింకెన్ సహఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. అమెరికాతో కొన్ని దశాబ్దాలుగా సత్సంబంధాలు కొనసాగిస్తున్న సౌదీ అరేబియాకు ఇటీవలి కాలంలో స్వల్పంగా దెబ్బతిననఆనయి. ఇరాన్‌తోను, సిరియా అధ్యక్షుడు బషర్ అసద్‌తోను సంబంధాలు కొనసాగించడం అమెరికాకు సుతరాము ఇష్టంలేదు. గతనెలలోనే సౌదీ ప్రభుత్వం ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెస్కీని ఆహ్వానించింది. అరబ్ లీగ్ సదస్సులో పాల్గొనేందుకు ఆయన్ను ఆహ్వానించింది. ఆ తర్వాత కొన్ని రోజులకే పాశ్చాత్య దేశాల ఆంక్షలతో కొనసాగుతున్న రష్యా సీనియర్ అధికారిని సైతం ఆహ్వానించింది. జాతీయ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని తాము కొనసాగుతామని సౌదీ చెపుతోంది. ప్రాంతీయ స్థిరత్వంతోపాటు సౌదీ రాజ్యం ప్రతిష్టను కూడా ఇనుమడింపచేసేవిధంగా తమ సంబంధాలుంటాయని చెపుతోంది.

# రష్యా స్వాధీనంలోని ప్రాంతాలపై ఉక్రెయిన్ దాడులు! - వీడియో విడుదల చేసిన రష్యా రక్షణ శాఖ

**క్యీవ్, జూన్ 5:** మాస్కో స్వాధీనంచేసుకున్న ప్రాంతాలపై ఉక్రెయిన్ కొనసాగిస్తున్న దాడులను తీవ్రంగా ప్రతిఘటించినట్లు రష్యా అధికారులు వెల్లడించారు. అయితే ఈ దాడులను ఉక్రెయిన్ నిర్ధారించలేదు. రష్యా రక్షణ మంత్రిత్వశాఖ ఇందుకు సంబంధించి ఒక విడియోనుసైతం విడుదలచేసింది. దక్షిణ ఉక్రెయిన్‌లోని డోనెట్స్క్ ప్రాదేశిక ప్రాంతంలో ఉక్రెయిన్ దాడులు చేసిందని వాటన్నింటినీ తీవ్రంగా ప్రతిఘటించినట్లు వెల్లడించింది. రష్యా అధ్యఓడు వ్లాదిమిర్‌పుతిన్ ఈ ప్రాంతం రష్యా పరిధిలోనిదని ఇప్పటికే ప్రకటించినట్లు తెలిసిందే. 250 మంది ఉక్రెయిన్ సిబ్బంది చనిపోయారని, 16 ఉక్రెయిన్ ట్యాంకులు, మూడు ఇన్‌ఫాంట్రీ యుద్ధ వాహనాలు, 21 సాయుధ వాహనాలను దెబ్బ తీసి నట్లు రష్యా వెల్లడించింది. ఆగ్నేయ ఉక్రెయిన్ లోని ఝపోరిజియా ప్రాదేశికంలో మాస్కో నియమించిన ప్రతినిధిగా వ్లాదిమిర్ రోగోవ్ మాట్లాడుతూ



క్యీవ్ సైన్యం రష్యా సేనలను అధిగమించేందుకు ప్రయత్నించిందని, రష్యా ఆక్రమిత ప్రాంతంలో 400 మీటర్లు చొచ్చుకువచ్చినట్లు వెల్లడించారు. ముందురోజుకంటే ఉక్రెయిన్ భారీ సాయుధ సామగ్రితో దాడులకు పూనుకున్నదని, అయితే తమదళాలు శక్తివంతంగా తిప్పికొట్టాయని ఇప్పటికీ యుద్ధం కొనసాగుతోందని చెప్పారు. ఉక్రెయిన్‌పరంగా రష్యా ప్రకటనపై ఇప్పటివరకూ స్పందించలేదు. ఉక్రెయిన్‌రక్షణశాఖప్రతినిధి మాట్లాడుతూ ఇదంతా రష్యా విషప్రచారమని కొట్టివేసింది. ఉక్రెయిన్ సైన్యం నష్టపోలేదని, యుద్ధంలో ప్రతిఘటనలు తప్పవని ప్రకటించింది. రష్యా స్వాధీనంచేసుకున్న ప్రాంతాలు లూహాన్స్, డోనెట్స్క్‌లతోపాటు 2014లో దాడిచేసి స్వాధీనం చేసుకున్న క్రిమియా ప్రాంతాన్ని సైతం స్వాధీనంచేసుకునేందుకు బహుళ రంగాల దాడులు చేస్తామని ప్రకటించింది. 1100 కిలోమీటర్ల సరిహద్దు వెంబడి నిరంతర దాడులు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాచారం.

# ఇండియన్ ఐడల్‌లో సత్తాచాటిన సిద్దిపేట బిడ్డ

ట్విట్టర్ ద్వారా మంత్రి హరీశ్‌రావు అభినందన



ఇండియన్ ఐడల్ సీజన్-2లో రెండో రన్నర్‌గా నిలిచిన లాస్యప్రియ

**సిద్దిపేట రూరల్, జూన్ 5, ప్రభాతవార్త :** సిద్దిపేటకు చెందిన గుమ్మడిగారి లాస్య ప్రియ ఆహా ఆప్‌లో జరిగిన ఇండియన్ ఐడల్ సీజన్–2లో రెండో రన్నర్‌గా నిలిచి తన సత్తా చాటుకుంది. మొదటి నుంచి పట్టుదలతో తన సంగీత ప్రదర్శన చేస్తూ ప్రేక్షకులను అలరింపజేసింది. ప్రోగ్రాం జరుగుతున్న క్రమంలో మంత్రి హరీశ్‌రావు లాస్యప్రియకు తన ఆశీస్సులతో స్ఫూర్తినిచ్చారు. బాధ్యత, పట్టుదలతో లాస్య ప్రియ ఫైనల్‌కు చేరి సీజన్–2 రెండో రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు తన ట్విట్టర్ వేదికగా అభినందించారు. ఇండియన్ ఐడల్ తెలుగు 2023 సింగింగ్ కాంపిటీషన్‌లో రన్నర్‌అప్‌గా నిలిచిన సిద్దిపేట బిడ్డ లాస్య ప్రియకు అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తెలుగు సంగీతంలోని మాధుర్యాన్ని అద్భుతంగా అవిష్కరించిన గాయకులందరికీ గొప్ప భవిష్యత్ ఉండేలా దీవించాలని భగవంతుడిని వేడుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీసు కొలువుల భర్తీ.. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ పూర్తి

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో జరుగుతున్న కొలువుల భర్తీలో భాగంగా ఇటీవల వెల్లడైన ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీ తా లూకు ఫలితాలకు సంబంధించి కొందరు అభ్యర్థుల విన్నపం మేరకు రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కూడా పూర్తయ్యింది, రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు మొత్తం 1338 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వారికి సంబంధించిన ఈ ప్రక్రియను పోలీసు నియామక మండలి పూర్తిచేసి దీనికి సంబంధించిన ఫలితాలను సోమవారం విడుద ల చేసింది. కాగా పోలీసు కొలువుల భర్తీలో తుది అంకంగా జరిగే సర్టిఫికేట్ల పరిశీలన త్వరలోనే జరగనుందని నియామక మండలి తెలిపింది. ఇందుకోసం అభ్యర్థులకు ముందుగానే సమాచారం ఇస్తామని, ఈలోపు దరఖాస్తులో ఎడిటింగ్, మాడిఫైయింగ్ చేయాల్సి వుంటే అభ్యర్థులు దరఖాస్తు చేయాలని మండలి కోరింది. సర్టిఫికేట్ల ప రిశీలన తరువాత ఇటువంటి వాటికి ఆస్కారం వుండదని మండలి పేర్కొంది.



సమావేశంలో అభివాదం చేస్తున్న జెఎసి ప్రతినిధులు

# 'దళితబంధు'లో మాలలకు అన్యాయం

మాల ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ జి.చెన్నయ్య

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంలో మాలలకు మాల సామాజిక భవనం నిర్మాణం కోసం స్థలం కేటాయించి, నిధులు విడుదల చేసి తక్షణమే పూర్తి చేయాలని అలాగే రెండోవిడత దళితబందులో మాలలకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని మాల ప్రజాసంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో చైర్మన్ చెన్నయ్య అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో వర్కింగ్ చైర్మన్లు భూర్గుల వెంకటేశ్వర్లు, డాక్టర్ మంచాల లింగస్వామి, కరణం కిషన్, గద్ద శ్రీనివాస్, భాను ప్రకాశ్, పేరోజి మహేష్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా చైర్మన్ చెన్నయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మాల సామాజిక వర్గానికి చెందిన మేధావులు, విద్యార్థులు, యువత ,కవులు,కళాకారులు రచయితలు ,నాయకులు ముందు వరసలో ఉండి పోరాడారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం కూడా తెలంగాణ అభివృద్ధి కోసం పాటుపడుతున్న మాలలకు హైదరాబాద్‌లో మాలసామాజిక భవనానికి తక్షణమే రెండెకరాల స్థలం, సరిపడా నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకుల మన్నె శ్రీధర్‌రావు, మేక వెంకన్న, జంగా శ్రీనివాస్, కోతి ఇందిరా, బంగి ఆనందరావు, గాజుల నాగరాజు, బైండ్ల శ్రీనివాస్, శశికాంత్, శివకుమార్, రామాంజనేయులు, రాకేష్, బాపనల్లి ప్రమోద్, గోకుల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, రామకృష్ణ, అంజి తదితరులు

# ఫీజుల రీయింబర్స్‌మెంట్ స్కీంను పునరుద్ధరించాలి

బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** ఇంజినీరింగ్, మెడిసిన్, పీజీ కోర్సులు చదివే బిసివిద్యార్థుల మొత్తం ఫీజుల రింబర్స్‌మెంట్ స్కీంను పునరుద్ధరించాలని, గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న 5వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కాచిగూడలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ అధ్యక్షతన కార్య వర్గ సమావేశాన్ని నిర్వహించారు. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 2008లో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోరాడి ఫీజుల రియింబర్స్‌మెంట్ స్కీంను సాధించుకున్నామని అప్పుడు కాలేజీ కోర్సులకు మొత్తం ఫీజులు చెల్లించే విధంగా ప్రభుత్వం జీవో 18ని జారీ చేసిందన్నారు. దాంతో 2013వరకు ఇంజినీరింగ్, మెడిసిన్, ఎంబిఏ, ఎంసిఏ, పిజి,డిగ్రీ తదితర కోర్సుల ఫీజులు ఎంతుంటే అంత ప్రభుత్వమే భరించేందన్నారు. బిసి విద్యార్థులు పెంచిన ఫీజులు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందిపడుతూ చదువులు మానేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి ఫీజులు మంజూరు చేస్తున్న ప్రభుత్వం బిసి విద్యార్థులకు చెల్లించడానికి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే పూర్తి ఫీజులు మంజూరు చేసి బిసివిద్యార్థులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, సతీష్, నీలవెంకటేష్, నర్సింహ్మా, నరేష్, నిఃల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర విద్యుత్ సరఫరాతో వ్యవసాయం సుభిక్షం

- నాణ్యమైన విద్యుత్‌తో పరిశ్రమల్లో పెరిగిన ఉపాధి అవకాశాలు: మంత్రి నిరంజన్‌రెడ్డి



జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 5, ప్రభాతవార్త:** విద్యుత్ కోతల నుండి నిరంతర విద్యుత్ అందించి వ్యవసాయ, పరిశ్రమల రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం వనపర్తిలో జరిగిన తెలంగాణ విద్యుత్ విజయోత్సవాలకు జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ ప్రభుత్వం అభివృద్ధి పథంలో నిలుస్తున్నదని, ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ కోతలతో రైతులు వినియో గదారులు అనేక సమస్యలు ఎదుర్కొనే వారని, ప్రస్తుతం నిరంతరం విద్యుత్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుతుందని మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డాక విద్యుత్ ఉత్పత్తి సరఫరా, పంపిణీ వ్యవస్థలను విస్తరించడానికి ప్రభుత్వం రూ.97,321 కోట్లు ఖర్చు చేసిందన్నారు. గృహ, వాణిజ్య పరిశ్రమల రంగానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నదని తెలిపారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పరిశ్రమలు అభివృద్ధితో పాటు ఉద్యోగ అవకాశాలు పెరిగాయని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం గృహ, వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు 24 గంటల విద్యుత్ సరఫరా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయానికి ఉచితంగా కరెంటు సరఫరా అందిస్తున్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేశాఖలో 3.12 లక్షల ఉద్యోగాలు ఖాళీ

**దక్షిణ మధ్య రైల్వేలోనే 30వేల పోస్టులు..**

**భర్తీ చేయకపోవడంతో ఉద్యోగులపై పెరుగుతున్న ఒత్తిడి**

**ఉద్యోగాల భర్తీ కోరుతూ రైల్వే మంత్రికి వినోద్‌కుమార్ లేఖ**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 5:** రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఆయన లేఖ రాశారు. దేశంలో వ్యాప్తంగా రైల్వే శాఖలో 3.12 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ఒక సౌత్ సెంట్రల్ రైల్వే కీలక విభాగాలలోనే 30వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ఇతర విభాగాల్లో ఇంకా అనేక ఖాళీలు ఉంటాయని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. రైల్వే శాఖలో ఉద్యోగాల ఖాళీల వల్ల ప్రస్తుతం పని చేస్తున్న సిబ్బందిపై పని ఒత్తిడి పెరుగుతోందని, దీని వల్ల పలు ప్రమాదాలు,అనర్థాలకు దారి తీస్తోందని వినోద్ అన్నారు. రైల్వే శాఖలో సౌత్ సెంట్రల్ రైల్వే ప్రయాణీకులు, సరకుల రవాణా ద్వారా అధిక ఆదాయం సమకూరుస్తు కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌లతో పాటు కొంత భాగం కర్ణాటక, మహారాష్ట్రలతో సౌత్ సెంట్రల్ రైల్వే సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో కీలకమైన ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, టికెట్ కలెక్టర్స్, స్టేషన్ మాస్టర్స్,లోకో మోటీవ్ పైలట్స్,ట్రాక్ మెంటేనర్స్,టెక్నికల్ స్టాఫ్‌చ,ఇతర పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. నిరంతరంగా రైల్వే ట్రాక్స్ ను, సిగ్నల్ లైటింగ్స్ ను పర్యవేక్షణ చేసేందుకు తగిన స్థాయిలో సిబ్బంది లేని కారణంగా ప్రమాదాలకు చోటు కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చాలీ చాలని ఉద్యోగులు ఉన్న ప్రస్తుత తరుణంలో, ఉన్న సిబ్బందిపై పని ఒత్తిడి పెరుగుతోందని,దీంతో వారు మానసికంగా కృంగి పోతున్నారని తెలిపారు. రైల్వేశాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని నిరంతరం వృత్తి శిక్షణ శిబిరాలు నిర్వహించాలని, ఉద్యోగులకు ఇన్సెంటివ్‌లు ఇచ్చి ప్రోత్సహించాలని, రైలు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని రైల్వే మంత్రి వైష్ణవ్‌కు రాసిన లేఖలో వినోద్‌కుమార్ సూచించారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి పద్మశ్రీ కొలకలూరి

- మాజీ సిజెఐ జస్టిస్ ఎన్.వి.రమణ
- ఇనాక్‌కు జీవనసాఫల్య పురస్కారం, స్వర్ణకంకణ ప్రదానం



కొలుకలూరి ఇనాక్‌కు జీవనసాఫల్య పురస్కారం, స్వర్ణకంకణ ప్రదానం చేస్తున్న జస్టిస్ ఎన్.వి.రమణ, కె.వి.రమణాచారి, సారిపల్లి, బుద్ధప్రసాద్ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 5, ప్రభాతవార్త :** పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ కవి, నవలాకారుడు, నాటక నాటిక రచయిత, కథా విమర్శకుడు, అనువాదకుడు, పరిశోధకుడు లాంటి ఎన్నో గొప్ప లక్షణాలు కలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి, తన భావాలను నిస్సంకోచంగా వెల్లడించేవారని, ఇలాంటి మహోన్నత వ్యక్తులు చాలా అరుదన్న భారతదేశ సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ ఆయన నా అక్షరాలే నా ఆస్తులన్నారని, తన రచనలు తన కన్నీరుగా అభివర్ణించారంటే వెనుకవున్న ఆర్ధత, విస్పృహ, నిస్సహాయతలను గుర్తించవచ్చునన్నారు. ఇనాక్ జీవితానుభవాలను రంగరించి చేసిన రచనలు తెలుగువాడి జీవితాన్ని స్పృశిస్తాయన్నారు. అణగారిన నిరుపేద కుటుంబంలో పుట్టి ఆచార్య స్థాయికి ఎదిగిన ఇనాక్ వ్యక్తిత్వంగా కూడా సామాజిక, ఆర్థిక అసమానతలు, దుష్ప్రభావాలను అడుగడుగునా చవిచూశారన్నారు. ఇనాక్ రచనలు అస్పృశ్యగంగ, సర్కార్‌గడ్డి, ఊరుబావి కథానికలు అణగారిన వర్గాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని దళితుల అగచాట్లు కళ్లకుకట్టినట్లు కనిపిస్తాయని, ఆయన ఆశించిన ప్రజల మధ్య వివక్షణ రహితం ఫలించక నేటికీ కొనసాగుతుండడం సిగ్గుచేటని అభిప్రాయపడ్డారు. ఆచార్య కొలకలూరి ఇనాక్‌కు జీవితసాఫల్య పురస్కారం, స్వర్ణకంకణ ప్రదానం చేయడం ఎంతో శ్లాఘనీయమని, ఎంతో సబబుగా ఉందని ఇనాక్‌కు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. కె.వి.రమణాచారి అధ్యక్షోపన్యాసంలో చైతన్య సాహితీమూర్తి పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్‌కి స్వర్ణకంకణ ప్రదానమంటే ఈ తెలుగునాట ఉన్న భావుకలకు భవ్యమైన దినమని, సాహితీమూర్తులందరికీ వసంతవు, శరత్ ఋతువు రాకతో సమానమని అభిప్రాయపడ్డారు. ఎంతో కష్టపడి పైకివచ్చి చదువుకొని, తానొక విద్యావంతుడై, కవి, భావకుడై, రచయిత అయి, సాహిత్యమూర్తయి ఎంతోమంది విద్యార్థులతోపాటు తన కుటుంబానంతటిని సాహితీ సేద్యం చేయిస్తున్న మహనీయుడు ఇనాక్ అని కొనియాడారు. ఆయన వివిధరంగాల్లో నిష్ణాతులైన వారికి తన కుటుంబ పెద్దల పేరుమీద పురస్కారాలు అందించడం హర్షదాయకమని అన్నారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో సోమవారం రాత్రి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన భారతదేశ సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ సభాప్రారంభకుడు సారిపల్లి కొండలరావు, విశిష్ట అతిథులు ఆంధ్రప్రదేశ్ శాసనసభ పూర్వ ఉపసభాపతి డా. మండలి బుద్ధప్రసాద్, ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతి పరీక్షా విభాగం పీఠాధిపతి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, నిర్వాహక సంస్థ అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, సమైక్య ఏపి పూర్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు తదితరులతో కలిసి ప్రముఖ సాహిత్యవేత్త, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్‌ను ఘనంగా సత్కరించి జీవన సాఫల్యం పురస్కారం, స్వర్ణకంకణ ప్రదానం చేశారు. అనంతరం మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఇనాక్ తెలుగు సాహిత్యంలో అన్ని పార్శ్వాలను స్పృశించారని, అన్ని ప్రక్రియల్లో తన అద్వితీయ ప్రతిభను కనబరిచారని, ఆయనకు మరిన్ని సత్కారాలు, గుర్తింపులు రావాలని కోరుకున్నారు. తదుపరి మాధవరావు, ఓలేటి తదితరులు ప్రసంగించారు. సభకుముందు వర్ధమాన గాయకులచే స్వర్ణయుగ సినీసంగీత సంబరం విచ్చేసిన అశేష ప్రేక్షకులు, ఔత్సాహికులను ఎంతగానో అలరించి సినీసంగీత లోకంలో విహరింపజేశాయి.

# అంబేద్కర్ విగ్రహం ముందు ఉద్యమ కళాకారుల భిక్షాటన

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త :** ఉద్యమంలో కాళ్లకు గజ్జలు కట్టి ఆడిపాడిన తమను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు వినూత్న నిరసనకు దిగారు. ట్యాంక్‌బండ్‌పై ఉన్న 125 అడుగుల ఎత్తైన అంబేద్కర్ విగ్రహం ముందు పాటలు పాడి, భిక్షాటన చేశారు. ఉద్యమంలో పాల్గొన్న నిజమైన కళాకారులకు కాకుండా తెలంగాన సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ తమ అనుచరులకు ఉద్యోగాలు ఇప్పించుకున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంపై సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లినా ఆయన తమను పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం వస్తుందని గత ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్నామని, కుటుంబ పోషణ కూడా భారమైందని ఉద్యమ కళాకారులు కన్నీరు పెట్టుకున్నారు. ఇప్పుడైనా ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవ తీసుకొని మిగిలిన 350 మంది ఉన్న కళాకారులకు ఉద్యోగాలు కేటాయించాలని వారు వేడుకున్నారు. లేనిపక్షంలో ఏ పాటతో అయితే స్వరాష్ట్రం సాధించుకున్నామో..అదే పాటతో బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పాటలు పాడి తగిన గుణపాఠం చెబుతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నిత్య కోతల నుంచి నిరంతర వెలుగులు

## దేశంలోనే రికార్డ్ స్థాయిలో రాష్ట్రంలో విద్యుత్ సరఫరా

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న బోయినపల్లి వినోద్‌కుమార్

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 6, ప్రభాతవార్త:** నిత్య కోతల నుంచి నిరంతర వెలుగులు అందిస్తూ రాష్ట్రంలో విద్యుత్ ప్రస్థానం విజయవంతంగా కొనసాగుతోందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల విద్యుత్ ప్రగతి వేడుకల్లో వినోద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే రికార్డు స్థాయిలో తెలంగాణలో విద్యుత్ సరఫరా జరుగుతోందని తెలిపారు. గృహ, వాణిజ్య, పరిశ్రమలు, వ్యవసాయం సహా అన్ని రంగాలకు 24 గంటల పాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని ఇది తెలంగాణ సాధించిన ఘనత అన్నారు. సమైక్య రాష్ట్రంలో విద్యుత్ నిర్లక్ష్యానికి గురైందని తెలంగాణ వచ్చాక అనేక విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నిర్మించి ఎంతో పురోగతి సాధించామని తెలిపారు. కొత్తగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సబ్ స్టేషన్‌లు, కొత్త లైన్‌లు నిర్మించడంతో రాష్ట్ర తలసరి విద్యుత్ వినియోగం 2140 యూనిట్లకు చేరిందని ఇది జాతీయ సగటు 1255 కంటే 70 శాతం అధికమని వివరించారు. సోలర్ పవర్ జనరేషన్‌లో దేశంలోని అగ్రగామి రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం ఒకటని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వ్యవస్థలను విస్తరించడానికి, పటిష్టం చేయడానికి కోట్లాది రూపాయలు వెచ్చించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి లాంటి బహుళ ఎత్తిపోతల ప్రాజెక్టుల విద్యుత్ డిమాండ్ మేరకు 6,436 మెగావాట్ల విద్యుత్ సరఫరా వ్యవస్థను నిర్మించడమే కాకుండ నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టులకు అవసరమైన డిమాండ్ కోసం 6,454 మెగవాట్ల విద్యుత్ సరఫరా వ్యవస్థల నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి రక్షణకు అందరం మొక్కలు నాటాలి

**పర్యావరణ దినోత్సవం సందర్భంగా**

**కోకాపేట్‌లో మొక్కలు నాటిన సిఎం కెసిఆర్**



ప్రపంచ పర్యావరణ దినోత్సం సందర్భంగా కోకాపేట్‌లో మొక్కలు నాటుతున్న సిఎం కెసిఆర్

**హైదరాబాద్ (నార్సింగి), జూన్ 5, ప్రభాతవార్త :** సృష్టి మనుగడకు మూలమైన ప్రకృతిని పది కాలాల పాటు కాపాడుకున్నప్పుడే భావి తరాలు సుఖ సంతోషాలతో ఉంటాయని, అందుకే మనమందరం మొక్కలు నాటుదామని సీఎం కేసీఆర్ పిలుపు నిచ్చారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని కోకాపేటలోని హెచ్ఎండిఏ లే అవుట్ నియోపోలీస్‌లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఫౌండర్, ఎంపి సంతోష్ కుమార్, అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ డాక్టర్ ప్రభాకర్‌లు అందించిన మొక్కను సీఎం కేసీఆర్ నాటారు. తెల్లాపూర్ హెచ ఎండిఏ నర్సరీలో పెంచిన మూడేళ్ల వయసున్న 7.5అడుగులున్న 'పొన్న' మొక్కను నాటి వర్మీ కంఫోస్టు ఎరువును వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పచ్చదనంను పెంచడం, పర్యావరణ పరిరక్షణలను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. మానవులు చేసిన తప్పిదాల వల్లనే నేడు పంచ భూతాల్లో భాగమైన నీరు, ప్రాణ వాయువులను కొనే దుస్థితి దాపురించిందన్నారు. ప్రకృతిని మనం కాపాడుకుంటే ప్రకృతి మనలను కాపాడుకుంటుందన్నారు. తెలంగాణలో హరితహారం ద్వారా నాటిన మొక్కల వలన నేడు పచ్చదనం పెరిగి జీవ వైవిధ్యం పరిఢవిల్లుతుందన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత 7.7శాతం అడవులు పెరిగాయని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక వెల్లడించిందన్నారు. సోలార్ పవర్ ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రెండో స్థానలో ఉందన్నారు. హరితహారం ద్వారా 273.కోట్ల మొక్కలు నాటడం ప్రపంచంలోనే అతిపెద్ద మానవ ప్రయత్నంగా రికార్డులకెక్కడం, సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదికలో పర్యావరణ పరిరక్షణలో తెలంగాణకు ప్రథమ స్థానం దక్కడం వంటి విజయాలన్నీ పర్యావరణ పరిరక్షణ పట్ల మనకున్న నిబద్దతతకు నిదర్శనమన్నారు. పర్యావరణహిత రాష్ట్రాన్ని ఆవిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి కేశవరావ్, మంత్రులు సబితారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, హెచ్ఎండిఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనమా? సిబ్బంది చేతివాటమా?

## సహకార బ్యాంక్‌లో 8 లక్షల నగదు మాయం

## వివరాలు సేకరించిన క్లూస్ టీం.. విచారిస్తున్న పోలీసులు

**గరిడేపల్లి, జూన్ 5, ప్రభాతవార్త :** మండలంలోని కీతవారిగూడెంలో సహకారబ్యాంక్‌లో క్యాష్ కౌంటర్‌లో ఉన్న సుమారు 8లక్షల రూపాయల బెండల్ మాయమైంది.బ్యాంక్ వెనుక గదిలో ఉన్న కిటికి చువ్వలు తొలగించి ఉన్నాయి. దీంతో గుర్తుతెలయని వ్యక్తి దొంగతనానికి పాల్పడ్డట్లు భావిస్తున్నారు. శనివారం సాయంత్రం బ్యాంక్ క్యాషియర్ లాకర్ నుంచి తెచ్చిన 8లక్షల రూపాయలు క్యాష్ కౌంటర్‌లో ఉంచి బ్యాంక్‌కు తాళాలు వేసి వెళ్లిపోయారు. ఆదివారం సెలవు కావటంతో బ్యాంక్ తీయలేదు. సోమవారం ఉదయం బ్యాంక్ తెరిచి చూడగా



సహకారబ్యాంక్ కార్యాలయం

క్యాష్ కౌంటర్ ఓపెన్ చేసి ఉండటంతో గమనించిన క్యాషియర్ బ్యాంక్ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు.తెరిచి ఉంచిన క్యాష్ కౌంటర్ నుంచి 8లక్షల రూపాయల బెండల్ ఒకటి మాయమైంది. ఇతర సొరుగులలో ఉన్న రెండువేల రూపాయల నోట్లు, 5వందల రూపాయల నోట్లు అలాగే ఉన్నాయి. ఇవి కూడా సుమారు లక్షకు పైగా ఉన్నాయి. కాని దొంగతనానికి పాల్పడిన వ్యక్తి కేవలం 8లక్షల రూపాయల బెండల్ మాత్రమే తీసుకె ళ్లడం పలు అనుమానాలకు తావిస్తుంది. కిటికి తలుపులు కూడా వేయకపోవడంతో అడ్డంగా ఉన్న చువ్వలను తొలగించి దానిలోంచి వచ్చినట్లుగా ఆనవాల్లు ఉన్నాయి. అయితే కిటికి చువ్వలు తొలగించిన సమయంలో గొడలకు, కిటికి చెక్కలకు ఎలాంటి గీతలుకాని దెబ్బలుగాని కనిపించకపోవడం కూడా అనుమానాలకు తావిస్తున్నాయి. శనివారం దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం బ్యాంక్‌కు తాళాలువేసి వెళ్లి పోయారు. అయితే భద్రత కలిగివున్న లాకర్ నుంచి 8లక్షల రూపాయలు సాదారణంగా ఉపయోగించే క్యాష్ కౌంటర్‌కి ఎందుకు తీసుకొచ్చినట్లు.? క్యాష్ తీసుకురావడానికి కారణాలు తెలియాల్సి వుంది. క్లూస్‌టీం వివరాలు సేకరించింది.

**సిసి కెమెరాలు లేవు**

సహకార బ్యాంక్ రైతులతో నగదు లావాదేవిలు నిర్వహిస్తున్నప్పటికి బ్యాంక్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయలేదు. బడ్జెట్ లేకపోవడంతో సిసి కెమెరాలు ఏర్పాటుచేయలేదని బ్యాంక్ సిబ్బంది పేర్కొనడం గమనార్హం. ఈవిషయంపై గరిడేపల్లి ఎస్ ఐ వెంకటరెడ్డిని వివరణ కోరగా బ్యాంక్‌లో 8లక్షలు మాయమైన విషయం వాస్తవమేనని తెలిపారు. ఈసంఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపడుతున్నామని, సంఘటనపై పలు అనుమానాలున్నాయని వివిధ కోణాల్లో విచారణ జరుపుతన్నట్లు తెలిపారు. గతంలో పలుసార్లు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించినపప్టటికి సిసి కెమెరాలు పెట్టలేదని తెలిపారు.

# విద్యుదాఘాతంతో 32 గొర్రెలు మృతి

## 3లక్షల 50 వేల నష్టం

**నర్సాపూర్, జూన్ 5, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌తో 32 గొర్రెలు మృతి చెందిన సంఘటన నర్సాపూర్ పట్టణంలోని జగన్నాథరావు కాలనీలోని గొర్రెల షెడ్ లో సోమవారం చోటు చేసుకుంది. ఈసంఘటన వివరాలు బాధితుడి కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నర్సాపూర్‌కు చెందిన ఎద్దుపెద్ద మల్లేష్ యాదవ్ 2 వందల గొర్రెలను మేత మేపుతూ రాత్రి కాగా నే నర్సాపూర్‌లోని జగన్నాథ రావు కాలనీలో గల గొర్రెల షెడ్ లో ఉంచుతాడని తెలిపారు. కాగా గత రాత్రి ప్రమాద వశాత్తున విద్యుత్ షాక్ తగిలి షెడ్ లో ఉన్న 32 గొర్రెలు విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి.ఈ 32 గొర్రెలు మృతి చెందడంతో బాధితుడు పెద్ద మల్లేష్‌యాదవ్ కు సుమారు 3 లక్షల 50 వేలు నష్టం కలిగింది. దీంతో బాధితుడు 3 లక్షల 50 వేల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు నర్సాపూర్ పశుసంవర్ధక శాఖ ఏడి జనార్ధన్‌రావు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన గొర్రెలను పరిశీలించి పరీక్షలు నిర్వహించి పంచనామా చేశారు. విద్యుత్ షాక్ తగిలి ఈ గొర్రెలు మృత్యువాత పడ్డాయని ఆయన నిర్ధారించారు.

# నగల కోసం వృద్ధురాలి హత్య

## రూ. 14 లక్షల విలువైన బంగారు ఆభరణాలు చోరీ

## ఇంటిపక్క వారే నిందితులు

**హైదరాబాద్ (హాయత్‌నగర్), జూన్ 5, ప్రభాతవార్త:** ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న వృద్ధురాలిని హత్యచేసి ఆమెఒంటిపైనున్న 14 లక్షల విలువైన 23 తులాల బంగారు ఆభరణాలను అపహరించుకు పోయిన సంఘటన హాయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కాగా... సంఘటన జరిగిన 24 గంటల్లోపు పోలీసులు నిందితులను అరెస్టుచేసి సొత్తును స్వాధీనం చేసుకున్నారు. డీసీపీ సాయిశ్రీ, ఏసీపీ పురుషోత్తంరెడ్డి, హాయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, మృతురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు... తుర్కయాంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్ గ్రామానికి చెందిన సంరెడ్డి



సత్తెమ్మ (ఫైల్)

సత్తెమ్మ(82)కి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్దకుమారుడు సంరెడ్డి బాల్‌రెడ్డి వనస్థలిపురం ఎఫ్‌సీఐ కాలనీలో ఉంటుండగా... చిన్నకుమారుడు విదేశాలలో ఉంటున్నాడు. ఇద్దరు కుమార్తెలు రమణ, రాధికలకు వివాహాలు జరిగాయి. సత్తెమ్మ స్వంత గ్రామంలోనే ఒంటరిగా ఉంటూ కుమారులు, కుమార్తెల వద్దకు అప్పుడప్పుడు వెళ్లి వస్తుంటుంది. పెద్దకుమారుడు బాల్‌రెడ్డి వియ్యంకుడు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కుమార్తె వివాహం శనివారం రాత్రి శంషాబాద్‌లో జరిగింది. ఆ వివాహానికి వెళ్లిన సత్తెమ్మ వివాహానంతరం శనివారం రాత్రి వనస్థలిపురం హుడాసాయినగర్‌లో ఉండే పెద్దకుమార్తె రమణ ఇంటికి వెళ్లి అక్కడే పడుకుంది. ఆదివారం ఉదయం అల్లుడు రవీందర్‌రెడ్డి డ్రైవర్ శివ ఆమెను తొర్రూర్‌లో వదిలి వెళ్లిపోయాడు. రాత్రి వరకు ఇరుగుపొరుగు వాళ్లతో మాట్లాడిన ఆమె అనంతరం 10 గంటల తరువాత ఇంట్లోకి వెళ్లి నిద్రపోయింది. సోమవారం ఉదయం 7.30 గంటల సమయంలో దగ్గరి బంధువులు శుభకార్యం విషయం చెప్పడానికి సత్తెమ్మ ఇంటికి వెళ్లగా... ప్రధాన ద్వారం మూసి ఉంది. సత్తెమ్మను పిలిచినా పలకకపోవడంతో పక్కనున్న మరో ద్వారావైపు వెళ్లగా అది తెరిచిఉంది. లోపలికి వెళ్లిచూడగా సత్తెమ్మ విగతజీవిగా పడిఉంది. వెంటనే విషయాన్ని కుమారుడు బాల్‌రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అతను తొర్రూర్ చేరుకుని పరిశీలించి చూడగా... ఆమె ఒంటిపై బంగారు ఆభరణాలు కన్పించలేదు. తలకు ఎడమవైపున గాయం కన్పించింది. మెడ ముందు భాగంలో కోసుకుపోయి ఉంది. దుండగులు తన తల్లిపై దాడిచేసి గాయపరిచి హత్యచేసి బంగారు ఆభరణాలను అపహరించుకుపోయినట్లు బాల్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బీరువాలోని బంగారం ఇతర నగదును దుండగులు తీసుకువెళ్లక పోవడం గమనార్హం. బంగారం తీసుకుని తన తల్లిని హత్య చేయకుండా ఉండాల్సింది అంటూ బాల్‌రెడ్డి కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగించారు. డాగ్‌స్క్వాడ్‌లను పిలిపించి ఆధారాలు సేకరించారు.

### బంగారం దోచుకోవాలన్న పక్కా ప్రణాళికతో ..

సత్తెమ్మ హత్యను సీరియస్‌గా తీసుకున్న పోలీసులు అనుమానితులను పట్టుకుని తమదైన శైలిలో విచారించగా నిందుతలు నేరాన్ని అంగీకరించారు. అదే గ్రామంలో సత్తెమ్మ పక్కింట్లో ఉండే ఎండ్ల రాకేష్, గుండపాటి లలితలు బంగారు ఆభరణాల కోసమే హత్యకు పాల్పడినట్లు పోలీసులు వివరించారు.




# ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జెనిటిక్స్ క్యాంపస్‌లో 2కె వాక్, గ్రీన్ ఇండియా చాలెంజ్

## పాల్గొన్న ఎంపి సంతోష్‌కుమార్, ఎమ్మెల్యే దానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని సోమవారంనాడు బేగంపేట ఇనిస్టిట్యూట్ ఆఫ్ జెనిటిక్స్ క్యాంపస్‌లో 2కె వాక్,గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త,ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటిన అనంతరం ఎంపీ సంతోష్‌కుమార్ 2కె వాక్ ప్రారంభించారు. కార్యాక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీసీ కమిషన్ సభ్యుడు కిషోర్ గౌడ్, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ రవీందర్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ జెనిటిక్స్ డైరెక్టర్ విజయలక్ష్మి,విద్యార్థులు, గ్రీన్ ఇండియా చాలెంజ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉత్తమ పంచాయతీగా ఎంపికైన పర్లపల్లి

## అవార్డు అందుకున్న సర్పంచ్ మాదాడి భారతి నర్సింహారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 5:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాసస్థలో ప్లాస్టిక్ వేస్ట్,లిక్విడ్ అండ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ విభాగాల్లో పరిశుభ్రత, పచ్చదనం విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పర్లపల్లి గ్రామం రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డుకు ఎంపికైంది. సనత్‌నగర్‌లోని తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యాలయలో మంత్రులు అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా పర్లపల్లి గ్రామ సర్పంచ్ మాదాడి భారతి నర్సింహారెడ్డి అవార్డు అందుకున్నారు.

# రూ.97,321 కోట్లతో విద్యుత్ అభివృద్ధి

## జెన్‌కో, ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** తెలంగాణలో 97,321 కోట్ల రూపాయల వ్యయంతో కొత్త విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సరఫరా, పంపిణీ వ్యవస్థల నిర్మాణాలు పూర్తి చేసినట్లు జెన్‌కో, ట్రాన్స్‌కో సిఎండి డి ప్రభాకర్‌రావు తెలిపారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హైదారాబాద్‌లోని విద్యుత్ సౌధలో జాతీయ పతాకం ఎగురవేశారు. తదుపరి మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్ ఇస్తుండటం వల్ల పారిశ్రామిక, వాణిజ్య పెట్టుబడులకు తెలంగాణ గమ్యస్థానంగా మారిందన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో అగ్రశ్రేణి రాష్ట్రంగా ఎదిగిందని తెలిపారు. ఎన్నో సవాళ్లను అధిక మించి పల్లెలు, పట్టణాలు అనే బేధం లేకుండా గృహ, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులందరికీ 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. అలాగే రాష్ట్రంలోని 28 లక్షల వ్యవసాయదారులకు సైతం నిరంతరం కరెంటు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెఎండి, డైరక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్న పత్తి

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త :** తెలంగాణలో పత్తి సీజను ముగింపు దశకు చేరుకుంటోంది. దీంతో వాటి ధరలు ఒక్కసారిగా ధర పెరిగింది. క్వింటాలుకు 7,800 రూపాయల వరకూ కొనుగోలు చేస్తుండగా, పక్క రాష్ట్రాల్లో 8,300 రూపాయల ధర పలుకుతోంది. అయితే ఇప్పటికే చిన్న, సన్నకారు రైతులు తమ పంటను విక్రయించారు. కానీ పెద్ద ఎత్తున నిల్వ చేసిన పెద్ద రైతులు మాత్రం పత్తిని ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. రాష్ట్రంలోని నల్లగొండ, భువనగిరి, సూర్యాపేట్ తదితర జిల్లాల నుండి పత్తిని ఇతర రాష్ట్రాలకు తలిస్తున్నారు. క్వింటాలుకు 500 నుండి 800 రూపాయల వరకూ లాభం వస్తుండటంతో ఇతర రాష్ట్రాల వ్యాపారులు వీటిపై దృష్టిసారించారు. ప్రధానంగా గుజరాత్, రాజస్థాన్‌లో జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లులు ఎక్కువగా ఉన్నాయి.

# పురపాలనలో పౌరుల భాగస్వామ్యం లేకపోతే మార్పు సాధ్యం కాదు

**ప్రతి శనివారాన్ని రీతింగ్ రోజుగా పాటిద్దాం**
**సోలార్ ఉత్పత్తిలో దేశంలో రెండో స్థానం**
**పురపాలక శాఖ మంత్రి కెటిఆర్**
**ఆస్కిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం**

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** పురపాలనలో పౌరుల భాగస్వామ్యం లేకపోతే మార్పు సాధ్యం కాదని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. సోమవారం ఖైరతాబాద్‌లోని అడ్మినిస్ట్రేటీవ్ కాలేజ్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో మంత్రి కెటిఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల క్రితం హైదరాబాద్ నగరం గురించి, రాష్ట్ర భవిష్యత్తు గురించి, పాలన దక్షత గురించి అనేక అనుమానాలు వ్యక్తం అయ్యాయన్నారు. పదో సంవత్సరంలో అడుగుపెట్టిన తెలంగాణ రాష్ట్ర ఈ రోజు దేశంలో అనేక రంగాల్లో దేశానికి ఒక దిక్సూచిగా మారిందన్నారు. పర్యావరణ పరిరక్షణలో తెలంగాణ రాష్ట్ర అగ్ర భాగంలో ఉందని, సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సంస్థ తెలిపిందన్నారు. రాష్ట్ర ప్రజలుగా ఇది మనందరికి ఎంతో గర్వకారణం అన్నారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని రంగాల్లో, అన్ని అంశాల్లో తనదైన ముద్ర వేయగలిగారు. హైదరాబాద్ నగరం ఇప్పటికే అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కానీ గ్లోబల్ సిటీగా మారాలంటే అనేక అంశాల్లో మరింత పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా మా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

పురాపాలనతో పాటు అనేక అంశాలలోన మాతో పనిచేస్తున్న ఆస్కి సంస్థకు దన్యవాదాలు తెలిపారు. ఇల్లు మాత్రమే నాది, నగరం నాది కాదు అనే బాధ్యతారాహిత్యం ప్రజల్లో ఉన్నన్ని రోజులు ఎన్ని నిధులు ఖర్చు పెట్టిన నగరం సంపూర్ణంగా మారదన్నారు. నగరంలోన రోడ్లతో పాటు అనేక అంశాల్లో ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టిందన్నారు. రెడ్యూస్, రీ సైకిల్, రియూస్ అనే ట్రిపుల్ ఆర్ మంత్రం ఉందన్నారు. దీన్ని విస్తృతంగా ఆచరణలోకి తీసుకు వచ్చినప్పుడే పట్టణాలు మార్పు సాధ్యమవుతుందన్నారు. ప్రతి శనివారాన్ని రీతింగ్‌న రోజుగా పాటిద్దాం అన్నారు. జనరేట్‌చేసిన 2014తో పోలిస్తే హైదరాబాద్ నగరంలో చెత్త సేకరణ, రీ సైక్లిలింగ్ అనేక రెట్టు పెరిగిందన్నారు. 141 పురపాలికల్లో రూ.178 కోట్ల రూపాయలతో బయోమైనింగ్ ప్రారంభించామని, మానవ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లను కూడా ఏర్పాటు



చేస్తున్నామన్నారు. ఇంత పెద్ద ఎత్తున దేశంలో ఈ రాష్ట్రంలో జరగడం లేదన్నారు. భారతదేశంలోని వందశాతం వాటర్‌ని రీసైక్లింగ్ చేస్తున్న నగరంగా హైదరాబాద్ త్వరలో మార బోతుందన్నారు. సోలార్ ఉత్పత్తిలో దేశంలో రెండో స్థానంలో ఉన్నామన్నారు.

# బిఆర్ఎస్‌తో నేరవేరని తెలంగాణ ఆకాంక్ష

- కెసిఆర్‌కు మూడు చెరువులు నీళ్లు తాగిస్తా
- సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**అచ్చంపేట, జూన్ 05 ప్రభాతవార్త:** త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర ప్రజలు కలలు కన్న అకాంక్షను తెలంగాణ ప్రభుత్వం కాటిలో కలిపి ప్రజల జీవితాలతో చెలగాట మాడుతోందని, ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా నిరుద్యోగ యువకుల జీవితాలతో ఆడుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, కేసీఆర్ ప్రభుత్వానికి రానున్న 4 నెలల్లో మూడు చెరువుల నీరు తాపించి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళఖాతంలో తొక్కిస్తామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం అచ్చంపేట నియోజకవర్గంలో కొనసాగుతున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బంగాళఖాతంలో కలుపాలంటూ కేసీఆర్ మాట్లాడిన మాటలు హాస్యస్పదంగా ఉన్నాయని, 10ఏళ్లలో రాష్ట్రాన్ని దొచుకొని తిన్నందుకే ఓటమి భయంతో కేసీఆర్ మాటలకు అర్థం లేదన్నారు. అధికారం ఉందని విర్రవిగుతున్న కేసీఆర్‌కు 2023-24 ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీని బంగాళఖాతంలో పడేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. పోలీసులు లేకుండాప్రజలతో మమేకమై అదిలాబాద్ నుంచి అచ్చంపేట వరకు పాదయాత్ర చేస్తూ ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని ప్రభుత్వాలు మాట్లాడుతున్న మాటలను విని బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలుపుతారని నమ్మకం ఉందని ఆయన జోస్యం చెప్పారు. పోలీసుల పడగ నీడలో భయం భయంగా బ్రతికిన తెలంగాణ సమాజం ఇక అలా బ్రతకలేమని, పిడికిలి బిగించి తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారని, నేను పోలీసులు లేకుండా ప్రజల మధ్య తిరిగినట్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు పోలీసులు లేకుండా, ముందస్తు అరెస్ట్‌లు చేయకుండా నేడు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా సభకు వచ్చి వెళ్తే అర్థమవుతుంది. ఎవరిని బంగాళఖాతంలో ప్రజలు తొక్కడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంట్ పోతుందని చెప్పడం విడ్డూరంగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పూర్తి చేసిన ప్రాజెక్టుల ద్వారా కేసీఆర్ కరెంట్ ఇస్తున్న విషయాన్ని గుర్తించుకోవాలని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 ఏళ్లలో ఒక్క విద్యుత్ పరిశ్రమనైనా ప్రారంభించారా అని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రొడక్షన్‌లో ప్రారంభం కాలేదని, భద్రాద్రి పవర్‌ప్లాంట్ ట్రయల్ రన్‌లో నడుస్తుందని, రాష్ట్ర పునర్వీభజన చట్టంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆంధ్రా ప్రాంతంలో ఉత్పత్తి చేసే పరిశ్రమల నుంచి విద్యుత్ ఇవ్వాలని సోనియాగాంధీ చట్టంలో రాయించడం వల్లనే తెలంగాణలో కరెంట్ కోతలు లేవనే విషయాన్ని గుర్తించాలని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ వస్తే దళితబంధు రాదని చెప్పడం కేసీఆర్ దిగజారుడు తనానికి నిదర్శనమని, గత బడ్జెట్‌లో 17700కోట్ల దళితబంధు కేటాయించి ఏడాది పూర్తైన ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా చట్టసభను అవమానించింది మీరు కదా అని ఆయన ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి ఆ చట్టాన్ని నిర్వీర్యం చేసింది మీరు కదా అని, రైతు బంధు అందించి గొప్పలు చెప్పుకోవడం సరైంది కాదని, రైతుబంధు పథకంతో సన్న, చిన్న కారు రైతులు అభివృద్ధి చెందుతున్నారని ప్రగల్భాలు పలకడం కాదని, వేల ఎకరాలు ఉన్న మీ బీఆర్ఎస్ నాయకులు కోట్లకు పడగలు ఎత్తుతున్నారే తప్ప సన్న,చిన్న కారు రైతులు ఎక్కడ అభివృద్ధి చెందారని ఆయన ప్రశ్నించారు. సబ్సిడీ విత్తనాలు, పాలీ హౌస్, స్పింక్లర్లు, ఇరిగేషన్ ఇచ్చే సబ్సిడీల్లో కోతలు విధించి రైతులను దగా చేస్తున్నది మీరు కదా అని ఆయన ప్రశ్నించారు. 30 నెలల్లో కూర్చీ వేసుకొని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేస్తామని, ఏడేళ్లు గడిచిన పిల్ల కాల్వ కూడా తీయకుండా ఏ మొఖం పెట్టుకొని నాగర్‌కర్నూల్ సభకు వస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 90శాతం పూరైన కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు పిల్ల కాల్వను తీసి సాగునీరు అందించలేని నిస్సాహాయ స్థితిలో తెలంగాణ ప్రభుత్వం కొట్టుమిట్టాడుతుందని ఆయన ఎద్దేవా చేశారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి మోసం చేసి కొలువులు ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాల్లో చీకటిని నింపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మాజీ ఎంపీ మల్లురవి, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

# అమ్మలాంటి సింగరేణిని కాపాడుకున్న గొప్పతనం సిఎం కెసిఆర్‌దే: ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 5:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సింగరేణి సంబరాలు జరుపుకుంటున్న సింగరేని బొగ్గ గని కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏరడ్పిన తర్వాత సింగరేణి కార్మికులకు ఇంక్రిమెంట్లతో పాటు చిరకాల వాంఛ అయిన డిపెండెంట్ ఉద్యోగాలను సైతం సాధించుకున్నామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాలు రాకుండా అనేక



వ్యక్తులు,శక్తులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా,సిఎం కెసిఆర్ కార్మికుల మంచికోరే వ్యక్తిగా కారుణ్య నియామక ప్రక్రియ ద్వారా ప్రతినెలా ఉద్యోగులను తీసుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటి దాక దాదాపు 15వవేల వారసత్వ ఉద్యోగాలు ఇచ్చారని, వారసత్వ ఉద్యోగాలు కేవలం పురుషులకే కాకుండా, కూతర్లు,కోడళ్లకు సైతం అవకాశం ఇవ్వడం ద్వారా మహిళల పట్ల కెసిఆర్‌కు ఉన్న గొప్ప మనసును తెలియజేస్తుందన్నారు. కారుణ్య ఉద్యోగం వద్దనుకున్న వారికి గతంలో ఇస్తున్న రూ.10 లక్షలను,తెలంగాణ రాష్ట్రం వచ్చాక రూ.25లక్షలకు పెంచామని కవిత గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ వయస్సును కూడా 61 సంవత్సరాలకు పెంచుకోవడం సంతోషకరమన్నారు. కార్మికులకు సౌకర్యవంతంగా పనిచేయాలనే ఉద్దేశ్యంతో సింగరేణి క్వార్టర్స్‌కు ఉచిత విద్యుత్‌తో పాటు ఏసీ ఏర్పాటు చేసుకునే సౌకర్యాలు కల్పించామని, ఇంటికి పది లక్షల రూపాయల వరకు వడ్డీలేని రుణాన్ని ఇవ్వడం,మహిళా కార్మికులకు రెండు సంవత్సరాల చైల్డ్ కేర్ లీవ్, దివ్యాంగులకు ఉద్యోగాలు, సింగరేణి ఏరియా ఆసుపత్రులలో తల్లిదండ్రులకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత కూడా వైద్య సదుపయాలు అందించడం, సింగరేణి కార్మికుల పిల్లల ఐఐటీ, ఐఐఎం లాంటి చదువులకు ఫీరియింబర్స్‌మెంట్ ఇవ్వడం, సింగరేణి కార్మికుల కోసం మెడికల్ కాలేజీ లాంటి అనేక గొప్ప కార్యక్రమాలు తెలంగాణ వచ్చాక సాధించుకున్నామని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

# కోడిగుడ్ల ఉత్పత్తిలో నంబవర్ వన్‌లో ఆంధ్రప్రదేశ్

## రెండో స్థానంలో తెలంగాణ

## కేంద్ర పశు సంవర్థక మంత్రిత్వ శాఖ సర్వేలో వెల్లడి

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త :** కోడిగుడ్ల లభ్యత విషయంలో దేశంలో ఆంధ్రప్రదేశ్ నెంబవర్ వన్ స్థానంలో ఉండగా, తెలంగాణ రెండో స్థానంలో ఉంది. ఈ విషయాన్ని కేంద్ర పశు సంవర్థక మంత్రిత్వ శాఖ తాజా సర్వేను విడుదల చేసింది. కోడిగుడ్ల ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ మూడో స్థానంలో నిలిచింది. దేశంలో మిగిలిన రాష్ట్రాల కన్నా ఆంధ్రప్రదేశ్‌లో తలసరి గుడ్ల లభ్యత అత్యధికంగా ఉందని తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏడాదికి తలసరి 501 గుడ్ల లభ్యతతో ఉండగా, తెలంగాణలో తలసరి గుడ్ల లభ్యత 442గా ఉంది. దేశ వ్యాప్తంగా ఏడాదికి సగటు తలసరి గుడ్ల లభ్యత కేవలం 95 మాత్రమే ఉందని సర్వేలో వెల్లడించింది. కాగా కోడిగుడ్ల ఉత్పత్తిలోన దేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా, తమిళనాడు రెండో స్థానంలోను, తెంగాణ మూడో స్థానంలో ఉన్నట్లు పేర్కొంది. నాల్గవ స్థానంలో పశ్చిమ బెంగాల్, ఐదో స్థానంలో కర్నాటక రాష్ట్రాలు ఉన్నాయి. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ పెరటి కోళ్ల ఉత్పత్తి విషయంలో గడిచిన రెండేళ్లలో పెరిగినట్లు పేర్కొంది.

# బీఆర్ఎస్ ప్రతినిధులపై జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు

**ఘట్‌కేసర్, జూన్ 5, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ మహిళా ప్రజాప్రతినిధులు తనపై దాడి చేసి సమావేశం నుంచి బయటకు గెంటేసి తన హక్కులకు భంగం కల్గించి అవమానపరిచారని మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ ఎంపిటిసి సభ్యురాలు కొమ్మిడి శోభారాణి జాతీయ మహిళా కమీషన్‌ను ఆశ్రయించారు.

ఈమేరకు ఆమె సోమవారం న్యూఢిల్లీలో జాతీయ మహిళా కమీషన్ చైర్‌పర్సన్ రేఖశర్మను కలిసి ఫిర్యాదు చేశారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి మహిళా మోర్చ అధ్యక్షురాలు గీతామూర్తి, ఉపాధ్యక్షురాలు డాక్టర్ మాలతీల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసి తనకు జరిగిన అన్యాయాన్ని తెలియజేశారు. మేడ్చల్ కలెక్టరేట్‌లో మే 26న జరిగిన సమావేశంలో రైతుల సమస్యపై ఎంపిటిసి శోభారాణి మాట్లాడుతుండగా మంత్రి మల్లారెడ్డి ప్రోద్భలంతో కలెక్టర్, జడ్పీచైర్మన్, వైఎస్ చైర్మన్, అదనపు కలెక్టర్లు, డిసీఎంఎస్ వైస్‌చైర్మన్‌ల సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీ మహిళా ప్రజాప్రతినిధులు తనపై దౌర్జన్యం చేసి సమావేశం హాలు బయటకు ఎత్తుకువెళారని వాపోయారు.

జవహార్‌నగర్ మేయర్ మేకల కావ్య, శామీర్‌పేట్ ఎంపిపి ఎల్లుబాయి, జడ్పీటీసీ అనిత, మేడ్చల్ ఎంపిపి రజిత, జవహార్‌నగర్ కార్పొరేటర్ లలిత తదితరలు తనపై దాడి చేసి తన హక్కులకు భంగం కల్గించి అవమాన పరిచారని వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# తెలంగాణలో ఘనంగా ఏరువాక పౌర్ణమి

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త :** తెలంగాణలో ఏరువాక పౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. వర్షానికి అధిపతి అయిన ఇంద్రుడిని, పొలం దున్నే నాగలిని, పూజించి పొలం పనులను రైతులు ఆరంభించారు. పుడమి తల్లికి పూజలు చేసి వర్షాలు సమృద్ధిగా కురవాలని జేష్ట పౌర్ణమి సందర్భంగా ఏరువాక పౌర్ణమి కార్యక్రమాన్ని ఆదివారంనాడు నిర్వహించారు. రాబోయే రోజుల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి సుఖ సంతోషాలతో ఉండాలని, పంటలు బాగా పండి సిరి సంపదలతో తులతూగాలని రైతుల పొలాల్లో నాగలికి పూజలు చేసి వ్యవసాయ పనులను ప్రారంభించారు. దుక్కులు దున్నిన రైతులు పొలాల్లో సేద్యం పనులను ప్రారంభించారు. రైతులు గ్రామ దేవతకు పొంగళ్లు సమర్పించి పూజలు చేశారు.



# ఎస్‌బిఐకి హైటెక్ సిటీ, బేగంపేట్ మెట్రో స్టేషన్ల బ్రాండింగ్ హక్కులు

**హైదరాబాద్, జూన్ 5, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ, బేగంపేట్ మెట్రో స్టేషన్ల పేరు, బ్రాండింగ్ హక్కులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీసుకుంది. హైచ్ఐటిసి సిటీ మెట్రో స్టేషన్‌లో సోమవారం బ్రాండింగ్‌ను ప్రారంభించిన ఎస్‌బిఐ చైర్మన్ దినేశ్ ఖారా ప్లాట్ ఫాం నుండి మెట్రో రైలుకు జెండా ఊపి ప్రారంభించారు. అలాగే ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దినేశ్ ఖారా మెట్రో స్టేషన్‌లో పెట్ బాటీ రీసైకిల్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైటెక్ సిటీ, మెట్రో స్టేషన్ బ్రాండింగ్‌లో ఎల్‌టిఎం ఆర్‌హెచ్‌ఎల్‌తో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. బ్యాంకు ఉత్పత్తులకు సంబంధించిన విస్తృత ప్రచారం, సమాచారం అందించడంలో తోడ్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సర్కిల్ సీజీఎం అమిత్ జింగ్‌రాన్, అమరావతి సర్కిల్ సిజిఎం నవీన్ చంద్ర ఝూ, జిఎస్ఓ మురళీ వరదరాజన్, ఇతర అధికారులు మంజూ శర్మ, కుమార్ మిత్రా తదితరులు పాల్గొన్నారు.

# అన్ని పార్టీలు కలిసి పోటీ చేసినా తెలంగాణలో బిజెపిదే అధికారం

## బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఇంద్రసేనారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి , హైదరాబాద్, జూన్ 5:** కాంగ్రెస్ పార్టీపై బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఇంద్రసేనారెడ్డి విమర్శలు గుప్పించారు. ఇవాళో రేపో అంతరించి పోయే పార్టీ కాంగ్రెస్ అని అయన ఎద్దేవా చేశారు. లోక్‌సభలో ప్రతిపక్ష హోదా లేని పార్టీ బిజెపి గురించి మాట్లాడుతుందని వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పెద్ద పెద్ద రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్‌కు ఎమ్మెల్యేలు లేరని ఆయన విమర్శించారు. వంశ పారంపర్యంగా, ఫ్యామిలీ బ్యాక్ గ్రౌండ్‌తో రాహుల్‌గాంధీ గతంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు అయ్యారని దుయ్యబట్టారు. దాన్ని కనీసం నిలబెట్టుకోలేక అస్త్ర సన్యాసం చేశారని పేర్కొన్నారు. భారత రాజకీయాల్లో ఉత్తర కుమారుడు రాహుల్‌గాంధీ అని ఆయన ఎద్దేవా చేశారు. బిజెపిని కనమరుగు చేస్తామని రాహుల్ పగటి కలలు కంటున్నారని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్,బిఆర్ఎస్,ఎంఐఎం,కమ్యూనిస్ట్ పార్టీలు కలిసి పోటీ చేసినా తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి,బిజెపి పొత్తు లేదని, తెలంగాణలో టిడిపి చాలా బలహీనంగా ఉందని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# తెలంగాణ ప్రభుత్వం మహిళలను నిర్లక్ష్యం చేసింది

**రాజస్థాన్ ఎమ్మెల్యే కృష్ణ పూనియా, సీతక్క**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 5:** బిఆర్ఎస్,బిజెపి ఒక్కటేనని రాజస్థాన్‌కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే కృష్ణ పూనియా అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మరో ఎమ్మెల్యే సీతక్కతో కలిసి ఆమె మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలను నిర్లక్ష్యం చేసిందని, 2014 నుంచి ఇప్పటి వరకు వారికి అనుమానం జరుగుతోందని ఆరోపించారు. 2014లో ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వంతో ఒక్క మహిళకు కూడా మంత్రిమండలిలో స్థానం కల్పించలేదని, బిఆర్ఎస్ పాలనలో మహిళలపై దాడులు పెరిగాయని, రాష్ట్రంలో చైన్ స్నాచింగ్,సైబర దాడులు ఎక్కువయ్యాయని తెలిపారు. మద్యాన్ని నియంత్రించడంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలమైందని, తెలంగాణలో ఇప్పటి వరకు మహిళలకు కొత్త పింఛన్లు ఇవ్వలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కళ్యాణలక్ష్మీ పథకంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కమీషన్లు తీసుకుంటున్నారని ఆమె ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటపు ప్రచారాలతో ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తోందని ఎమ్మెల్యే సీతక్క ఆరోపించారు. ప్రజలు ఏం సంతోషంగా ఉన్నారని ఉత్సవాలు చేస్తున్నారని విమర్శించారు. పేపర్ లీకేజీని పక్కదారి పట్టిస్తున్నారని,కాంగ్రెస్ ఏం తప్పు చేసిందని బంగాళఖాతంలో కలపాలని కెసిఆర్ అంటున్నారు. బిఆర్ఎస్,బిజెపి ఒక్కటై కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ధరణి పోర్టల్ వల్ల రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను కెసిఆర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని, వీఆర్వో వ్యవస్థను తీసేసి కెసిఆర్ రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించారని సీతక్క దుయ్యబట్టారు. తెలంగాణలో మహిళలపై దాడులు జరుగుతున్నాయని,కెసిఆర్ పాలనలో మహిళలకు ప్రాధాన్యత లేదని ఆమె అన్నారు. మనుధర్మశాస్త్రాన్ని అనుసరించడంలో బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని అన్నారు. కెసిఆర్ పాలనలో దిశ ఘటన జరిగిందని, మెడికల్ కాలేజీలో వేధింపులు తట్టుకోలేక మెడికో ఆత్మహత్య చేసుకుందని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
వరంగల్ మహానగర మునిసిపల్ కార్పొరేషన్
కొటేషన్‌లు కోరుతూ ప్రకటన
ROC No.: Quotation Notice No.02/EE-I/GWMC, తేది: 05.06.2023
పనిపేరు : వరంగల్ GWMC లో పురుష మరియు మహిళా పారిశుద్ధ్య కార్మిక విగ్రహ తయారీ, సరఫరా అందచేత మరియు స్థాపన. పని యొక్క నిర్దిష్టతలు: gwmc.gov.in డాక్యుమెంట్‌లో అప్‌లోడ్ అయిన వివరణ ప్రకారం. తేదీలు: సీల్డు కొటేషన్‌లు డాక్యుమెంట్ ప్రకారం నిర్ణయించబడిన నమూనాలో స్వయంగా/పోస్టుద్వారా గాని 9.06.2023 మ.12.00గం. ఆ తేదీన లేదా ముందు క్రింది సంతకందారునికి చేరే విధంగా అందచేయవలెను. గమనిక: సంబంధిత డాక్యుమెంట్ GWMC యొక్క వెబ్‌లో gwmc.gov.in పై 7.06.2023న ఉ.10.30గం. నుండి అందుబాటులో ఉంది.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్.
DIPR.No.2757-PP/CL/Advt/1/2023-24 తేది: 05.06.2023



# 9న హైదరాబాద్‌లో పెళ్లి రిసెప్షన్

హీరో శర్వానంద్, రక్షిత వివాహం చేసుకున్నారు.. జైపూర్‌లోని లీలాప్యాలెస్‌లో వీరి వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది.. పెళ్లి వేడుకలు రెండు రోజుల ముందు జూన్ 2న మెహందీ, సంగీత్, హల్దీ ఈవెంట్‌తో ప్రారంభమైన సంగతి తెలిసిందే.. తాజాగా జైపూర్‌లోని లీలా ప్యాలెస్‌లో విక్రమ్ ఆదిత్య బాల్‌రూమ్‌లో పెళ్లికొడుకు వేడుక వైభవంగా జరిగింది.. ఈవేడుకకు మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, సిద్ధార్థ్,ఆదితిరావు హైదరీ, యూవీ క్రియేషన్స్ వంశీ, విక్రమ్, పింక్ షేర్వాని, రక్షిత సిల్వర్ క్రీమ్ కలర్ చీరను ధరించారు. జూన్ 9న హైదరాబాద్‌లో శర్వానంద్, రక్షిత పెళ్లి రిసెప్షన్ గ్రాండ్‌గా నిర్వహించనున్నారు.

# 'నటసింహ' డ్రీమ్ ప్రాజెక్టు

నటసింహ నందమూరి బాలకృష్ణతాజాగా ఓ కార్యక్రమలో తన డ్రీమ్‌రోల్ పాత్ర గురించి ప్రస్తావిం చారు. ఆయనకు 'చెంఘీజ్ ఖాన్' పాత్రలో నటించాలనే కోరిక ఉందట. కాగా బాలయ్య ఇమేజ్‌కు తగ్గట్టుగా చెంఘీజ్ ఖాన్ బయోపిక్ స్క్రిప్టును రెడీ చేస్తున్నారని సమాచారం.. తెలుగు ప్రేక్షకులకు చెంఘీజ్‌ఖాన్ గురించి పెద్దగా తెలియదు. .కానుక కల్పిత స్క్రీన్‌ప్లేను కూడ జోడించి ఒక కమర్షియల్ సినిమాగా రూపొందించే విధంగా స్క్రిప్టు పనులు జరుగుతున్నాయని తెలిసింది.. ఇదిలా ఉండగా, మంగోల్ సామ్రాజ్య వ్యవస్థాపకుడు అయిన చెంఘీజ్ ఖాన్ చరిత్రలో నిలిచిపోయే ఎన్నో కార్యక్రమాలు చేశారు. ఇప్పటికే ఒక ప్రముఖ దర్శకుడు ఈ బాధ్యతను తీసుకున్నట్టు తెలిసింది. నిర్మాతకోనేరు సత్యనారాయణ ఈచిత్రాన్ని తీసుకురాబోతున్నారు..



# 'తెలుగు ఇండియన్ ఐడల్ 2' విన్నర్

ప్రముఖ ఓటిటి ఆహా... తెలుగు ఇండియన్ ఐడల్2 కార్యక్రమాల ద్వారా ప్రేక్షకులను అలరి స్తోంది.. ఇందులోఎంతోమంది తమప్రతిభను కనబర్చారు. ఆహా అందిస్తున్న సంగీత మహోత్సవం గొప్పముగింపుతో పూర్తయింది.. 2సీజన్ ఫినాలేకి ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈ షోకు న్యాయనిర్ణేతలుగా





సంగీత దర్శకుడు తమన్, సింగ ర్స్ కార్తీక్, గీతామాధురితోపాటు మేమచంద్ర పాల్గొన్నారు. 10000కు పైగా ఆడిషన్స్‌లో పాల్గొనానరు. ఇందులో నుంచి 12 మంది టైటిల్ గెలుచుకోవటానికి పోటీ పడ్డారు.. కొన్నివా రాలపాటు ఈ సింగర్స్ మధ్య గొప్ప పోటీ నెలకొంది. చివరగా 5గురు ఫైనల్‌లోకి అడుగు పెట్టారు.. ఫైనల్ పోటీలో విశాఖకుచెందిన సౌజన్య విజేతగా నిలిచింది. జయరామ్, లాస్యప్రియ ఫస్ట్, సెకండ్‌గా రన్నరప్‌లుగా నిలిచారు. ఈసందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడారు.. ఇందులో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందన్నారు. సంగీతంపై మరింత ప్రేమ పెరిగిందన్నారు.. ఈ షో తనకెంతోప్రత్యేకమన్నారు. సౌజన్యకు అభినందనలు అని తెలిపారు. విజేత సౌజన్య మాట్లా డుతూ,ఆహా... తెలుగు ఇండియన్2లోవిజేతగా నిలవటం, అల్లు అర్జున్‌గారి చేతుల మీదుగా అవార్డు అందుకోవటం మర్చిపోలేనిదని అన్నారు. ఆహాకు థాంక్స్ అన్నారు.

# 'తెలంగాణ త్యాగధనులు' వెబ్‌సిరీస్

తెలంగాణ త్యాగధనులు పేరిట వెబ్‌సిరీస్‌ను తాజాగా ప్రారంభించారు. ఇదే కార్యక్రమంలో గీతావిష్కరణ కూడ నిర్వహించారు.. ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన కార్యక్రమలో ఎఫ్‌డిసి ఛైర్మన్ కూర్మాచలం, దర్శకుడు రేలంగి నరసింహారావు, నటి రోజారమణి, నిర్మాత రాజ్ కందుకూరి, వకుళా భరణం కృష్ణమోహన్, తుమ్మపల్లి రామసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. విజన్ వివికె ఫిలిమ్స్ ప్రొడక్షన్ నెం1గా రూపుదిద్దుకుంటున్న ఈపీరియాడిక్ వెబ్‌సిరీస్




ప్రముఖుల సమక్షంలో లాంచ్ అయ్యింది.. నాగబాల సురేష్‌కుమార్ దర్శకత్వం వహిస్తు న్నారు.. ప్రముఖ పారిశ్రామికవేత్త విజన్ వివికె హౌసింగ్ ఇండియా. ప్రై.లి. అధినేత వి.విజయ్ కుమార్ భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. ఈ వెబ్‌సిరీస్‌తోపాటు 'వందనం వందనం తెలంగాణ త్యాగ ధనులకు ఇదే వందనం' గీతాన్ని సీనియర్ నటి రోజారమణి ఆవిష్కరించారు.. కూర్మాచలం చేతలమీదుగానిర్మాత వి.విజయ్‌కుమార్‌కు క్లాప అందించటంతో షూటింగ్ ప్రారంభమైంది. కార్యక్రమంలో దినేష్ చౌదరి, సంగీత దర్శకుడు ఖుద్దూస్, గేయరచయిత వెనిగళ్ల రాంబాబు, నిర్మాత వి.విజయ్‌కుమార్,నాగబాల సురేష్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించారు.

# 'సర్కిల్' టీజర్ రిలీజ్

ప్రముఖ టాలీవుడ్ దర్శకుడు నీలకంఠ తాజాగా మరొక ఇంట్రెస్టింగ్ సినిమాతో రాబోతున్నారు. గతంలో షో అనే ఫీచర్‌ఫిల్మ్‌తోరెండు జాతీయ అవార్డులు అందుకున్నారు.. అలాగే విరోధి, షో చిత్రాలకు ఇండియన్ పనోరమ లోకూడ సెలక్ట్ అయ్యారు.. ఆ తర్వాత మిస్సమ్మ, సదా మీ సేవలోవంటి చిత్రాలతో ఆకట్టుకున్నారు.. కొంత గ్యాప్ తర్వాత ఇపుడు సర్కిల్ అనే చిత్రంతో వస్తున్నారు. ఈచిత్రం టైటిల్, మోషన్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది..టీజర్‌ను తాజాగా



విడుదల చేసింది యూనిట్.,.ఈసందర్భంగా నీలకంఠ మాట్లాడారు..సర్కిల్ ఆఫ్ లైఫ్, సర్కిల్ ఆఫ్ డెత్, సర్కిల్ ఆఫ్ ఫేట్ అని మనకి పోస్టర్ డిజైన్‌లోకన్పిస్తాయని, ఈ మూడిటి కలయిక గురించి చెప్పేదే ఈచిత్రమన్నారు.. తన జీవితంలో జరిగినకొన్ని సంఘటనల కారణంగా హీరో పాత్ర ఒక సర్కిల్‌లోకి లాగబడతాడని, ఎవరు శత్రువు ఎవరుమిత్రుడు అని తెలుసుకోలేని సందిగ్ధంలో పడతాడని, ఈ ప్రాబ్లమ్స్‌ను దాటుకుని తను బయటకు రాగలిగాడా? లేదా? అనేది సినిమా కథలో ఎమోషన్స్‌ని చాలా సరికొత్తగా చూపించామన్నారు.కార్యక్రమంలో హీరో సాయి రోనక్, బాబా భాస్కర్, నిర్మాత శరత్ చంద్ర మాట్లాడారు.. అరా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై త్వరలో ప్రేక్షకుల ముందుకు ఈచిత్రం రాబోతోంది..

# సిద్ధు 'టిల్లు స్క్వేర్' రిలీజ్ డేట్

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కలిసి భారీ బడ్జెట్ చిత్రాలతోపాటు యువతరం మెచ్చే కథాబలమున్న మీడియం బడ్జెట్ చిత్రాలను కూడ నిర్మిస్తున్నాయి.. ఇపుడు నిర్మాతలు నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా 'టిల్లు స్క్వేర్' అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు.. శ్రీకరస్టూడియోస్ సమర్పిస్తున్న ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. సిద్ధు ఈసారి రెట్టింపు వినోదాన్ని పంచటానికి స్టార్ నటి అనుపమ పరమశ్వరన్ తోడయ్యారు. ఈ ఏడాది సెప్టెంబర్ 15న విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధు, అనుపమ పరమేశ్వరన్‌ల రొమాంటిక్ పో స్టర్‌ను మేకర్స్ విడుదల చేశా రు.. ఈచిత్రం మొదటి భాగాన్ని మంచి రెట్టింపు వినో దాన్ని, థ్రిల్‌ను అంది స్తుందని యూనిట్ పేర్కొది..



మల్లిక్ రామ్ ఈచిత్రా నికి దర్శకత్వం వహిస్తున్నారు.. ఇప్పటికే ఈచిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈచిత్రానికి రామ్ మిరియాల, శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



న్యూ ఫొటో షూట్ ప్రియాప్రకాష్ వారియర్

# డాడీతో బ్యూటీ సిస్టర్స్



'అతిలోకసుందరి' దివంగత శ్రీదేవి నటవారసురాళ్లు జాన్వీకపూర్, ఖుషి కపూర్ ఇద్దరూ సోషల్ మీడియాలో తమహవా చాటుకుంటు న్నారనే సంగతి తెలిసిందే.. .జాన్వీ హీరోయిన్‌గా వరుస సినిమాల్లో నటిసు ండగా, ఖుషి ఇటీవలే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. వీరిద్దరూ నిత్యం తమ హాట్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఉంటారు. తాజాగా తండ్రితో కలిసి ఫొటోలకు ఫోజులిచ్చారు. అక్క చెల్లెళ్లు ఇదర్దూ తండ్రి బోనీకపూర్‌తో కలిసి ఫొటోలు ఫోజులు ఇవ్వటంతో ఆవి కాస్తా వైరల్ అయ్యాయి.. అ ముద్దు గుమ్మల కెరీర్ విషయానికొస్తే.. జాన్వీ తాజాగా ఎన్టీఆర్‌కు జోడీగా తెలుగులో 'దేవర' చిత్రంలోనటిస్తోంది.. ఖుషి కపూర్ గతంలోచేసిన మూవీస్ సౌత్‌లో పెద్దగా కన్పించలేదు.. ఈమె కూడ అక్కదారిలోనే సౌత్‌లో కూడ ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవుతోందనే టాక్ విన్పిస్తోంది..

# శివ కందుకూరి 'మనుచరిత్ర' గీతం

యంగ్ హీరో శివ కందుకూరి హీరోగా తెరకెక్కిన యూనిక్ ఇంటెన్స్ లవ్ స్టోరీ 'మనుచరిత్ర'.. ఈచిత్రంలో శివ సరసన మేఘా ఆకాష్ , ప్రగతి శ్రీవాస్తవ్ హీరోయిన్లుగా నటించారు. భరత్ పెదగాని దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రొద్దుటూరు టాకీస్ పతాకంపై ఎన్.శ్రీని వాసరెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. గతంలో విడుదల చేసిన టీజర్ శజవ కందుకూరిని ఫెరోషియస్ అవతార్‌లో ప్రజెంట్ చేసి క్యూరియాసిటీని పెంచింది.. తాజాగా ఈచిత్రం నుంచి ఇపుడే పరిచయమే పాటను హీరోయిన్ సంయుక్త మీనన్ లాంచ్ చేశారు.. గోపీసుందర్ సంగీతం అందించారు. మెలొడీగా కంపోజ్ చేశారు. ఈపాటకు ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ సాహిత్యం అందించారు.. ఆర్మాన్ మాలిక్ ఆలపించారు.. ఈచిత్రానికి రాహుల్ శ్రీవాత్సవన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు.. జూన్ 23న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.



# 'సైతాన్' వెబ్‌సిరీస్ ట్రైలర్

ప్రముఖ దర్శకుడు మహి.వి.రాఘవ్ తెరకెక్కిస్తున్న క్రైమ్ డ్రామా వెబ్‌సిరీస్ 'సైతాన్'..వన్నులో వణుకు పుట్టించే క్రైమ్, వయలెన్స్ అంశాలతోదర్శకుడు ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. తాజాగా ఈ వెబ్‌సిరీస్ ట్రైలర్‌లాంచ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. మీరు దీన్ని నేరం అని అంటే ..వాళ్లు మనుగడ కోసం అని అంటారు.. అనే థీమ్‌లో సైతాన్ సాగుతుందని అన్నారు. థీమ్‌కి తగ్గట్టుగానే ట్రైలర్ కూడ ఉందన్నారు.. ఎలాంటి పరిస్థితుల్లో తమ మనుగడ కోసం క్రైమ్స్ మొదటి పెట్టింది అనేది ఈచిత్ర కథ అన్నారు. ఇందులో రిషి., షెల్లీ, దేవియాని తదితరులు నటించారు.. ట్రైలర్ లాంచ్ సందర్భంగా దర్శకుడు మహి.వి.రాఘవ్ మాట్లాడారు.. సైతాన్ అనేది క్రైమ్ అన్నారు.. ఇంతకు ముందు మేం డిస్నీప్లస్‌స్టార్ కోసం సేవ్‌ది టైగర్స్ కోసం పనిచేశామన్నారు. సైతాన్ అనేది కంప్లీట్‌గా డిఫరెంట్ మూవీ అన్నారు.. వెబ్‌సిరీస్‌ను ఇష్టపడే వారికోసం టార్గెట్ చేసి తెరకెక్కించామని తెలిపారు. ప్రధానపాత్రలో నటించిన రిషి మాట్లాడుతూ, నాకు తెలుగులో ఇదే తొలి ప్రాజెక్టు అన్నారు. నేను నటించిన



కవ్వుల్దారి సినిమా తెలుగులో రీమేక్ అయ్యిందన్నారు. నాకు తెలుగు ఇండస్ట్రీతో స్పెషల్ రిలేషన్ ఉందన్నారు.. నాకు ఈసిరీస్‌లో స్ట్రాంగ్ రోల్ ఇచ్చిన మహిగారికి థాంక్స్ అన్నారు. ప్రతి ఒక్క క్యారెక్టర్‌ను ఆయన అన్ని కోణాల్లో ఇంటెన్స్‌గా చూపించారన్నారు. సైతాన్ సిరీస్ ఇంటెన్స్‌గా , హార్డ్ హిట్టింగ్‌గా ఉంటుందన్నారు. నటి దేవియాని మాట్లాడుతూ, జూన్15 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో సైతాన్‌ను చూసి మమ్మల్ని ప్రోత్సహించండి అని అన్నారు.

# యాక్షన్,న్యూఏజ్ లవ్ స్టోరీ 'టక్కర్' : సిద్ధార్థ్

నువ్వొస్తానంటే నేనొద్దంటానా.. బొమ్మరిల్లువంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్న చార్మింగ్ హీరో సిద్ధార్థ్ నటించిన లేటెస్ట్ మూవీ టక్కర్... ఈచిత్రానికి కార్తీక్ జి.క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్‌తో కలిసి టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈసినిమాలో దివ్యాంశ కౌశిక్ హీరోయిన్‌గా నటించింది. ఈ ఏడాది జూన్ 9న ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్‌ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్, తరుణ్ భాస్కర్, వెంకటేష్, ప్రముఖ నిర్మాత సురేష్‌బాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా లెజెండరీ ప్రొడ్యూసర్




సురేష్‌బాబు మాట్లాడారు.. సిద్ధార్థ్ తనకు చాలా కాలం నుంచి ఫ్రెండ్ అన్నారు.. ఈసినిమా మంచి హిట్ అవ్వాలని కోరుకుంటు న్నానని అన్నారు.హీరో సిద్ధార్థ్ మాట్లాడుతూ, ఈచిత్రం ఈనెల 9న విడుదల అవుతుందని అన్నారు. ఈసినిమాను మంచి స్కేల్‌లో తీశారన్నారు.. ఇది ఒక యాక్షన్‌ఫిల్మ్ అన్నారు. ఈచిత్రం స్టోరీలో మధ్యలో ఒక న్యూఏజ్ లవ్‌స్టోరీని చూపించారని అన్నారు. ఈ సినిమాలో లవర్‌బాయ్ రగ్గడ్‌గా ఉంటే ఎలా ఉంటుందో చూపించారన్నారు.. నాకు సురేష్‌బాబు, వెంకటేష్‌గార్లు ఇచ్చిన ప్రోత్సా హం మరువ లేనిదన్నారు..సురేష్‌బాబుగారు ఈవేడుకకు వచ్చినందుకు ధన్యవాదాలు అన్నారు.. ఈచిత్రం ప్రేక్షకు లను 100శాతం అలరిస్తుందన్నారు. త్వరలోనే సినిమాను రెడీ చేసి మీ ముందుకు వస్తున్నా మన్నారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్, దర్శకుడు కార్తీక్‌జి.క్రిష్, హీరోయిన్ దివ్యాంశకౌశిక్, ప్రముఖ నిర్మాత టిజీ విశ్వప్రసాద్, నిర్మాత అభిషేక్ అగర్వాల్ తదితరులుమాట్లాడారు. టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ, నేను అమెరికాలో పదేళ్ల నుంచి ఉంటున్నానని, సినిమాలు డివిడిలో చూడట ం దగ్గర నుంచి థియేటర్‌లోనేను చూసిన మొదటి సినిమా బొమ్మరిల్లు అన ఆనరు. .అప్పటి నుంచి సినిమాలను థియేటర్లలో చూడటం అలవాటైందన్నారు. ఇపుడు అంతా పాన్ ఇండియా ఎలా నడుస్తోంది.. మేం సుభాన్‌గారితో కలిసి త్వరలో తెలుగులోసినిమా నిర్మించబోతున్నామని అన్నారు.

# ఇకపై నవ్వించే సినిమాలే నా నుండి వస్తాయి

**హాస్య ప్రధాన చిత్రాలతో రచయితగా తనదైన ముద్ర వేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందిన హిలేరియస్ ఎంటర్‌టైనర్ అన్ స్టాపబుల్'.. బిగ్‌బాస్ విన్నర్‌విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటించారు.. ఈచిత్రంలో నక్షత్ర, ఆక్సాఖాన్ హీరోయిన్లుగా నటించారు. ఏ2బి ఇండియా ప్రొడక్షన్‌లో భరత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూన్9న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.. ఈనేపథ్యంలో దర్శకుడు డైమండ్ బాబు మీడియాతో మాట్లాడారు . ఆయన మాటల్లోనే..**


ప్రతి రచయిత, దర్శకుడికి వారి బలం ఏమిటని చెక్ చేసుకోవటానికి కొంత సమయం పడుతుంది.. నేను చెక్ చేసుకున్న విషయం ఏంటంటే.. నేను రాసిన పిల్లా నువ్వులేనిజీవితం.. సీమశాస్త్రి, ఈడోరకం ఆడోరకం, లాంటి నవ్వించిన సినిమాలే నాకు పేరు తెచ్చారు. దర్శకుడిగా మారిన తర్వాత ప్రయోగాలు చేశాను.. ఫలితాలు ఆశించినట్టుగా రాలేదు.. ఇకపై నా నుంచి ప్రతి ఏడాది ఒక నవ్వించే సినిమా కచ్చితంగా ఉంటుంది.. ఇకపై నవ్వించే సినిమాలే నా నుంచి వస్తాయి.. ఒక వేళ ప్రయోగాలు చేయాలనుకుంటే కనుక ఓటిటిలో చేస్తాను.యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లతో పోల్చుకుంటే కామెడీసినిమా చేయటం కష్టం.. కామెడీ అనేది ఒక స్వీట్ లాంటిది.. అది ఎక్కువ పెట్టినా, తక్కువ పెట్టినా సమస్యే... అందుకే ఆ పనిని తీసుకోవటానికి కొందరు వెనుకా ముందు ఆలోచిస్తుంటారు.. రచయితగా నాకు మంచి తెచ్చింది కామెడీనే. ఇకపై దర్శకుడిగా కామెడీ సినిమాలు చేయాలను కుంటు న్నాను.. అన్‌స్టాపబుల్ పోస్టర్ నిండా హాస్యనటులుకన్పిస్తారు. దాదాపుఇండస్ట్రీలోని హాస్యనటులందరినీ పెట్టి రెండు గంటలపాటు నవ్విం చాలనే కృతనిశ్చయంతో తీసిన సినిమా ఇది.. అలాగే నిర్మాత రజిత్‌రావు సినిమాపై ఒక ప్యాషన్ ఉన్న ప్రొడ్యూసర్.. ఈచిత్రం ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఉండాలనే మంచి ఉద్దేశ్యంతో ఎక్కడా రాజీపడకుండా నిర్మించారు.. సినిమాలో



బ్రహ్మానందంగారు లేని లోటు మొన్న ఆయన ట్రైలర్ లాంచ్ చేయటంతో సరిపోయింది. ఈచిత్రంలో మంచి కాన్సెప్ట్ ఉంది.. అది ఏమిటనేది ఇపుడే చెప్పకూడదు.. ఈ సినిమా చూసిన తర్వాత మంచి స్క్రీన్‌ప్లే ఉందని అందరూ అభిమానింఏలా ఉంటుంది.. ఇందులో ప్రతిపాత్ర కథతో ముడిపడే ఉంటుంది. ప్రతి మనిషికి కెప్టెన్‌గా ఉండటం ఇష్టం..అందుకే దర్శకుడైతే మనం అనుకున్నది తీయొచ్చు.. అందుకే దర్శకత్వం వైపు వెళ్లాల్సి వచ్చింది.. ఇందులో రిస్కులు కూడ ఉంటాయి.. అయితే నాకు ఆత్మవిశ్వాసం ఉంది. నేను రెండు వేల నోటు కాదు.. వంద నోటు చిన్నదైనప్పటికీ ఎపడూ చలామణిలోనే ఉంటుంది.. ఇలా నన్ను నేను మోటివేట్ చేసుకుంటాను.. రచయితగా ఎలా అయితే నవ్వించానో దర్శకుడిగా కూడ నవ్వించే సినిమాలే చేస్తాను. సింగీతం శ్రీనివాస్‌గారు నాకు ఆదర్శం.. ఆయనలా వయసు వచ్చేవరకు నవ్వించాలనే నిర్ణయించుకున్నాను.. చివరి వరకూ డైరెక్టు చేయాలనే ఉంది. .నాకు సినిమా తప్పితే మరొకటి రాదు, తెలీదు.ఈ చిత్రానికి అందరూ హీరోలే.. ముఖ్యంగా టెక్నీ షియన్లు. సంగీత దర్శకుడు భీమ్స్ మంచి సంగీతం అందించారు.. ఇపుడు ప్రతి రచయిత లో దర్శకుడు ఉన్నారు.. ఒకరిద్దరికి తప్పితే కేవలం రచయితలైన వారికి ఇపుడు అవకాశాలు తక్కువగా ఉన్నాయి.. తమిళ ఇండస్ట్రీలో ఎవరైతే కథ రాస్తరో వాళ్లకే దర్శకత్వ అవకాశం వస్తుంది.. తెలుగులో కూడ అది మొదలైంది.. విషయం ఉంటే అవకాశం ఇస్తున్నారు.. రచయితలు కేవలం రచయితలుగానే కాకుండా దర్శకుడిగా కూడ ఆలోచించమని చెబుతాను.

# 'ఆగస్టు 6 రాత్రి'

ధన్విక్ క్రియేషన్స్ సమర్పణలో స్నేహాలయ క్రియేషన్స్ పతాకంపై యువ ప్రతిభాశాలి ఆర్‌కె గాంధీ దర్శకత్వంలో బి.సుధాకర్, కంభం దినేష్‌కుమార్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ఆగస్టు 6 రాత్రి... సరికొత్త కథాంశంతో తెరకెక్కుతున్న ఈచిత్రం రెండో షెడ్యూల్ పూర్తిచేసుకుంది.. అజయ్ రాహుల్, దుర్గాప్రియ, పవన్ వర్మ, సుస్రితా రాజ్, నాగ మహేష్, ధీరజ అప్పాజీ, ముని చంద్ర, పద్మారెడ్డి, బక్తరపల్లిరవి, రాయదుర్గం రాజేష్, మణిసాయి తేజ, ఆనంద్ మట్ట, శ్రీనిరావ్, వినోద్ కుమార్ తదితరులు నటిస్తున్నారు. క్రైం థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. అంతేకాకుండా లవ్‌స్టోరీ కూడ ఉండటం విశేషం.. ఈచిత్రం చివరి షెడ్యూల్ హైదరాబాద్‌లోజరగనుంది.. దర్శకుడు ఆర్‌కె గాంధీ మాట్లాడుతూ, ఇప్పటికే 5 రోజులు షూటింగ్ పూర్తిచేసుకున్నామని, ఇక బ్యాలెన్స్‌లో ఉన్న పార్ట్‌ను ఒకరోజులో పూర్తిచేస్తామన్నారు.



# స్నానంలో జాగ్రత్తలు



వేసవిలో ఉక్కపోత, చెమట.. కారణంగా రోజు ముగిసే సరికి తీవ్రంగా అలసిపోతుంటాం. దీన్ని దూరం చేసుకొని తిరిగి ఉత్సాహంగా ఉండాలంటే స్నానం చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. అవేంటో చూద్దామా...

**పాలే. తేనెతో....** ఒక కప్పులో పచ్చిపాలు, తేనె సమపాళ్లలో (అరకప్పు చొప్పున తీసుకొని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని స్నానం చేసే నీటిలో కలుపుకోవాలి. కావాలనుకుంటే కొన్ని తాజా గులాబీ రేకల్ని కూడా ఈ నీటికి జత చేయచ్చు. ఈ నీటితో స్నానం చేయడం వల్ల చర్మం తిరిగి తాజాగా మారడంత పాటు, ప్రశావంతంగా మెరిసిపోతుంది. పాలలోని లాక్టిక్ అమ్లం చర్మంపై ఉండే మృతకణాలను తొలగిస్తే, తేనె చర్మానికి తేమనందించి మృదువుగా ఉంచుతుంది.

**సీ సాల్ట్, బేకింగ్ సోడాతో...** సీ స్టాల్, బేకింగ్ సోడా కొద్దికొద్దిగా తీసుకుని స్నానం చేసే నీటిలో వేసి బాగా కలపాలి. ఈ నీటితో స్నానం చేయడం వల్ల చర్మంతిరిగి తాజాగా మారుతుంది. ఇందులో ఉపయోగించిన ఉప్పు చర్మపు పొరల్లో ఉన్న జిడ్డుని తొలగిస్తే బేకింగ్ సోడా ఎక్స్‌పోలియూటర్‌గా పనిచేసి చర్మాన్ని తాజాగా, ప్రకాశవంతంగా కనిపించేలా చేస్తుంది.



**కీరదోస గుజ్జుతో...** కావాల్సినవి : కీరాదోస (పెద్దది)-1, ఎప్సం సాల్ట్-2 కప్పులు, పెప్పర్‌మెంట్ టీ బ్యాగ్స్-3, ముందుగా కీరాదోసం తొక్క, చెక్కేసి ముక్కలుగా కోసుకోవాలి. వాటిని మిక్సీలో వేసి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. దీనిని ఒక మెత్తని వస్త్రంలో వేసి దాని నుంచి వచ్చే రసాన్ని స్నానానికి సిద్ధం చేసుకున్న బకెట్ నీళ్లలో పిండుకోవాలి. తర్వాత ఒక మగ్గు నీళ్ల తీసుకొని అందులో రెండు కప్పుల ఎప్సం సాల్ట్, పెప్పర్‌మింట్ టీ బ్యాగ్స్ వేసి బాగా మరిగించాలి. ఆ నీళ్ల సగం అయ్యే వరకు మరిగించి వాటిని కూడా బకెట్ నీటిలో కలుపుకోవాలి. ఈ నీటితో స్నానం చేస్తే అలసిన చర్మం తిరిగి తాజాగా మారడమే కాదు. మనలో కొత్త ఉత్సాహం వస్తుంది. ఆసక్తి ఉన్నవారు నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్‌ను కూడా కలుపుకోవచ్చు.



**ఇవి కూడా...**1. ఐదారు బ్లాక్ లేదా గ్రీన్ టీ బ్యాగ్స్‌ను లీటర్ నీటిలో వేసి ఆ నీళ్ల సగం అయ్యేంత వరకు బాగా మరిగించాలి. ఈ మిశ్రమాన్ని కూడా స్నానం చేసే నీళ్లలో కలుపుకోవచ్చు.

2. రోజ్ ఆయిల్, ఓట్స్, వివిధ రకాల ఎసెన్షియల్ ఆయిల్స్, సాల్ట్స్, మొదలైనవి ఉపయోగించి కూడా ఎండ కారణంగా అలసిన చర్మానికి తిరిగి సాంత్వన చేకూర్చచ్చు. ❑

# ఆత్మవిశ్వాసంతో జాతీయ స్థాయికి ..

అండా ఉండాల్సిన తండ్రి దూరమైనా.. అమ్మ నీడలో పెరిగారు. కూలీనాలీ చేసుకుంటూ వాళ్లిచ్చిన ఆత్మవిశ్వాసంతోనే జాతీయ స్థాయికి ఎదిగారీ అమ్మాయిలు. ఒకరు పారా ఒలింపిక్స్‌లో రాణించేందుకు సిద్ధమవుతుంటే మరొకరు ఒలింపిక్స్‌లో మెరవాలని కలలుకంటున్నారు. వాళ్లే శ్రీకాకుళం జిల్లా చెందిన పడాల రూపాదేవి. నంద్యాలకు చెందిన పల్లె చౌడేశ్వరి..

**ప్రమాదంలో కాళ్లు కోల్పోయి...** అనుకోని ప్రమాదం తన జీవితాన్ని దెబ్బకొట్టినా.. బ్యాడ్మింటన్‌లో రాణిస్తూ తనేంటో నిరూపించుకుంటోంది రూపాదేవి. శ్రీకాకుళం జిల్లా సంతవు రిటికి చెందిన యశోద, సత్యనారాయణల రెండో కూతురు. ఆరేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయింది. తల్లి వ్యవసాయ కూలి పనులు చేసి చదివించింది. 2019లో డిగ్రీ మొదటి సంవత్సరంలో ఉండగా ఒక రోజు మేడపై నుంచి కళ్లు తిరిగి పడిపోయింది. వెన్నెముక దెబ్బతినడంతో రెండు కాళ్లూ చచ్చుపడిపోయి నడవలేని స్థితి. తమినాడులోని క్రిస్టియన్ మెడికల్ కళాశాల (సిఎంసి)లో చేరి తన పనులు తాను చేసుకొనేందుకు కావాల్సిన శిక్షణ తీసుకుంది. సాఫ్ట్‌వేర్ కోర్సు నేర్చుకుని అమ్మకి ఆర్థికంగా సాయపడాలని బెంగళూరు వెళ్లింది. అక్కడే దివ్యాంగుల కోటాలో ఓపెన్ స్టేట్స్ పారా బ్యాడ్మింటన్ పోటీల సమాచారాన్ని పత్రికలో చూసింది. దాని గురించి ఎలాంటి పరిజ్ఞానం లేకున్నా దరఖాస్తు చేసింది. యూట్యూబ్‌లోనే మెలకువలు నేర్చుకుంది. 2021 డిసెంబరులో తొలి ప్రయత్నంలోనే సత్తా చాటి రజత పతకాన్ని అందుకుంది. ఆనంద్ బ్యాడ్మింటన్ అకాడమీ వ్యవస్థాపకుబు ఆనందకుమార్ ఆమె ప్రతిభను చూసి మైసూరులో ఆరు నెలల పాటు శిక్షణ అందించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ 2022 ఆగస్టులో, 2023 ఫిబ్రవరిలో వరుసగా రెండు స్వర్ణ పతకాలు సాధంచింది. లఖ్‌నవూర్‌లో మార్చి నెలాఖర్లో నిర్వహించిన జాతీయ స్థాయి పారాబ్యాడ్మింటన్ పోటీల్లో సింగిల్స్‌లో స్వర్ణం, డబుల్స్‌లో రజిత పతకం కైవసం చేసుకుంది. ఇలా అవరోధాలను అధిగమిస్తూ ముందుకు సాగుతోంది. వచ్చే నెల థాయ్‌లాండ్‌లో జరగనున్న అంతర్జాతీయ పారాబ్యాడ్మింటన్ పోటీల్లోనూ సత్తా చాటుతానని, తనను ప్రోత్సహిస్తోన్న అమ్మ, ఆర్థికంగా అండగా ఉంటెన్న తాతయ్య, శ్రేయాభిలాషులు తనపై పెట్టుకున్న ఆశల్ని నెరవేరుస్తానని కొండంత ఆత్మవిశ్వాసంతో చెబుతోంది రూప.



పడాల రూపాదేవి.

**పొట్టి దుస్తుల్లో పోటీలకు అవసరమా అన్నారు. .....** పొట్టి దుస్తులు వేసుకోవాలి. పోటీలంటూ ఊరూరా తిరగాలి. ఇంటి పనులు నేర్చుకుని లక్షణంగా ఉంటే మంచి సంబంధాలొస్తాయంటూ చౌడేశ్వరికి ఎంతోమంది ఉచిత సలహాలిచ్చారు. తన పతకాలే వాళ్లకి సమాధానం చెముతాయనుకుందామె. అన్నట్లుగానే జాతీయస్థాయిపవర్ లిఫ్టింగ్‌లో పతాకాల పంట పండిస్తోంది. మాది నంద్యాల జిల్లా చాబోలు. ఊళ్లో పనుల్లేక పట్టణానికి వచ్చేశాం. నాన్న కృష్ణ, అమ్మ భూలక్ష్మి.కొదిపాటి పొలం కౌలుకు చేసే వారు. అమ్మానాన్నలకి మే ముగ్గురం. ఎస్‌వైవిసిపి ప్రభత్వ కళాశాలలో ఇంటర్ చుదువుతున్నా నేను ఏడో తరగతి లో ఉండగా నాన్న గుండెపోటుతో చనిపోయాడు. దాంతో మా జీవితాల తలకిందులయ్యాయి. నాన్న ఆపరేషన్ కోసం చేసిన అప్పు తీర్చడానికి అమ్మ కూలీకి వెళ్లేది. ఆ పనులు లేకపోతే ఇళ్లలో పనికి వెళుతుంటుంది. అమ్మ ఒక్కతే కష్టపడుతుంటే చూడలేక వేసవి సెలవుల్లో నేను కూలీకి వెళ్తుంటా. స్కూల్లో త్రోబాల్ ఆడటం నేర్చుకుని రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నా. కబడ్డీ ఆడగలను. కానీ శిక్షణ తీసుకునేందుకు డబ్బులేక ఆగిపోయా. పట్టణంలోని మహంకాళీ హనుమాన్ వ్యాయమశాలలో పవర్ లిఫ్టింగ్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నారని తెలుసుకుని వెళ్లా. ఏడాదంతా కష్టపడి మెలకువలను తెలుసుకున్నా. కోచ్ చెన్నెంశెట్టి పులయ్య సాయంతో పవర్ లిఫ్టింగ్‌పై పట్టు సాధించాను. 2019 వైజాగ్ స్టీల్‌ప్లాంటులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రజతం సాధించాను. ఆ విజయం ఇచ్చిన ఉత్సాహంతో తర్వాత ఎన్నో రాష్ట్రస్థాయి పతకాలు సాధించా. చత్తీస్‌గఢ్, మహారాష్ట్రల్లో జాతీయ పోటీల్లో స్వర్ణాలు సాధించా. ఈ ఏడాది విశాఖ స్టీల్‌ప్లాంటులో జాతీయ పోటీల్లో స్వర్ణంతోపాటు స్ట్రాంగ్ ఉమెన్ ఆఫ్ ఇండియా పురస్కారమూ దక్కింది. అనే చౌడేశ్వరి శాకాహారి కావడం విశేషం. ఒలింపిక్స్‌లో స్వర్ణాన్ని గెలిచి మా కోసం అహోరాత్రాలూ కష్టపడుతున్న అమ్మకు బహుమతిగా ఇవ్వడమే తన కల అంటోందీ అమ్మాయి. ❑



పల్లె చౌడేశ్వరి..

## చెలి చిట్కా



కూరగాయలు తరిగే చాపింగ్ బోర్డును నిమ్మచెక్కతో రుద్దండి ఆ తర్వాత మామూలుగా కడిగేయడం వల్ల ఉల్లి, వెల్లుల్లి వంటి వాసనలు రావు. ❑

# మినప వడియాలు



ఎండ కాలం లో ఎండ బెట్టి వండుకునే వడియాలను చేద్దాం. ఇంతకీ ఇవి అర్మపక్వాలా? అగ్నిపక్వాలా? ఎండలో ఎండుతాయి. మంటకు పొంగుతాయి. వంటకాలకు తోడయ్యి.. జిహ్వాను సంతోషపరుస్తాయి. సంతృప్తికరమైన భోజనాలనికి మినిమమ్ గ్యారంటీనిస్తాయి.

**కావలసినవి :** మినపప్పు-అరకేజీ, పచ్చిమిర్చి-7 లేదా 8, జీలకర్ర-టీస్పూన్, అల్లం - రెండు అంగుళాల ముక్క, ఉప్పు టేబుల్‌స్పూన్..

**తయారీ :** మినపప్పు కడిగి మునిగేలా నీటిని పోసి రాత్రంతా నానబెట్టాలి.

2. ఉదయాన్నే గ్రైండర్‌లో మెత్తగా రుబ్బాలి. మనపప్పు మెదిగేటప్పుడు అందులో ఉప్పు, పచ్చిమర్చి జీలకర్ర వేయాలి. మొత్తం మెత్తగా మెదిగిన తరవాత ఒక గిన్నెలోకి తీసుకుని కలిపితే వడియాల పిండి రెడీ. తడి వస్త్రాన్ని లేదా పాలిథిన్ షీట్‌ని ఎండలో పరచి దాని మీద వడియాలు పెట్టుకోవాలి. ఒక గిన్నెలో నీటిని తీసుకుని అందులో స్పూన్‌ని ముంచి అప్పుడు పిండి తీసుకుంటే పిండి సులువుగా జారుతుంది. ❑

# ఎండాకాలం చల్లగా, హాయిగా..

అదిరే ఈ ఎండల్లో నూనె పదార్థాలు పెద్దగా రుచించవు. చల్లటివి తినాలి, తాగాలి అనిపిస్తుంది. అలాగని వంటింట్లో చెమలు కక్కుతూ గంటల తరబడ శ్రమించాలంటే కష్టం. అందుకే తేల్గిగా, త్వరగా పూర్తియ్యే లాంటివి ప్రయత్నించండి. పిల్లలూ, పెద్దలూ అందరూ ఇష్టంగా ఆరగిస్తారు.

- ఈ కాలం కాఫీ, టీలకు బదులు మజ్జిగ, రాగిజావ, నిమ్మకాయ షర్బత్, పుచ్చకాయ జ్యూస్, కర్బూజా రంస లాంటి నోటికి హితవుగా ఉంటాయి. ఆరోగ్యానికీ మంచిది.



- కస్టర్డ్ పొడర్లలో నచ్చిన ఫ్లేవర్ తెచ్చుకుంటే నిమిషాల్లో కస్టర్డ్ తయారైపోతుంది. యాపిల్, అరటి, కర్బూజా లాంటి పండ్ల ముక్కలు కలిపితే పసందుగా ఉంటుంది.
- ముందు రాత్రి నానబెట్టిన పెసలు, శనగల్లో ఉప్పు, మిరియాల పొడి, నిమ్మరసం వేసి తింటే జిహ్వాకు రుచిగా ఉండటమే కాదు, మంచి పోషకాహారం కాబట్టి ఎండలకు నీరసమూ రాదు.
- కీర దోసను సగానికి చీల్చినట్లు కోసి అందులో గింజలు తీసేసి ఉల్లి, టమాటో ముక్కలు నానబెట్టిన శనగలు, ఉప్పు, మిరియాల పొడి, నిమ్మరసాలతో చేసే కుకుంబర్ బోట్స్ నోరూరించేలా ఆకర్షణీయంగా కనిపిస్తాయి. తీపి ఇష్టపడే వాళ్ల ఉప్పు బదులుగా పంచదార వేసుకుంటే అదో గమ్మత్తయిన రుచి.
- యాపిల్ లేదా పీచ్‌తో మిల్క్ షేక్ చేయమంటే పిల్లలు కూడా సులభంగా సరదాగా చేసేస్తారు.
- రసాయనాల కూల్ డ్రింక్స్ ఎంత హానికరమో తెలుసు కనుక మామిడి, సపోటా లాంటి ఈ కాలపు తాజా పండ్లరసం తాగితే రుచికిరుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం.
- ఉల్లి, టొమాటోల స్టఫ్‌తో బ్రెడ్ శాండ్‌విచ్, గ్రీన్ చట్నీ ఈ కాలంలో సులువుగా చేసుకునే చక్కటి అల్పాహారం. ❑

# ఇంట్లో మొక్కలతో లాభాలెన్నో..

మొక్కల్ని పెంచడం కొందరికో వ్యాపకం.. ఇంటి అలంకరణలో భాగంగానూ పెంచుతారు. చూడటానికి అందంగా ఉండటమే కాదు. వాటి వల్ల ఎన్ని ప్రయోనాలున్నాయో తెలుసా? తోట ఉన్నా రోజంతా అక్కడే గడపలేం. పైగా అందరికీ అంత వెసులుబాటు ఉండదు. అందుకే మంచి ఇండోర్ మొక్కల్ని ఎంపిక చేసుకొని పెంచేయండి... ఇంట్లో వంట చేసినప్పుడు ఘాటు వాసనలు వస్తుంటాయి. మొక్కలు వాటితోపాటు వేడిని కూడా తగ్గిస్తాయి. స్పైడర్, పీస్‌లిల్లీ, వంటివైతే గాల్లోని కాలుష్యాన్ని తగ్గించి, స్వచ్ఛతను పెంచుతాయి. వీటి వాసనకు మానసిక స్థితి మెరుగుపడి, ఒత్తిడి తగ్గుతుంది.



**ప్రశాంతంగా...** మానసికంగా ధైర్యంగా ఉండేందుకు మొక్కలు చక్కగా తోడ్పడతాయి. ఆకుపచ్చగా ఉన్న వాటిని చూస్తూ కూర్చున్నప్పుడు మనసు ప్రశాంతంగా మారుతుంది. అదీకాక మనం పెంచిన మొక్కలు ఎదుగుతుంటే సంతోషంగానూ ఉంటుంది. మొక్కల మధ్య తిరుగుతుంటే గాలి, రంగు మరింత ఉత్సాహంగా పనిచేసేలా మెదడును ప్రోత్సహిస్తాయి. దాంతో పాటు సానుకూల ధోరణి కూడా ఏర్పడుతుంది.

**అలర్జీలనూ తగ్గించేలా..** మొక్కల నుంచి వచ్చే స్వచ్ఛమైన గాలి మనకు జలుబు, దగ్గు లాంటివి రాకుండా ఆపుతుంది. ఇంట్లో తులసి మొక్కల్లాంటివి పెంచుకుంటే రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు అలర్జీలనూ దూరం చేస్తాయి.

**మంచి నిద్ర..** ఒత్తిడి తగ్గి మానసికంగా ప్రశాంతంగా ఉన్నామంటే వెంటనే నిద్ర పట్టేస్తుంది. అలా తేలికగా నిద్రలోకి జారుకునేలా చేసే లావెండర్ వంటి మొక్కలని ఎంపిక చేసుకోవచ్చు. వీటితో మనసుకు హాయిగా అనిపించి గాఢనిద్రలోకి వెళ్లిపోతాం. ❑

# బెదరింపులనెదుర్కొనేలా..

స్కూల్ మారినప్పుడు, కొత్తగా కాలేజీలో చేరినప్పుడు కొన్ని సార్లు పిల్లలకు టీజింగ్ లేదా బెదిరింపులూ ఎదురవుతాయి. వీటిని నుంచి ఎలా బయట పడాలో తల్లిదండ్రులు ముందు నేర్పించాలంటున్నారు. నిపుణులు. లేదంటే ఇవి భవిష్యత్తుపైనా ప్రభావం చూపిస్తాయంటున్నారు.

సహ విద్యార్థుల బెదిరింపులు పిల్లల మానసికారోగ్యంపై ప్రభావం చూపుతాయి. రోజులో ఎక్కువ సమయం తరగతిలోనే గడిపే పిల్లలకు వారి చుట్టూ వాతావరణం సానుకూలంగా ఉంటేనే చదువుపై శ్రద్ధ ఏకాగ్రత ఉంటాయి. లేదంటే అన్నింటా వెనుకబడటమే కాదు, మనసులోని భయాన్ని చెప్పలేక తీవ్ర ఒత్తిడికి గురవుతారు. ఇది క్రమేపీ కుంగుబాటును లోనుచేస్తుంది. పిల్లలను స్కూలు, కాలేజీలో చేర్చేటప్పుడు అక్కడ ర్యాగింగ్ ఉన్నట్లు గమనిస్తే యాజమాన్యానికి తల్లిదండ్రులు ఆ సమాచారాన్ని ఆందించాలి.



గుర్తించి... విద్యాసంస్థల్లో బెదిరింపులు లేదా ర్యాగింగ్ ఎలా ఉంటుందో ముందుగానే పిల్లలతో చెప్పాలి. దీన్నెలా ఎదుర్కొవాలో నేర్చుకుంటే భయ పడాల్సిన అవసరం లేదని అవగాహన కలిగించాలి. బాధించే వారి నుంచి ఎలా తప్పించుకోవచ్చో నేర్పించాలి. అలాంటి సందర్భాలు ఎదురైనప్పుడు కుటుంబ సభ్యుల సహకారం తీసుకుంటే ఈ సమస్యతేలికగా పరిష్కరించుకోవచ్చని తెలియజేయాలి. ❑



# పవ్వళించిన విష్ణువు-లక్ష్మీదేవి పాదసేవ

క్షీర సముద్రంలో ఆదిశేషునిపై విష్ణుమూర్తి పవ్వళించి ఉంటాడని, లక్ష్మీదేవి ఆయన పాదాలను వత్తుతుంటూ ఒకసారి లాలాజీని (రామచంద్రజీని) అది నిజామా, దాని భావమేమని అడిగారు. అప్పుడు లాలాజీ దాన్ని ఇలా వివరించారు. అదంతా అలంకారాత్మక వర్ణన మాత్రమే. క్షీరసముద్రం అంటే ఆధ్యాత్మిక ఆ సాగరం ఆధిశేషుడనే సర్పము. విషయవాసునలకు చిహ్నాము ఆ పరమాత్ముని పాదాలాత్తుచున్న లక్ష్మీదేవి మాయకు ప్రతిక. అంటే తన విషయవాసనలను అదుపులో ఉంచుకొన్ని వారికి మాయదాసి అవుతుంది. అది దీని అర్థం విషయవాసనలను అధిగమించిన వాడు విష్ణువుని కూడా మనం భావించవచ్చు. పురాణాల్లోవున్న ఎన్నో కథల్లో అంతరార్థముంటుంది. దాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అవన్నీ అలాగే జరిగి ఉంటాయని గుడ్డిగా నమ్మరాదు, లేదా అర్థం పర్థం లేని కథలని తీసిపారేయరాదు. దుర్భేద్యమైన పురాణాలలో నుండి సులభంగా అర్థమయ్యే నైతిక సూత్రాలు వెలువడాలి, అని అంటాడు. వివేకా నందస్వామి పాలసముద్రం, పెరుగు




సముద్రం, వెన్న సముద్రం, నెయ్యిసముద్రం నిజంగా ఎక్కడ ఉంటాయని ఏ మూర్ఖుడూ చెప్పడు నమ్మడు, వివేకాన్ని వినియోగించి మనం తాత్పర్యాన్ని గ్రహించి మనల్ని మనం ఉద్ధరించుకోవాలి.

- రాచమడుగు శ్రీనివాసులు.

ఆధ్యాత్మికం


# ఆమె అభిమానులు.. 40 కోట్లు !

ఇన్‌స్టాగ్రామ్ స్టార్ ఎవరో తెలుసా? అమెరికన్ పాప్‌సింగ్ సెలెనా గొమెజ్. ఆమెకు ప్రపంచవ్యాప్తంగా అభిమాన గణముంది. ఇన్‌స్టాలో ఆమెను అనుసరించేవారి సంఖ్య40 కోట్లు. అందుకే పోస్టు పెడితే క్షణాల్లో లక్షల్లో లైకులు. వీడియో పెడితే పెడితే క్షణాల్లో లక్షల్లో లైకులు, వీడియో పెడితే కామెంట్ల వరద వాటితో తనకు కాసుల వర్షమూ కురుస్తోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఎకువమంది ఫాలోయర్లున్న మహిళెవరా అని పరిశీలిస్తే ఈమె అని తేలింది. గతంలో ఈ స్థానంలో నటి, వ్యాపారవేత్త కైలీ జెన్నర్ ఉండేది. 382 మిలియన్ల (38.2కోట్ల) ఫాలోయర్లతో ప్రథమ స్థానంలో ఉన్న అమిడను దాటి సెలెనా మొదటి స్థానంలో నిలిచింది. 2002లో 'బార్నీ అండ్ ఫ్రెండ్స్' అనే సీరియర్‌తో సెలెనా కెరియర్ ప్రారంభించింది. చిన్నప్పుడు కెమెరా అంటేనే భయపడేదాన్ని. యాక్షన్, కట్ పదాలసలు పరిచయమే లేదు. బార్నీ నుంచి ప్రతి విషయాన్నీ నేర్చుకున్నా అనే సెలెనా 17 ఏళ్లప్పుడు యూనిసెఫ్‌కు బ్రాండ్ అంబాజిడర్ అయ్యింది. 2017లో బిల్‌బోర్డ్ ఉమెన్ ఆఫ్ ద ఇయర్‌గా ఎంపికైన



ఈమె నటి, గాయని, నిర్మాత, వ్యాపారవేత్తగానేకాదు. ఇంకా ఎన్నో అంశాల్లో దూసుకెళుతోంది. సాయం లోనూ ముందే అనేక స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేస్తోంది. ఇటీవల ఈమె నటించిన కొత్త సిరీస్ 'ఓన్లీ మర్డర్స్' ఇన్ ద బల్డింగ్ చిత్రంలోని ఫొటో ఇన్‌స్టాలో పోస్టు చేశాక ఫాలోయర్లు అమాంతం పెరిగారట. ఇంత అభిమానులున్న ఈమె మాత్రం ఒత్తిడికి గురైతే సోషల్ మీడియా నుంచి విరామం తీసుకుంటుందట. ఇదెంతో ఆరోగ్యకరమైన నియమం. ఆలా మానసిక ప్రశాంతత కలుగుతుంది. ❑

# మొటిమలకు మంచి మందు



- టి ట్రీ నూనె మొటిమలకు మంచి మందు. ఇది చర్మంలో త్వరగా ఇంకిపోతుంది. దీంతో ముఖాన్ని రాత్రి సమయాల్లో మృధువగా మర్దనా చేసుకుంటే మొటిమలు రాకుండా పరిరక్షిస్తుంది.
- తలలో చుండ్రు కూడా మొటిమలకు ప్రభావాన్ని చూపుతాయి. మరికొందరికి సబ్బు, షాంపూవంటివి మారినప్పుడు కూడా మొటిమలు వస్తాయి. కొందరిలో హార్మోన్ల ప్రభావమూ కారణమవుతుంది. వైద్యులను సంప్రదించి ఈ సమస్యనుంచి బయటపడాలి.
- మొటిమలు తగ్గుముఖం పడుతున్నప్పుడు చాలామంది గొటితో గిల్లుతుంటారు. దీన్ని వల్ల ఆ ప్రాంతంలో మచ్చలేర్పడి శాశ్వతంగా ఉండిపోతాయి. వీటిపై రోజుకి రెండుసార్లు పుచ్చకాయ రసం లేదా తేనె రాస్తే చాలు. మటుమాయం అవుతాయి. ముఖమూ కాంతులీనుతుంది. ❑

# పిఎస్జీ క్లబ్‌కు మెస్సీ రాంరాం!



**ప్యారిస్:** కొంతకాలంగా క్లబ్ మేనేజ్‌మెంట్‌తో అభిప్రాయభేదాలు, అభిమానులనుంచి విమర్శలు రావడంతో పారిస్ సెయింట్ జర్మన్ (పిఎస్‌జి) జట్టుతోరెండేళ్ల ఒప్పందానికి అగ్రశ్రేణి ఫుట్‌బాలర్ లియోనెల్ మెస్సీ చిరునవ్వుతో ముగింపు పలికాడు. పీఎస్జీ సొంతమైదానం పార్క్ ది ప్రిన్సెస్ స్టేడియంలో క్లెర్మాంట్‌తోజరిగిన మ్యాచ్ ఆతనికి చివరిమాచ్ అవుతోంది. ఈ మ్యాచ్‌లో పిఎస్జీ 2:3తో ఓడింది. మ్యాచ్ ఆరంభానికి ముందు మైదానంలో వ్యాఖ్యాత మెస్సీ పేరుప్రకటించినపుడు స్టాండ్స్‌లోని ఫ్యాన్స్ ఆతడిని కించపరిచేలా అరిచారు.

అవేమీ పట్టించుకోని మెస్సీ తన ముగ్గురుపిల్లల చేతులుపట్టుకుని చిరునవ్వుతో మైదానంలో ప్రవేశించాడు. పిఎస్జీతరపున చివరి మ్యాచ్‌లోనూ గోల్‌కొట్టేందుకు ఆతడు తీవ్రంగా ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. మ్యాచ్ ముగిసాక సహచర ఆటగాళ్లను హత్తుకున్న ఆతడు ప్రత్యర్థి ఆటగాళ్లతో చేతులు కలిపాడు. ఈ రెండేళ్లపాటు ఆడే అవకాశం కల్పించిన క్లబ్‌కు పారిస్‌కు అక్కడి ప్రజలకు ధన్యవాదాలు భవిష్యత్తులో ఈక్లబ్‌మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నానని మెస్సీ అన్నాడు.

పిఎస్జీతో ఆడటం సంతోషకరంగానే ఉందని ఈ ఏడాది మార్చిలో ఆతడు చెప్పడంతో మరో ఏడాది ఈ క్లబ్‌తోనే ఉంటాడని భావించారు. కాని తర్వాత తమ అనుమతిలేకుండానే సౌదీ అరేబియా వెళ్లాడని మెస్సీని క్లబ్ సస్పెండ్ చేసింది. పిఎస్జీ తరపున మెస్సీ 32 గోల్స్‌చేయడంతోపాటు 35 గోల్స్‌లో సాయం చేసాడు. జట్టుకు రెండు ఫ్రెంచ్‌లీగ్ టైటిళ్లు, ఓ ఫ్రెంచ్ ఛాంపియన్ ట్రోఫీ అందించాడు. ఆతడు సౌదీ అరేబియాకు చెందిన ఒకక్లబ్‌తో ఒప్పందం చేసుకున్నట్లు ఫుట్‌బాల్ ఫ్యాన్స్ చెపుతున్నారు.



# ఆస్ట్రేలియా నా టైటిల్ ఫేవరెట్

## పాక్ మాజీ క్రికెటర్ వసీమ్ అక్రమ్

**కరాచి:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌పై టైటిల్ విన్నర్ ఎవరన్న అంశంపై విపరీత అంచనాలు ట్రోల్ అవుతున్నాయి. డబ్ల్యుటిసి ఫైనల్‌పై పలువురు మాజీక్రికెటర్లు తమ అంచనాలు చెప్పేస్తున్నారు. పాకిస్థాన్‌క్రికెట్ దిగ్గజం వసీమ్ అక్రమ్ మాట్లాడుతూ ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకునే అవకాశాలు భారత్‌కంటే ఆస్ట్రేలియాకే ఎక్కువగా ఉన్నాయన్నాడు. ఓవల్‌లో సాధారణంగా టెస్టుమ్యాచ్‌లు ఆగస్టు చివరివారం లేదా సెప్టెంబరు మొదటివారంలోజరుగుతాయి. అప్పుడు పిచ్‌బాగా డ్రైగా ఉంటుంది. బ్యాటర్లకు అనుకూలంగా ఉంటుంది. కానీ డబ్ల్యుటిసి ఫైనల్‌మాత్రం జూన్‌లో జరుగుతోంది. పిచ్ ఇపుడు ఫ్రెష్‌గా ఉంటుంది. దీనితో పిచ్‌లలో బంతి బౌన్స్ అయ్యే అవకాశం ఎక్కువ ఉంటుంది. డ్యూక్ మబంతి ఎక్కువగా స్వింగ్ అవుతుందని, డ్యూక్‌బంతి కూకాబురా కంటే చాలా గట్టిగా ఉంటుందని, ఆసీస్ బౌలర్లు ఎక్కువగా బౌన్సర్లు వేస్తే భారత బ్యాటర్లు కచ్చితంగా ఇబ్బందులుపడతారని అక్రమ్ అన్నాడు. భారత్ బౌలింగ్ ఎటాక్ ఆస్ట్రేలియాతోపోలిస్తే కొంత వీక్‌గా ఉంటుందని, నావరకూ అయితే ఆస్ట్రేలియానే టైటిల్ ఫేవరెట్ అని ఒక ఐసిసి ఈవెంట్‌లో అన్నాడు. సాధారణంగా టెస్టుక్రికెట్‌లో కూకబుర్రా బంతిని వాడతారు. కానీ డబ్ల్యుటిసి ఫైనల్‌లోమాత్రం డ్యూక్ బంతిని ఐసిసి ఉపయోగిస్తోంది.

# ఇంగ్లండ్‌కు మారుతున్న ఐసిసి టి20 వేదిక



**దుబాయి:** ఐసిసి టి20 ప్రపంచకప్ 2024 వేదిక మారే సూచనలు ఎక్కువగా ఉన్నాయి. షెడ్యూలుప్రకారం వచ్చే ఏడాదిజూన్‌లో వెస్టిండీస్, లేదా అమెరికా వేదికగా ఈ మెగా ఈవెంట్ జరగాలి. అయితే అంతకుముందు వెస్టిండీస్ ఐసిసి ఈవెంట్‌లు నిర్వహించినా అమెరికాకు మాత్రం ఒక ప్రధాన క్రికెట్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి. ఈక్రమంలో టి20 ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీని నిర్వహించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను అమెరికా ఇంకా సిద్ధంచేయలేదు. ఈ టోర్నీ ఆరంభానికి ముందు ఇంకా ఏడాదిసమయం మాత్రమే ఉన్నందున ఐసిసి నిర్దేశించిన మౌలిక సదుపాయాలను అమెరికా ఏర్పాటుచేయడం కష్టమే అని చెప్పాలి. దీనితో టోర్నీ వేదికను మార్చాలని ఐసిసి భావిస్తోంది. ఈ మెగా ఈవెంట్‌ను ఇంగ్లండ్‌లోనిర్వహించాలని ఐసిసి భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఇంగ్లండ్ క్రికెట్ బోర్డుతో ఐసిసి సంప్రదింపులు జరిపిందని చెపుతున్నారు. కాగా టి20 ప్రపంచకప్ 2030 ఆతిథ్య హక్కులను ఇంగ్లండ్, ఐర్లాండ్, స్కాట్‌లాండ్‌లు సంయుక్తంగా దక్కించుకున్నాయి. ఈ నేపథ్యంలో టి20 ప్రపంచకప్ 2024ను ఇంగ్లండ్ నిర్వహిస్తే టి20 ప్రపంచకప్ 2030ని వెస్టిండీస్ అమెరికా నిర్వహించే ఛాన్స్ ఉంది.



# ఆసీస్‌కు కన్సల్టెంట్‌గా ఆండీ ఫ్లవర్

**లండన్:** టీమిండియాతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కుముందు క్రికెట్ ఆస్ట్రేలియా కీలక నిర్ణయం తీసుకుంది. డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం తమ జట్టు బ్యాక్‌రూమ్ కన్సల్టెంట్‌గా జింబాబ్వే మాజీ కెప్టెన్ ఆండీ ఫ్లవర్‌ను నియమించింది. ఇంగ్లండ్‌పరిస్థితులపై కోచ్‌గా ఫ్లవర్‌కు అపారమైన అనుభవం ఉండటంతో సిఎ ఈనిర్ణయం ప్రకటించింది. కాగా 2009నుంచి 2014వరకూ ఇంగ్లండ్ జట్టుకు హెడ్‌కోచ్‌గా ఫ్లవర్‌పనిచేసాడు. అంతకుముందు ఇంగ్లీష్ జట్టుకు డైరెక్టర్‌గా పనిచేసాడు.

ఆతడు హెడ్‌కోచ్‌గాఉన్నపుడు ఇంగ్లండ్‌జట్టు మూడు సార్లు యాషెస్ విజేతగా నిలిచింది. అదేవిధంగా ఐపిఎల్‌లో లక్నో సూపర్‌జెయింట్స్ జట్టుకు హెడ్‌కోచ్‌గాఫ్లవర్ పనిచేసాడు. ఇక డబ్ల్యుటిసి ఫైనల్ తర్వాత యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్ జట్టుతో ఆస్ట్రేలియా తలపడుతుంది. ఈ చరిత్రాత్మక టెస్ట్‌సిరీస్‌లో కూడా ఆసీస్‌జట్టుకు ఫ్లవర్ బ్యాక్‌రూమ్ కన్సల్టెంట్‌గా నియమించే అవకాశం ఏర్పడింది. కాగా జూన్ ఏడునుంచి లండన్‌లోని ఓవల్ మైదానంలో భారత్ ఆస్ట్రేలియాలమధ్య ఈ ఫైనల్ జరుగుతుంది. ఫైనల్‌కోసం ఆసీస్ జట్టు కెప్టెన్‌గా పాట్‌కమిన్స్, స్టీవ్‌స్మిత్, డేవిడ్ వార్నర్, స్కాట్ బోలాండ్, అలెక్స్ క్యారీ, కామెరాన్‌గ్రీన్, మార్కస్ హ్యారిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిష్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్, నాథన్ లియోన్, మిచెల్ మార్ష్, టాడ్‌మర్ఫీ, మిచెల్ స్టార్క్, మాథ్యూ రెన్షాలున్నారు. ఇక భారత్ జట్టుపరంగా కెప్టెన్‌గా రోహిత్ శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, ఛతేశ్వర్‌పుజారా, అజింక్యరహానె, ఇషాన్‌కిషన్ ఆర్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్‌పేటల్, కెఎస్‌భరత్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లుంటారు.

# మమ్మల్నిచూసి ఆసీస్‌జట్టు భయపడుతోంది

## మాజీ కెప్టెన్ రన్‌మెషీన్ విరాట్‌కోహ్లీ



**లండన్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు ముందు టీమిండియా స్టార్ ఆటగాడు విరాట్‌కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. ఆస్ట్రేలియా గడ్డపై వరుసగా రెండు సిరీస్‌లలో విజయం సాధించడంతో కంగారూ జట్టు టీమిండియాను చూసి భయపడుతోందని అన్నాడు. 2018:19 ఆసీస్‌టూర్‌లో కోహ్లీ కెప్టెన్సీలో టెస్టుసిరీస్‌ను భారత్ సొంతంచేసుకోగా 2020:21లో రహానె సారథ్యంలో కూడా చరిత్రాత్మక టెస్టుసిరీస్ విజయం సాధించింది. అయితే ఈ సిరీస్‌లో తొలిటెస్టుకు విరాట్‌కోహ్లీనే నాయకత్వం వహించాడు. అయితే వ్యక్తిగత కారణాలవల్ల కోహ్లీస్వదేశానికి రావడంతో రహానె టీమిండియా సారథ్య బాధ్యతలుచేపట్టాడు. ఇదేవిషయమై తాజాగా ఒక క్రీడా టివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టెస్టు క్రికెట్ తొలిరోజుల్లో భారత్ ఆస్ట్రేలియాలమధ్య పోటీ చాలాతీవ్రస్థాయిలో ఉండేదని, రెండుజట్ల మధ్య ఉద్రిక్తంగా జరిగేదన్నాడు. మేం ఆస్ట్రేలియాలో వరుసగా రెండు సిరీస్‌లు గెలిచిన తర్వాత ఆపోటీ కాస్త గౌరవంగా మారింది. అప్పటినుంచి మమ్మల్ని ఆసీస్‌జట్టు తేలికగా తీసుకోవడంలేదు. వారి గడ్డపైకూడా మేం గట్టిపోటీనిచ్చాం. అలా అని ఆసీస్‌ను మేం తేలిగ్గా తీసుకోబోమని కోహ్లీ అన్నాడు. ఓవల్‌మైదానంపై మాట్లాడుతూ అక్కడిపరిస్థితులకు త్వరగా అలవాటుపడిన జట్టే ఛాంపియన్‌గా వస్తుందని అన్నాడు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజంతా అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. చివర్లో అమ్మకాలు వెల్లువెత్తడంతో సూచీలు ఇంట్రాడే గరిష్టాల నుంచి దిగొచ్చాయి. ఉదయం సెన్సెక్స్ 62,759.19 వద్ద లాభాలతో ప్రారంభమై చివరికి 240.36 పాయింట్లు పుంజుకొని 62,787.47 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 59.75 పాయింట్లు పెరిగి 18,593.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.68 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, మారుతి సుజుకి, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, టిసిఎస్, భారతీఎయిర్‌టెల్, టైటాన్, ఎన్‌టిపిసి వంటి షేర్లు అత్యధికంగా క్షీణించాయి. మహీంద్రా గ్రూప్ అమర్‌జ్యోతి బారువాను ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా నియమించింది. గ్రూప్ స్ట్రాటజీ ఆఫీస్‌కు నేతృత్వం వహిస్తూ గ్రూప్‌లోని అన్ని వ్యాపారాలతో ఆయన దగ్గరా పని చేయనున్నారు. మహీంద్రా అండ్ మహీంద్రా షేరు ధర సోమవారం 3.99 శాతం పెరిగి రూ.1,394.95 వద్ద నిలిచింది.



# టూ వీలర్ సేల్స్ రయ్..రయ్..

**న్యూఢిల్లీ, జూన్ 5:** వాహన రిటైల్ విక్రయాలు మే నెలలో వార్షిక ప్రాతిపదికన 10 శాతం వృద్ధి చెందాయి. దాదాపు అన్ని విభాగాల్లో వృద్ధి నమోదైనట్లు వాహన డీలర్ల సమాఖ్య ఫాడా తెలిపింది. ద్విచక్ర వాహన అమ్మకాల్లో 9శాతం, త్రిచక్ర వాహనాలు 79శాతం, ప్రయాణికుల వాహనాలు 4శాతం, ట్రాక్టర్లు 10శాతం, వాణిజ్య వాహన విక్రయాల్లో 7శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపింది. కరోనా కంటే ముందుతో పోలిస్తే మాత్రం విక్రయాలు ఇంకా రెండు శాతం పుంజుకోవాల్సి ఉంది. అత్యధికంగా ద్విచక్ర వాహన విభాగపు అమ్మకాలు కరోనా ముందు కంటే ఇంకా 8శాతం తక్కువగా ఉన్నాయి. వాణిజ్య వాహన విక్రయాలూ 7శాతం పుంజుకోవాల్సి ఉంది. విద్యుత్తు వాహన విక్రయాలు మే నెల నుంచి వృద్ధిని నమోదు చేసినట్లు ఫాడా నివేదిక తెలిపింది. మొత్తం రిటైల్ విక్రయాల్లో ఈవీల వాటా 8శాతమని వెల్లడించింది. మొత్తం ఈవీ విక్రయాల పెరుగుదలలో ద్విచక్ర వాహనాల వాటా 7శాతం కాగా, త్రిచక్ర వాహన అమ్మకాలు 56శాతం పుంజుకున్నట్లు తెలిపింది. పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో ద్విచక్ర వాహన విక్రయాల్లో మంచి వృద్ధి నమోదైనట్లు ఫాడా అభిప్రాయపడింది. జూన్ నుంచి ఫేమ్-2 సబ్సిడీ తగ్గనున్న నేపథ్యంలోనూ విక్రయాలు పుంజుకున్నాయని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ అమ్మకాలు పెరిగాయని తెలిపింది. క్రితం నెల పివి విక్రయాల్లో తగ్గుదల నమోదైన విషయం విదితమే. అయితే కార్లు అందుబాటులోకి రావడం, పెండింగ్ ఆర్డర్లను కంపెనీలు అందచేయడం, కొత్త మోడళ్ల రాకతో మే నెలలో తిరిగి కార్ల విక్రయాలు పుంజుకున్నాయి.



# ఆరేళ్ల గరిష్టానికి టాటా మోటార్స్ షేర్లు



**ముంబై, జూన్ 5:** దేశీయ స్టాక్ మార్కెట్లలో టాటామోటార్స్ కంపెనీ షేర్లు రికార్డుల మోత మోగిస్తున్నాయి. కంపెనీ షేర్లు ఆరేళ్ల గరిష్టానికి చేసుకోవడంతో ఇన్వెస్టర్లు సంతోషంగా ఉన్నారు. కంపెనీ షేర్ల పెరుగుదలకు గుజరాత్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఎలక్ట్రిక్ కార్ల విక్రయాల్లో దేశంలో దూసుకుపోతున్న టాటా మోటార్స్, సొంత అవసరాల కోసం లిథియం -అయాన్ బ్యాటరీల తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం రూ.13వేల కోట్లను ఇన్వెస్ట్‌చేసేందుకు గుజరాత్ విజయ్ రూపానీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడంతో స్టాక్ లాభపడుతోంది. టాటా మోటార్స్ స్టాక్ ఈ క్రమంలో 52వారాల గరిష్టాలకు చేరింది. బ్యాటరీల తయారీ ప్లాంట్ ఏర్పాటు వల్ల పరోక్షంగా టాటా మోటార్స్ కంపెనీకి, ప్రత్యక్షంగా టాటాల ఎలక్ట్రిక్ కార్ల తయారీకి దోహదపడడంతో షేర్ల కొనుగోలుకు ఇన్వెస్టర్లు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. గత యేడాది డిసెంబర్ 26న కంపెనీ షేర్లు యేడాది కనిష్టస్థాయి అయిన రూ.375.5కి చేరింది. అయితే తాజా పెరుగుదల నేపథ్యంలో టాటా మోటార్స్ కంపెనీ మార్కెట్ విలువ దాదాపు రూ.2 లక్షల కోట్లకు సమీపానికి చేరుకుంది.

# ఇన్ఫోసిస్ సిఇఒ జీతం కుదింపు

**ముంబై, జూన్ 5:** ఇండియన్ ఐటి సేవల కంపెనీల్లో ఇప్పుడు జీతాల కోత కొనసాగుతోంది. వ్యాపార ఆదాయాల్లో వచ్చిన మార్పులు, తగ్గుతున్న లాభాలతో టెక్ కంపెనీలు ఖర్చుల కోతలను ప్రారంభించాయి. దేశంలో టాప్ టెక్ కంపెనీల్లో ఒకటిగా ఉన్న ఇన్ఫోసిస్ కంపెనీ సిఇఒ సలీల్ పరేఖ్ వార్షిక వేతనాన్ని 21శాతం మేర తగ్గించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో తక్కువ జీతాన్ని పొందినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో కంపెనీ నుంచి రూ.56.44 కోట్లను పరిహారంగా కంపెనీ నుంచి అందుకున్నారు. అయితే దీనికి ముందు యేడాది ఆయన మొత్తం పరిహారం రూ.71కోట్లుగా ఉంది. ఇదే క్రమంలో ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు చెల్లించాల్సిన వేరియబుల్ వేతనాన్ని కూడా తగ్గించింది. మార్చి 2023తో ముగిసిన త్రైమాసికంలో ఇన్ఫోసిస్ తన ఉద్యోగుల సగటు వేరియబుల్ వేతనాన్ని 40శాతం తగ్గించిన విషయం విదితమే. అంటే ఇన్ఫోసిస్ ఉద్యోగులు సగటున కంపెనీ ఇచ్చిన వాగ్దానంలో 60శాతం వేరియబుల్ వేతనాన్ని మాత్రమేపొందారు. ఇదే సమయంలో 2023లో ఇన్ఫోసిస్ సిఎఫ్ఒ నిలంజన్ రాయ్ అందుకుంటున్న పరిహారం 28శాతం పెరిగి రూ.10.61 కోట్లకు చేరుకున్నట్లు ఇన్ఫోసిస్ వార్షిక నివేదిక వెల్లడించింది. అలాగే ఇన్ఫోసిస్ నాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ నందన్ నీలేకని యేడాదికి వేతనాలు తీసుకోలేదు. దీనికి ముందు గతవారం ఐటి సేవల కంపెనీ హెచ్‌సిఎల్ టెక్ తన ఉద్యోగులకు అందించే వేతనాల విషయంలో హెచ్‌ఆర్ పాలసీలను మార్చింది. దీని కారణంగా ఉద్యోగులు అందుకునే వేతనం తగ్గుతుందని వెల్లడైంది.



## కాలుష్యం కట్టడికి పెట్రోడీజిల్ తగ్గింపు: గడ్కరీ

**న్యూఢిల్లీ, జూన్ 5:** దేశంలో కాలుష్యానికి పెట్రోల్, డీజిల్ వంటి శిలాజ ఇంధనాలే కారణమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. వీటి వాడకాన్ని తగ్గిస్తే 40శాతం కాలుష్యం తగ్గించొచ్చని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఇక్కడ నిర్వహించిన ఓ సదస్సులో ఆయన మాట్లాడుతూ, యేడాది రూ.16 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దేశం దిగుమతి చేసుకుంటోందన్నారు. ఇవి కాలుష్య కారకాలు మాత్రమే కాకుండా దేశ ఆర్థికానికి అతిపెద్ద సవాల్ అని గడ్కరీ పేర్కొన్నారు. వీటికి తోడు యేటా రూ.12 లక్షల కోట్ల విలువైన బొగ్గును దిగుమతి చేసుకుం టున్నామని చెప్పారు. వీటి వాడకాన్ని తగ్గించాల్సి ఉందన్నారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ వినియోగానికి సంబంధించి టెక్నాలజీని అభివృద్ధి చేయడంలో



ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పాత్ర కీలకమన్నారు. కాలుష్య కారకాలైన శిలాజఇంధనాల వినియోగాన్ని తగ్గించేందుకుగానూ సాంకేతికతను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత వాటిపై ఉందని చెప్పారు. 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని భారత్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం మొత్తం విద్యుత్ వినియోగంలో సోలార్‌ఎనర్జీ వాటా 38శాతంగా ఉందని చెప్పారు.

# వాణిజ్యం

## 'ప్రైవేట్' పెట్టుబడుల్లో భారీ వృద్ధి

**ముంబై, జూన్ 5:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ రంగ పెట్టుబడులు గణనీయంగా పెరుగుతాయని భారతీయ పరిశ్రమల సమాఖ్య (సిఐఐ) కొత్త అధ్యక్షుడు ఆర్ దినేష్ అన్నారు. ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో పలు కీలక రంగాల్లో సామర్థ్య వినియోగం ఇప్పటికే 80 శాతం దాటిందని, తద్వారా పెట్టుబడులు పెరుగుతాయన్నారు. డిమాండ్‌ను తీవ్రంగా దెబ్బతీసిన కరోనా మహమ్మారి నుంచి తొందరగానే బయటపడ్డామని, ఇది మెరుగైన వృద్ధికి సంకేతమని అభిప్రాయపడ్డారు. సిమెంట్, ఉక్కు, రసాయనాలు, యంత్రాలు వంటి కీలక రంగాల్లో సామర్థ్య వినియోగం 80శాతం ఉంటే,



మిగిలిన రంగాల్లో 75శాతం ఉందన్నారు. ఈ క్రమంలో ప్రైవేట్ రంగం మూలధన నిధులు భారీగా పెరగనున్నాయి. మౌలిక సదుపాయాలను అభివృద్ధిచేసేందుకు ప్రభుత్వం వ్యయాలు పెంచడం, కంపెనీలు, బ్యాంకులు స్థిరమైన బ్యాలెన్ షీట్లను కొనసాగించడం పెట్టుబడులకు దోహదపడుతుంది. ప్రస్తుతం జర్మనీ మాంద్యంలోకి జారడం వల్ల భారత ఎగుమతులపై ప్రభావం ఉంటుందని, అయితే అది దీర్ఘకాలం ఉండకపోవచ్చని ఆయన వివరించారు. కానీ పరిస్థితులు మరింత అధ్వాన్నంగా మారితే ఆందోళన చెందాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.